

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

కడప

fb.com/vaartha Digital

Published from Kadapa, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

25-10-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 263 పేజీలు: 10+4 వెల: 6.50



ప్రపంచంలో నం-1 కానున్న తెలుగుజాతి: సిఎం చంద్రబాబు 2లో

ఎన్డీయె రికార్డు బ్రేక్ విజయం పక్కా: ప్రధాని 5లో






## బస్సు దుర్ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని తీవ్ర దిగ్భ్రాంతి

**విజయవాడ,అక్టోబరు 24, ప్రభాతవార్త ప్రతినిధి:** కర్నూలు జిల్లాలో ఓ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఘోర ప్రమాదానికి గురైన ఘటన పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో ప్రాణనష్టం జరగడం తనను తీవ్రంగా కలచివేసిందని రాష్ట్రపతి ముర్ము విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాద ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ విపత్కర సమయంలో నా ఆలోచనంతా బాధిత కుటుంబాల >>2

# గాఢ నిద్రలోనే బుగ్గి..బుగ్గి



ప్రమాదంలో తగలబడుతున్న బస్సు

పూర్తిగా దగ్ధమై మిగిలిన స్కెలెటిన్

## 19 మంది ప్రయాణికులు సజీవ దహనం



మరణించిన బైకర్

- హైదరాబాద్-బెంగళూరు ప్రైవేటు బస్సుకు కర్నూలు శివారులో మంటలు
- బస్సును ఢీకొని బైక్‌పై వెళ్తున్న మరో వ్యక్తి మృతి
- డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందంటున్న ప్రత్యక్ష సాక్షులు
- ప్రాణాలతో బయటపడిన 22 మంది
- క్షతగాత్రులు తక్షణమే ఆస్పత్రికి తరలింపు
- రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి
- దుబాయ్ నుంచి విడియో కాన్ఫరెన్స్ ద్వారా పరిస్థితిని సమీక్షించిన ఎపి సిఎం చంద్రబాబు
- తక్షణ సాయం అందించవలసిందిగా అధికారులకు డిసిఎం పవన్ ఆదేశం
- ఆస్ట్రేలియా నుంచి తీవ్ర విచారం ప్రకటించిన మంత్రి లోకేష్

**కర్నూలు, అక్టోబరు 24, ప్రభాతవార్త :** నిర్లక్ష్యం.. మద్యం మత్తు.. అతి వేగం.. కారణం ఏదైనా నిండు ప్రాణాలను నిశీధిలో కలిపేసింది. అందులో అభం శుభం తెలియని చిన్నారుల కూడా ఉన్నారు ఈ దారుణంలో మాంసపు ముద్దలు కూడా మసిబొగ్గుల్లాగా కనిపిస్తున్నాయి. ఆ మసిబొగ్గుల కుప్పలు అయిన వారికి ఆనవాలుగా అప్పగించే పరిస్థితి వచ్చింది. ఈ దారుణానికి కారణం ఓ డ్రైవర్ దుర్మార్గమే. అతివేగంతో బైకర్‌ను చంపి తప్పించుకోబోయి బస్సులోని 19 మంది ప్రాణాలు బలిగొన్నాడు. ఈ దారుణ సంఘటనతో దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఎన్నో కుటుంబాలు శోక సముద్రంలో మునిగిపోయాయి. మాటలకందని విషాదం ఇది. కాసేపట్లో తెల్లవారు తుందనగా డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా బస్సులో 20మంది జీవితాలు తెల్లవారి పోయాయి. కర్నూలు నగర శివారులోని చిన్నటేకూరు గ్రామ సమీపంలోని నాయకల్లు దగ్గర ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఘోర అగ్ని ప్రమాదానికి గురైంది. బైక్‌ను ఢీకొన్న బస్సులో >>2

## మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షలు ఎక్స్‌గ్రేషియా - సిఎం చంద్రబాబు



**కర్నూలు, అక్టోబరు 24, ప్రభాతవార్త :** కర్నూలు సమీపంలో జరిగిన బస్సు ప్రమాదంపై ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వ హించారు. ఈ సమావేశంలో రవాణా శాఖమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఉన్నతాధికారులు, ఇతర రాష్ట్రాల >>2

## దుర్ఘటనలో మరణించిన వారు..

**కర్నూలు, అక్టోబరు 24, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లాలో ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వి.కావేరి ట్రావెల్స్ బస్సు కర్నూలు శివారు చిన్నటేకూరులో జాతీయ రహదారి 44 పై అగ్ని ప్రమాదానికి గురైంది... బస్సు ప్రయాణికుల జాబితా.. అశ్విన్‌రెడ్డి(36), జి.ధాత్రి(27), కీర్తి(30) పంకజ్(28), యువన్ శంకర్‌రాజు(22) తరుణ్(27), ఆకాశ్(31), గిరిరావు(48), బున సాయి(33), గణేశ్(30), జయంత్ పుష్వాహా (27) పిల్వామిన్ బేబి(64), కిశోర్ కుమార్(41) రమేష్, అతని ముగ్గురు కుటుంబ సభ్యులు రమేష్(30), అనూష(22), మహ్మద్ ఖైజర్(51), దీపక్ కుమార్ 24 అన్డోజ్ నవీన్‌కుమార్(26), ప్రశాంత్(32) ఎం.సత్యనారాయణ(28), మేఘనాథ్(25) వేణుగుండ(33), చరిత్(21), చందన మంగ(23) సంధ్యారాణి మంగ (43), గ్లోరియా ఎల్లెస శ్యామ్(28) సూర్య(24) హారిక(30), శ్రీహర్ష (24) శివ(24), శ్రీనివాసరెడ్డి(40), సుబ్రహ్మణ్యం(26) కె.అశోక్ (27), ఎం.జి.రామారెడ్డి(50) ఉమాపతి(32), అమృత్ కుమార్(18), వేణుగోపాల్‌రెడ్డి(24).

## మృతుల కుటుంబాలకు 5 లక్షల సాయం: తెలంగాణ సిఎం రేవంత్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు24:** హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళుతున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద ఘోరప్రమాదానికి గురైన సంఘటనపై తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తంచేశారు. ఆంధ్రప్రదేశ్ అధికా రులతో మాట్లాడి అవసరమైన సహాయ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అధికారులను ఆదేశించారు. ఈ ఘటనలో మరణించిన కుటుంబాలకు తీవ్ర సంతాపం తెలిపారు. బస్సు ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డిజిపిలతో మాట్లాడారు. సహాయక చర్యల కోసం హెల్ప్ లైన్ ఏర్పాటు చేయాలని చెప్పారు. వెంటనే ఘటనా స్థలానికి వెళ్లాలని గద్వాల్ కలెక్టర్, ఎస్పీలను ఆదేశించారు. కర్నూల్ బస్సు ప్రమాదంలో మరణించిన తెలంగాణ పౌరులకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా, గాయపడిన క్షతగాత్రులకు రూ.2 లక్షలు ప్రకటించినట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు నాణ్యమైన వైద్యం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

## నిగ్గు తేలుద్దాం.. సిద్ధమా జగన్?

### ప్రైవేటీకరణ ఆరోపణలపై విచారణ కమిటీకి ప్రభుత్వం సిద్ధం

### ప్రభుత్వ నూతన వైద్యకళాశాలల సంక్షోభానికి జగన్ కారణం

### పరిష్కారం కోసమే పిపిపి విధానమన్న మంత్రి సత్యకుమార్ యాదవ్



**సచివాలయం,అక్టోబరు 24,ప్రభాతవార్త :** పిపిపి కింద 220అదనపు సీట్లు ప్రతి ఏడాది లభిస్తాయి. ఇది 2నూతన కళాశాలల ఏర్పాటుకు సమానం ప్రజలకోసం సమగ్ర సమాచారంతో 12పేజీల కరదీపికను విడుదల చేసిన మంత్రి. ప్రజల తరపున జగన్‌కు 30ప్రశ్నలు సంధించారు. పది నూతన ప్రభుత్వ వైద్య కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తుల చేతులో పెడుతుందంటూ మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి చేస్తున్న ఆరోపణలపై వైద్య ఆరోగ్యశాఖమంత్రి సత్యకుమార్‌యాదవ్ ధీటుగా స్పందించారు. ఈ ఆరోపణలకు సం బంధించి నిజానిజాలు తేల్చేందుకు నిపుణులతో కూడిన ఒక ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉందని శుక్రవారం మంత్రి వెల్లడించారు. రాష్ట్ర సచివాలయంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఈ కమిటీ ప్ర భుత్వం చేపట్టనున్న పబ్లిక్,ప్రైవేటు పార్టనర్‌షిప్ విధానం ప్రైవేటీకరణ కిందకి వస్తుందని కానీ, లేక దీనవల్ల ప్రైవేటీకరణ ఫలితాలే సంభ విస్తాయని కానీ నిర్ధారిస్తే కూటమి ప్రభుత్వం తమ నిర్ణయాన్ని పునఃసమీక్ష చేస్తుందని మంత్రి స్పష్టం చేశారు. ఈ కమిటీని ఏర్పాటు చేసేందుకు మాజీ సీఎం ఇద్దరు లేదా ముగ్గురు నిపుణులను త్వరగా సూచించాలని మంత్రి కోరారు. నిర్దిష్ట కాల పరిమితిలో ఈ కమిటీ తమ నివేదికను అందించేలా చర్యలు చేపడతామని తద్వారా ప్రజలకు పిపిపి విధానంలో పది >>2

## పెట్టుబడులకు మరింత ప్రోత్సాహం

### ఆహారభద్రతపై ఎపితో కలిసి పనిచేసేందుకు యుఎఇ సిద్ధం

### ఆర్థిక, పారిశ్రామిక, పర్యాటక రంగాల్లో ఎపికి యుఎఇ సహకారం: సిఎం చంద్రబాబు

### దుబాయ్‌లో మూడోరోజు ముఖ్యమంత్రి పర్యటన



దుబాయ్‌లో యుఎఇ ఆర్థిక వ్యవహారాల మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రీ, సిఎం చంద్రబాబు, యుఎఇ అధికార ప్రముఖులు, ఎపి మంత్రులు

**విజయవాడ,అక్టోబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పెట్టుబడిరంగాల వారికి అత్యంత ప్రోత్సాహక వంతమైన వాతావరణం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. ఆహార భద్రత అంశంపై ఏపీతో కలిసి పనిచేసేందుకు యూఏఈ సంసిద్ధంగా ఉందన్నారు. ఆర్థిక,పారిశ్రామిక,పర్యాటక రంగాల్లో యుఏఈ ఏపీ సహకారం అందించాలన్నారు. కృతిమ మేధో రంగం)ఎఐ)లో ఏపీ కీలక ఫలితాలను సాధించనుందన్నారు. ఈ దిశలో యూఏఈ కలిసి ముందుకు వేస్తుందన్నారు. ఏఐ ఆధారితంగా వివిధ రంగాల్లో అత్యంత ప్రయోజనకర ఫలితాలు ఉబయదేశాలు సాధించవచ్చునన్నారు. శుక్రవారం యూఏఈ ఆర్థిక వ్యవహారాలు, పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రీతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. యూఏఈ ఆంధ్రప్రదేశ్‌ల మధ్య వాణిజ్య బంధం పెంచుకునే అంశంపై ఇరువురు నేతల మధ్య సుదీర్ఘ చర్చ జరిగింది. ప్రస్తుతం భారత్ యూఏఈ దేశాలు నాలెడ్జ్ ఎకానమీపై దృష్టి పెట్టే అంశంపై నేతలు చర్చించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా పాలన, పౌరసేవలను మరింత మెరుగ్గా అందించే అంశం భేటీలో ప్రస్తావన వచ్చింది, సాంకేతికంగా పౌరసేవలు, పాలనా అంశాల్లోని అత్యుత్తమ విధానాలను ఆర్టీజీఎస్ ద్వారా ఇచ్చిపుచ్చుకునే అంశంపై చర్చించిన యూఏఈ ఆర్థికశాఖ మంత్రి ఏపీ సీఎం చంద్రబాబునాయుడికి వివరించారు. స్టార్టప్‌లు, పరిశోధనా సంస్థలకు నిధులు ఇవ్వటం ద్వారా ఈ ప్రాంతాన్ని నాలెడ్జ్ ఎకానమీగా ప్రోత్సహించే అంశంలో దుబాయ్ సిలికాన్ ఒయాసియా తీసుకున్న చర్యలపైనా సమావే శంలో విశ్లేషణాత్మకంగా చంద్రబాబుకు వివరించారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌లో కొత్త ఆవిష్కరణలు, స్టార్టప్‌లను ప్రోత్సహించేలా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ దుబాయ్ సిలికాన్ ఒయాసియా మధ్య కొత్త భాగస్వామ్యాలను ఏర్పాటు చేసే అంశంపై అంగీకారం కుదిరింది. ఆహార భద్రత అంశంపై ఆంధ్రప్రదేశ్‌తో కలిసి పనిచేసేందుకు, కొత్త అవకాశాలను అన్వేషించే అంశాన్ని యూఏఈ ఆర్థిక వ్యవహారాల మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మ ప్రస్తావించారు. లాజిస్టిక్స్, రవాణా, మౌలిక సదుపాయాల రంగాల్లో పెట్టుబడులు, నూతన భాగస్వామ్యాల ఏర్పాటుపై సీఎం చంద్రబాబు, యూఏఈ ఆర్థిక వ్యవహారాల మంత్రి చర్చించారు. ప్రస్తుతం యూఏఈ >>2

## 18 మందిపై కేసు కొట్టివేత ఐదుగురిపై నేర నిరూపణ

### జ్యుడీషియల్ కస్టడీకి ఐదుగురు, 27వ తేదీ శిక్ష ఖరారు

### మేయర్ కఠారి అనురాధ దంపతుల హత్య కేసు

**చిత్తూరు, అక్టోబరు 24 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కల్గించిన చిత్తూరు మేయర్ కఠారి అనురాధ, ఆమె భర్త కఠారి మోహన్‌ల హత్య కేసు తుది తీర్పును శుక్రవారం చిత్తూరు 6వ అదనపు జడ్జి కోర్టు వెలువరించింది. ఈ కేసులో మొత్తం 23 మంది నిందితులు వుండగా వీరిలో ఎ1 నుండి ఎ5 వరకు వున్న నిందితులపై నేరం నిరూపితం కావడంతో వారిని సత్వరం జ్యుడీషియల్ కస్టడీలోకి తీసుకో >>2

## గూగుల్ రాక వెనుక 13 నెలల శ్రమ

### 16 నెలల్లోనే రూ.10లక్షల కోట్ల పెట్టుబడులు ఆరంభం మాత్రమే

### వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఎపి-2

### మెల్‌బోర్న్‌లో సిఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ రోడ్‌షోలో మంత్రి లోకేష్




సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్‌లో మంత్రి లోకేష్,మెల్‌బోర్న్ వ్యాపార రంగ ప్రముఖులు

**విజయవాడ,అక్టోబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ కు గూగుల్ డేటా సెంటర్ రావడం వెనుక 13 నెలల నిరంతర శ్రమ దాగి ఉందని ఏపీ మానవ వనరులశాఖ మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా ఆరో రోజు ఆయన ఆస్ట్రేలియా ఇండియా బిజినెస్ కౌన్సిల్ ప్రతినిధులతో మెల్ బోర్న్ లోని గ్రాండ్ హయత్ హోటల్ దిరెసిడెన్సీ హాల్‌లో నిర్వహించిన సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ రోడ్ షోలో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్‌కు ఆహ్వానించినందుకు ఆస్ట్రేలియా ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. దేశంలో మీ పెట్టు >>2

## బంగాళా ఖాతంలో మరో అల్పపీడనం

### మరో నాలుగు రోజులు వర్షాలు

7లో



## 'గ్రేటర్ తిరుపతి'కి అడుగులు!

### నగరపాలక కౌన్సిల్ ఏకగ్రీవ ఆమోదం

### 4 మండలాలు, 63 పంచాయతీల విలీనానికి సుముఖత

**తిరుపతి,అక్టోబరు 24ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయంగా ప్రసిద్ధిచెందిన తిరుపతి నగరాన్ని మున్సిపల్ కార్పోరేషన్ స్థాయి నుండి గ్రేటర్ తిరుపతిగా విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయి. తిరుపతి నగరంలోని 50 డివిజన్లతో బాటు పరిసరాల్లోని పంచాయతీలు, శ్రీకాళహస్తి, చంద్రగిరి నియోజకవర్గంలోని తిరుపతి రూరల్, చంద్రగిరి, రేణిగుంట, ఏర్పేడు నాలుగు మండలాలు 63పంచాయతీలను గ్రేటర్‌తిరుపతిలో విలీనం చేసేందుకు తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. శుక్రవారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో నగరపాలక మేయర్ డాక్టర్ ఆర్.శిరీష అధ్యక్షతన ఎంఎల్‌సి డాక్టర్ సిపాయిసుబ్రమణ్యం, ఎంపి డాక్టర్ గురుమూర్తి, ఎంఎల్‌ఎ శ్రీనివాసులు, డిప్యూటీ మేయర్లు ముద్రనారాయణ, ఆర్‌సి మునికృష్ణ, మిగిలిన కూటమిపార్టీల, వైసిపి కార్పొరేటర్లు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ ప్రతిపాదనలు అంగీకరించడంతో గ్రేటర్ దిశగా అడుగులు వేగంగా చర్యలు తీసుకోనున్నారు. ప్రస్తుతం తిరుపతి నగరపాలక జనాభా 4,52,004మంది ఉండగా అదనంగా కలిసే మండలాల జనాభా2,97,545 మందితో 7.50లక్షలమంది జనాభాతో గ్రేటర్ తిరుపతి ఏర్పాటుకానుంది. రేణిగుంట మండలంలోని ఎలమండ్యం, జీపాళెం, కరకంబాడి, రేణిగుంట, వెంకటాపురం, కొత్రమంగళం, తండ్లం, విప్పమానుపట్టెడ, సూరప్పకశం, తూకివాకం, గాజులమండ్యం, గరుడరాజుపల్లి, వెదళ్ళచెరువు, చంద్రగిరిమండలంలోని చంద్రగిరి, తొండవాడ, శానంబట్ల, మిట్టపాళెం, నరసింగాపురం, రెడ్డివారిపల్లి, రామిరెడ్డిపల్లి, కొటాల, ఐతేపల్లి, అగరాల, తిరుపతి రూరల్ >>2


ఘటనా స్థలంవద్ద పోలీసులతో మాట్లాడుతున్న బాధితులు


బూడిదైన మృతదేహాలను పరిశీలిస్తున్న పోలీసులు

# గాఢ నిద్రలోనే బుగ్గి.. బుగ్గి

>> మంటలు చెలరేగగా.. 19 మంది సజీవ దహన మయ్యారు. బైక్‌పై ఉన్న వ్యక్తితో కలిపి మొత్తం 20 మంది మరణించారు. మరో 22 మంది ప్రయాణికులతో పాటు ఇద్దరు డ్రైవర్లు ఎమర్జెన్సీ డోర్, విండో ద్వారా బతికి బయటపడ్డారు. క్షతగాత్రులకు కర్నూలు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటన రెండు తెలుగు రాష్ట్రాలను కుదిపేసింది. వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రయాణికులు, ఇద్దరు డ్రైవర్లు కలిసి సుమారు 43 మందితో వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు (డిడి 01 ఎన్ 9490) హైదరాబాదు నుంచి బెంగుళూరు బయలుదేరింది. కర్నూలు జిల్లా కేంద్రం దాటిన తర్వాత కల్లూరు మండలం చిన్నటేకూరు ప్రాతంలోని నాయకల్లు ప్రాంతానికి 3 గంటల సమయంలో చేరుకుంది. ప్రయాణికులంతా గాఢ నిద్రలో ఉన్నారు. అదే సమయంలో కర్నూలు నగరంలోని ప్రగతి నగర్‌కు చెందిన శివశంకర్ పల్సర్ ద్విచక్ర వాహనంపై బస్సు ముందు వెళ్తున్నాడు. ఈ క్రమంలో డ్రైవర్ బస్సు ముందు వెళ్తున్న బైక్‌ను ఢీకొట్టాడు. దీంతో బైక్‌పై ఉన్న శివశంకర్ ఎగిరి రోడ్డు పక్కన పడడంతో అక్కడికక్కడే చనిపోయాడు. బైకుకు ఢీకొన్న విషయం గుర్తించిన డ్రైవర్ బస్సు ఆపితే ప్రమాదంపై కేసు అవుతుంది లేదా మరో వివాదం అవుతుంది అనే ఉద్దేశంతో బస్సును ఆపకుండా మరింత వేగంగా ముందుకు వెళ్లాడు. అయితే బైక్‌పై ఉన్న శివశంకర్ మాత్రం రోడ్డు పక్కన పడ్డాడు బైక్ మాత్రం బస్సు కిందికి వెళ్లింది. బైకు దాటి వచ్చామనే ఉద్దేశంతో డ్రైవర్ ముందుకు వెళ్లాడు. సుమారు 300 మీటర్లు వెళ్లిన తర్వాత పెద్ద శబ్దంతో బస్సుకు మంటలు అంటుకున్నాయి. బస్సు బైక్‌ను ఢీకొన్న సమయంలో బైక్ బస్సు కింద ఇరుక్కుపోయింది. అలా కొంత దూరం వెళ్లగానే బైక్ పెట్రోల్ ట్యాంక్ నుంచి మంటలు వ్యాపించడంతో బస్సుకు మంటలు అంటుకున్నట్లు నిపుణులు తేల్చారు. బస్సులో ఉన్న ఫ్యాబ్రిక్ ప్లాస్టిక్ తదితర పలుచని వస్తువుల కారణంగా క్షణాల్లో మంటలు బస్సు అంతా వ్యాపించాయి. అప్పటికే డ్రైవర్ బస్సును ఆపి సహచర డ్రైవర్‌ను నిద్ర లేపాడు. ఇంతలో బస్సులో పొగ అమ్ముకుంది. ప్యాసింజర్ క్యాబిన్ డోర్ తీశారు. కానీ బస్సు మెయిన్ డోర్ ఓపెన్ కాలేదు. అప్పటికే ప్రయాణికుల అరుపులు మొదలయ్యాయి. గందరగోళం నెలకొంది. కొందరు ప్రయాణికులు డ్రైవర్ డోర్ నుండి కిందికి దిగేశారు చాలామంది పెద్ద శబ్దంతో నిద్ర నుంచి తేరుకున్న చూడగా బస్సు మంటల్లో ఉంది. వెంటనే ఎమర్జెన్సీ డోర్ ద్వారా, కిటికీల ద్వారా దాదాపు 22 మంది బస్సులో నుంచి తప్పించుకుని బతికి బయటపడ్డారు. ఇద్దరు డ్రైవర్లు బస్సుదిగి పరారయ్యారు. నిద్రలో ఉన్న వారు మాత్రం బయటకు రాలేకపోవడంతో సజీవ దహనమయ్యారు. 19 మంది బస్సులోనే మంటల్లో కాలిపోయి మరణించారు. బైకర్ కూడా అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారంతో పోలీసులు, ఫైర్ సిబ్బంది, సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకు న్నారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. ఫైర్ సిబ్బంది బస్సులో మంటలను అదుపు చేశారు. ప్రాణాలతో బస్సు నుంచి బయటపడిన వారిని పోలీసులు కర్నూలు ప్రధాన ఆస్పత్రికి తరలించారు. ఘటన స్థలాన్ని కర్నూలు కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి, కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, కర్నూలు, నంద్యాల ఎంపీలు బస్తిపాటి నాగరాజు, డాక్టర్ బైరెడ్డి శబరి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి పరిశీ లించారు. మంటలకు బస్సు మొత్తం పూర్తిగా కాలిపోయింది. అందులోని కాలిపోయిన మృత దేహాలు మాంసపు ముద్దలుగా మారి గుర్తు పట్టడానికి వీలు లేకుండా తయారయ్యాయి. అతికష్టంమీద బస్సుల్లో సజీవ దహనమైన 19 మంది మృతదేహాలను వెలికి తీశారు. ఫోరెన్సిక్ బృందాలు వీటిని బస్సులో నుంచి వెలికితీశాయి. డిఎన్ఏ పరీక్షలు నిర్వహించిన తర్వాత మృతదేహాలను వారి కుటుంబాలకు అప్పగించనున్నారు. బస్సు నుంచి బయటపడి గాయపడిన వారిలో ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో 12 మంది చేరారు. ఆరుగురు డిశ్చార్జ్ అయ్యారు. మరో ఆరుగురు చికిత్స తీసుకుంటున్నారు. ఈ బస్సు దగ్ధం ఘటనపై ఉల్లిందకొండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. రమేష్ అనే ప్రయాణికుడి ఫిర్యాదు మేరకు 125 సీ/ఏ , 106 సీ/1 సెక్షన్ల మేరకు అభియోగాలు నమోదు చేశారు.

## రాష్ట్రపతి, ప్రధాని తీవ్ర దిగ్భ్రాంతి

>> గాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని ప్రధాని మోడీ విచారం వ్యక్తం చేశారు. పిఎం రిలీఫ్ ఫండ్ కింద మృతుల కుటుంబాలకు రూ.2లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. క్షతగాత్రులకు రూ.50వేల చొప్పున ఇవ్వనున్నట్లు తెలిపారు.ఇక, ఈ ఘటనపై ఉప రాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ కూడా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపిన ఆయన క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలన్నారు.

## 5 లక్షల ఎక్స్‌గ్రేషియా

>> రవాణా శాఖ మంత్రులు మరియు అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో సిఎం చంద్రబాబు నాయుడు ప్రమాదానికి సంబంధించి సమగ్ర విచారణ జరిపి, మృతుల వివరాలు తక్షణం గుర్తించి కుటుంబాలకు రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందించాలని ఆదేశించారు. గాయపడిన వారికి ఉత్తమ వైద్య సేవలు అందేలా వైద్యశాఖను దిశానిర్దేశం చేశారు. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై ఫిట్‌నెస్, సేఫ్టీ మరియు పర్మిట్ తనిఖీలు కఠినంగా నిర్వహించాలని రవాణా శాఖకు సిఎం ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లాల్లో బస్సుల సాంకేతిక తనిఖీలు తక్షణం చేపట్టాలని సూచించారు. ప్రమాదానికి కారణమైన నిర్లక్ష్యం ఏదైనా తేలితే సంబంధితులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల భద్రతే ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యత అని సిఎం స్పష్టం చేశారు.

## 5 గ్రామాలకు రాకపోకలు బంద్

**చేజర్ల (నెల్లూరు), అక్టోబరు 24, ప్రభాతవార్త :** చేజర్ల మండలంలో గతవారం రోజులుగా కురుస్తున్న జోరువానలకు పలు గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. యనమదల,తూర్పు కంభంపాడు మధ్యఉన్న నల్లవాగుపై ఉన్న కాజ్‌వే నీటి ప్రవాహంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. యనమదల తూర్పు కంభంపాడు, కోటి తీర్ధం, బిల్లుపాడు, కాకివాయి, గ్రామాల ప్రజలు మండల కేంద్రమైన చేజర్లకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అలాగే గొల్లపల్లి వద్ద ఉన్న పందల వాగుపై పొంగి పొర్లడంతో కాజ్‌వేపై రాకపోకలు స్తంభించాయి.

## బస్సు ప్రమాద బాధితులకు మెరుగైన వైద్యం: 12 మంది హాస్పిటల్‌కు తరలింపు

కర్నూల్ హాస్పిటల్, అక్టోబరు 24 ప్రభాతవార్త: శుక్రవారం కర్నూల్ హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్ బస్ కావేరి ప్రమాద బాధితులను కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించడం జరిగింది దీనికి సంబంధించి కర్నూలు ప్రభుత్వాసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు వివరణ కోరగా 12మంది అడ్మిషన్ అయ్యారు. ఆరు మంది అప్పటికప్పుడే డిశ్చార్జ్ అవ్వగా 5 మందిని అడ్మిషన్‌లో ఉన్నారు వారికి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు అని తెలియజేశారు అంతేకాకుండా బస్సులో మరణించిన 19 మందిమృతదేహాల కొరకు మార్చురిరూమ్ దగ్గర అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి 19 ఫ్రీజర్ బాక్స్ లను రెడీ చేసి అన్ని విధాల సంసిద్ధంగా ఉన్నామని తెలియజేశారు.

## లిక్కరు స్కామ్‌లో నిందితుల బెయిల్ పిటిషన్ కొట్టివేసిన ఎసిబి కోర్టు

**విజయవాడ,అక్టోబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసులో నిందితులకు ఏసీబీ కోర్టులో ఎదురు దెబ్బ తగిలింది.ఈ కేసులో అరెస్ట్ అయి జైలులో ఉన్న ఏడుగురు నిందితుల బెయిల్ పిటిషన్‌లను ఏసీబీ న్యాయస్థానం కొట్టివేసింది.ఏడుగురు నిందితులు కూడా తమకు బెయిల్ మంజూరు చేయాలని ఏసీబీ కోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై కోర్టులో విచారణ జరిగింది. వాదనల అనంతరం అందరి బెయిల్ పిటిషన్‌లు డిస్మిస్ చేస్తూ ఏసిబి కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.


శుక్రవారం కర్నూలు ఆసుపత్రిలో బస్సు ప్రమాద బాధితులను పరామర్శిస్తున్న మంత్రి అనిత

# బస్సు దుర్ఘటనపై అన్ని కోణాల్లో దర్యాప్తు

## రాష్ట్ర హోం మంత్రి అనిత

**కర్నూలు, అక్టోబరు 24, ప్రభాతవార్త :** కర్నూలు బస్సు ప్రమాదం దురదృష్టకరం అని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో ఉన్న వ్యాస్ ఆడిటోరియంలో చిన్నటేకూరు వద్ద జరిగిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాద ఘటనపై హోం శాఖ మంత్రి వర్యులు వంగలపూడి అనిత, రవాణా శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా హోం శాఖ మంత్రి మాట్లాడుతూ ప్రైవేట్ ట్రావెల్స్‌కు చెందిన వేమూరి కావేరి ట్రావెల్స్ బస్ హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్తున్న సమయంలో తెల్లవారుజామున 3 గంటల నుండి 3.15 సమయంలో ప్రమాదానికి గురి అవడం చాలా బాధాకరమైన విషయం అన్నారు. ప్రాథమిక సమాచారం మేరకు ఎదురుగా వస్తున్న బైక్ ను ఢీకొని, 15 నుండి 20 మీటర్ల దూరం వరకు అలాగే తీసుకొని వెళ్లడం ద్వారా వచ్చిన స్పార్క్ వల్ల మంటలు చెలరేగి 19 మంది చనిపోవడం జరిగిందన్నారు. అందులో 17 మంది పెద్దవాళ్లు 2 చిన్నపిల్లలు ఉన్నారని, వీరు చనిపోవడం చాలా దురదృష్టకరమైన విషయం అన్నారు. ప్రమాదానికి గల కారణాలను అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామన్నారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముఖ్యమంత్రితో మాట్లాడి ట్రాన్స్‌పోర్ట్, పోలీస్, రెవెన్యూ శాఖలతో కలిపి ఒక హైపవర్ కమిటీ ఏర్పాటు చేసేం దుకు చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా హైవేలో బస్సులు ఎంత వేగంతో వెళ్లాలి అనే ఎస్ఓపి కూడా తయారు చేస్తామన్నారు.

# పెట్టుబడులకు మరింత ప్రోత్సాహం

>> నాన్‌ఆయిల్ ఎకానమీ వైపుగా దృష్టి పెట్టిందని యుఏఈ ఆర్థిక వ్యవహారాల మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రీ తెలిపారు. ఆర్టిఫి షియల్ ఇంటెలిజెన్స్ పై యూఏఈ 2017లోనే ఓ మంత్రిత్వశాఖను ఏర్పాటు చేసిందని వివరిం చారు. యూఏఈలో 23 బిలియన్ డాలర్ల పెట్టు బడులు భారత్ పెట్టిందని ఇందులో 50 శాతం గత ముడేళ్లలో వచ్చినవేనని యూఏఈలోని డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ ఏ.అమర్నాథ్ తెలి పారు. భారత్‌లోని విద్య వైద్య రంగాల్లో పెట్టుబ డులు పెట్టేందుకు యూఏఈ ఆసక్తి చూపుతోం దన్నారు. గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ పార్క్ లోనూ యూఏఈ నుంచి పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని అమర్నాథ్ తెలిపారు. ఈ సమావేశంలో మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, టీజీ భరత్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. దుబా య్‌లోని అంతర్జాతీయ స్థాయి సంస్థలకు అవసరమైన టెక్నాలజీ నిపుణులను అందించేందుకు ఏపీ సిద్ధంగా ఉందని చంద్రబాబు చెప్పారు.

# 'గ్రేటర్ తిరుపతి'కి అడుగులు!

>> మండలంలోని కెసిపేట, దుర్గసముద్రం, అవిలాల, సాయినగర్, లింగేశ్వరనగర్, వేదాంతపురం, తనపల్లి,నల్లమానికాల్వ, చెర్లోపల్లి, తిరుచానూరు, యోగిమల్లవరం, దామినేడు, పాడిపేట, పైడిపల్లి, గొల్లపల్లి, పేరూరు. తుమ్మలగుంట, మంగళం, చిగురువాడ, రామానుజపల్లి, మల్లంగుంట, పాతకాల్వ, సి.మల్లవరం, కాలూరు, వికృతమాల పరిసర ప్రాంతాల గ్రామాలు గ్రేటర్‌తిరుపతిలోకి రానున్నాయి. ఈ ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపారు. రానున్న ఆర్థికసంవత్సరంలోపే గ్రేటర్‌తిరుపతి ఏర్పాటుకానుంది. ఇప్పటికే సుమారు వందకోట్లరూపాయలతో కమాండ్ సిటీ సెంటర్,గ్రేటర్ తిరుపతి నగర పాలక సంస్థ కార్యాలయం నిర్మాణం సాగుతోంది. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి కొలువై ఉండటం, పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతుండటంతో ఈ అడగులు గ్రేటర్‌వైపు పడటం అభివృద్ధికి శ్రీకారమే.

# 18 మందిపై కేసు కొట్టివేత

>> వాలని కోర్టు ఆదేశించింది. అలాగే ఎ6 నుండి ఎ23 వరకు వున్న నిందితులపై నేర నిరూపణ కాకపోవడంతో వారిని నిర్ధోషులుగా నిర్ధారించి వారిపై వున్న కేసులను కోర్టు కొట్టివేసింది. ఈ కేసులో నేర నిరూపణ అయిన ఐదు మంది నిందితులకు కోర్టు ఈ నెల 27వ తేదీన శిక్ష ఖరారు చేయనుంది. మేయర్ కఠారి అనురాధ, ఆమె భర్త కఠారి మోహన్ హత్య కేసులో ప్రధాన నిందితులుగా చంద్రశేఖర్ అలియాస్ చింటూ, వెంకటాచలపతి, జయప్రకాష్‌రెడ్డి, మంజునాథ్, వెంకటేష్‌లతో పాటు మరో 18 మంది వుండగా వీరిలో ఐదుగురిపై నేరం నిరూపణ అయ్యింది. 2015 నవంబర్ 17వ తేదీ ఉదయం 11.15 గంటలకు చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని మేయర్ ఛాంబర్‌లో వున్న అప్పటి మేయర్ కఠారి అనురాధ, ఆమె భర్త కఠారి మోహన్‌లపై చంద్రశేఖర్ అలియాస్ చింటూ, వెంకటాచలపతి, ముల్‌బాగల్ వెంకటేష్‌లతో పాటు 23 మంది రివాల్వర్‌లు, కత్తులు, మరణాయుధాలతో దాడి చేసి హత్య చేశారు. ఈ మేరకు చిత్తూరు వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించి 23 మంది నిందితులను గుర్తించి కోర్టులో 2016 ఫిబ్రవరి 18న చార్జిషీటు దాఖలు చేశారు. ఈ కేసులో ఇప్పటికే ఎ22గా వున్న నిందితుడు విడుదలయ్యారు. అలాగే హత్యకు మరణాయుధాలు సరఫరా చేసిన వ్యక్తి ఎ 21 మృతి చెందాడు. అలాగే ఎ3, ఎ4లు ప్రస్తుతం జైలులో నిర్బంధంలో వుండగా, మిగిలిన వారు బెయిల్‌పై విడుదలై వెలుపల వున్నారు. ఈ కేసులో కోర్టు తుది తీర్పును శుక్రవారం వెలువరించడంతో ఎ1 నుండి ఎ5 వరకు వున్న నిందితులను సత్వరం రిమాండ్ కస్టడీలోకి తీసుకొని వారికి ఈ నెల 27వ తేదీ శిక్షను కోర్టు ఖరారు చేయనుంది.

# నిగ్గు తేలుద్దాం..సిద్ధమా జగన్?

>> కళాశాలల అభివృద్ధికి సంబంధించిన వాస్తవాలు తెలుస్తాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు.

**సంక్షోభానికి మూలాలు :**రాష్ట్రంలో కొత్తగా 17ప్రభుత్వ వైద్య కళాశాలలను నిర్మిస్తామని ఆర్భాటంగా ప్రకటించిన జగన్‌రెడ్డి ఈ మేరకు తగు చర్యలు చేపట్టకపోవడం వల్లనే సంక్షోభం ఏర్పడిందన్నారు. 10కళాశాలలకు సంబంధించి ఈ సంక్షోభం మరీ తీవ్ర స్థాయిలోఉందని,దీనికి ప్రధాన కారకుడు మాజీ ముఖ్యమంత్రేనని సోదాహరంగా మంత్రి స్పష్టంచేశారు. ఈ కళాశాలల నిర్మాణం కోసం మొ త్తం రూ.8,480కోట్లు వెచ్చించాల్సి ఉండగా, ప్రకటన అనంతరం 4ఏళ్ళలో జగన్మోహనరెడ్డి కేవలం రూ.1,550.39కోట్లు మాత్రమే వ్యయం చేసి నందున సంక్షోభం నెలకొందని మంత్రి అన్నారు. పర్యావసానంగా 2023- 26మధ్యకాలంలో మొత్తం 2,550కొత్త ఎంబిబి ఎస్ ప్రవేశాలు కల్పిస్తాయని జగన్‌రెడ్డిఇచ్చిన హామీగాల్లో కలిసిపోయిందని,కేవలం 800ప్రవేశాలు మాత్రమే జరిగాయని మంత్రి వివరించారు.

# ప్రపంచంలో నం-1 కానున్న తెలుగుజాతి

## దుబాయ్‌లో డయాస్పోరా కార్యక్రమంలో సిఎం చంద్రబాబు

**విజయవాడ,అక్టోబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలో తెలుగు జాతి నెంబర్1 గా తయారవుతుందని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు అన్నారు. తెలుగు జాతికి తిరుగే లేదన్నారు. ప్రపంచంలో ఎక్కడకు వెళ్లినా తెలుగు ప్రజలు ఉన్నతస్థాయిలో ఉండాలని ఆకాంక్షి ంచాను ఇప్పుడు అదే జరుగుతుండటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. 30యేళ్ల ముందు ఐటీని ప్రోత్సహించాను. తెలుగు వాళ్ల ఐటీ నిపుణులుగా ఇప్పుడు ప్రపంచం అంతా రాణిస్తున్నారు. సత్యానాదెళ్ల లాంటి తెలుగు వాళ్ల మైక్రోసాఫ్ట్ కంపెనీ సీఈఓగా ఉన్నారు. 2024 ఎన్నికల్లో కూటమి కోసం ప్రవాసాంధ్రులంతా తపించి గెలిపించారు. గల్ఫ్ దేశాల నుంచి మీరు తరలివచ్చి తెలుగు డయాస్పోరాకు హాజరు కావటం ఆనందాన్ని కలిగిస్తోంది. అబుదాబీ, దుబాయ్ ఆయిల్ ఎకానమీ నుంచి పర్యాటకం, నాలెడ్జి ఎకానమీ దిశగా నడుస్తున్నాయన్నారు. 1.50 లక్షల హోటల్ రూములతో ఆతిథ్య రంగానికి పెద్ద ఎత్తున ఆదాయాన్ని ఆర్జించి పెడుతోందన్నారు. గతంలో హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్ తీసుకువస్తే ఇప్పుడు ఏపీలోని విశాఖకు గూగుల్ తీసుకువస్తున్నామన్నారు. దేశంలో క్వాంటం వ్యాలీ ఉండే ఏకైక ప్రాంతం కూడా ఆంధ్రప్రదేశ్ మాత్రమే. ప్రతీ ఇంటికీ ఒక పారిశ్రామికవేత్తను తయారు చేసి లక్ష్యాన్ని సాధిస్తామన్నారు. ఐటీ, కమ్యూనికేషన్ల రంగంలో విప్లవాత్మక మార్పులను అందిపుచ్చుకుంటున్నామన్నారు. సాంకేతికత ద్వారా పాలన అందించేలా వాట్సప్ ద్వారా 730కి పైగా పౌర సేవలు అందిస్తున్నామన్నారు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా పెట్టుబడులు ఆకర్షిస్తున్నామని, 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ విశాఖలో ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోందన్నారు. తెలుగు డయాస్పోరా కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. భారీ సంఖ్యలో హాజరైన ప్రవాసాంధ్రులు,


దుబాయ్‌లో తెలుగు ప్రజలతో డయాస్పోరా కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభిస్తున్న సిఎం చంద్రబాబు

తెలుగు ప్రజలు యుఏఈ సహా కువైట్, ఒమన్, బహ్రెయిన్, ఖతార్ దేశాల నుంచి పెద్ద ఎత్తున తెలుగు ప్రజలు హాజరయ్యారు. తెలుగు డయాస్పోరా కార్యక్రమానికి హాజరైన మంత్రులు టీజీ భరత్, బీసీ జనార్ధన్ రెడ్డి, ఏపీ ఎన్నార్టీ చైర్మన్ వేమూరి రవి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు జ్యోతి ప్రజ్వలన చేసారు.

**అంతర్జాతీయ స్థాయిలో భాగస్వామ్య సదస్సు:** విశాఖలో జరిగే సీఐఐ సదస్సుకు హాజరయ్యే వారికి హోంస్టేలో వసతి కల్పించే అంశాన్ని పరిశీలించాలని పేర్కొన్నారు. దేశ విదేశీ కంపెనీల ప్రతినిధులతో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన సీఎంలు, మంత్రులను, నిపుణులను కూడా ఈ సదస్సుకు ఆహ్వానించాలని చంద్రబాబు ఆదేశించారు.

# 13 నెలల శ్రమ

>> బడుల గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్‌ను ఎందుకు పరిగణించాలో మూడు ప్రధాన కారణాలు చెబుతాను. ఏపీలో అనుభవం కలిగిన దార్శనిక నాయకత్వం ఉంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రిగా పనిచేస్తున్నారు. పెద్ద ప్రాజెక్టులను రాష్ట్రానికి ఎలా తీసుకురావాలో ఆయనకు బాగా తెలుసునన్నారు.దీంతో పాటు కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా ఉంది. దీనివల్ల దేశంతో పాటు ఏపీలో కూడా సాఫీగా పెట్టు బడులు పెట్టేందుకు మీకు సహకారం లభిస్తుంది. ఏపీలో 50శాతం మంది ఎమ్మెల్యేలు కొత్తగా ఎన్నికయ్యారు. 25 మంది మంత్రుల్లో 17 మంది కొత్తవారు ఉన్నారు. రాష్ట్రాన్ని అగ్రపథాన నిలిపేందుకు మేమంతా కసితో పనిచేస్తున్నాం. మీరు ఒకసారి మాతో చేతులు కలిపిన తర్వాత అది మీ ప్రాజెక్ట్ కాదు.. మన ప్రాజెక్ట్. మొదటగా మేం ఒక వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేస్తాం.ఆయా ప్రాజెక్ట్‌కు సం బంధించిన అధికారులు, నాయకులతో నిరంతరం ప్రాజెక్ట్ పురోగతిపై రోజువారీ పద్ధతిలో చర్చిస్తాం. ప్రాజెక్ట్ ఏ దశలో ఉందో, ఏం చేయాలో తెలు సుకుంటాం. ఉదాహరణకు ఆతిథ్య సేవల రంగంలో ఈ రోజు ఉదయం ఓ కంపెనీకి భూమి కేటాయింపు ప్రస్తుత పరిస్థితి, ఫైల్ ఎక్కడ ఉందో, క్లియరెన్స్ ఎప్పుడు వస్తుందో అన్న వివ రాలు పంపించాం. ఇచ్చిన హామీని అమలు చేయడం మాకు చాలాముఖ్యం. మీ ప్రాజెక్ట్ ను నిరంతరం ఫాలో అప్ చేస్తాం. మీరు నిర్దేశించిన సమయం కంటే వేగంగా పూర్తిచేయడమే మా లక్ష్యం. ఏపీకి గూగుల్ డేటా హబ్ గురించి అందరూ వినే ఉంటారు. దాని వెనుక 13 నెలల నిరంతర శ్రమ దాగి ఉంది. ఆ సంస్థ నాయకత్వం మొదట వచ్చినప్పుడు నేనుస్వయంగా వాళ్లను తీసుకెళ్లి ప్రాజెక్ట్ వచ్చే స్థలాన్ని చూపిం చాను. తర్వాత నేను వారి కార్పోరేట్ కార్యాలయానికి వెళ్లి ఎం దుకు ఏపీని ఎంచుకోవాలనే అంశంపై వారిని ఒప్పించాను. తర్వా త గూగుల్ నాయకత్వం వచ్చి ముఖ్యమంత్రి ఏపీలో కలిశారు. కేంద్ర ప్రభుత్వ విధానాల్లో కొన్ని మార్పులు చేయాలని వారు కోరారు. ప్రధానమంత్రి మోదీ. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్, కేంద్ర ఐటీ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో మాట్లాడి అవసరమైన విధానపరమైన సవరణలు చేశాం.దీంతో గూగుల్ ప్రాజెక్ట్ మాత్రమే కాదు.. భారతదేశం గ్లోబల్ డేటా సెంటర్ హబ్‌గా ఎదిగేందుకు మార్గం సుగమమైంది.ఆ ప్రాజెక్ట్ ను మేం 13 నెలల్లోనే పూర్తిచే శాం. మేం చెప్పిన సమయం కంటే ఒక నెల మాత్రమే ఆలస్య మైంది. నెల ఆలస్యంపై ఇప్పటికీ మేం బాధపడుతుంటాం. ఆదిత్య మిట్టల్, నాకు మధ్య ఒక్క జూమ్ కాల్ ద్వారా దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ ఆర్సెల్లర్ మిట్టల్ ఏపీకి వచ్చింది. ఇందుకు కావాల్సిన అనుమతులపై ప్రధాని మోడీతో చర్చించి మార్గం సుగమం చేశాం. నవంబర్‌లో ఈ ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన చేయనున్నాం. గత 16 నెలల్లో ఏపీకి రూ.10 లక్షల కోట్ల పెట్టబడులు వచ్చాయి. ఇది కేవలం ఆరంభం మాత్రమే. ఇంకా ఎంతో సాధించాల్సి ఉంది.

**ఏపీని2.4 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చిదిద్దుతాం:** దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఏపీ రెండో స్థానంలో ఉంది.ఈ పెట్టుబడుల ద్వారా త్వరలోనే నెం.1 అవుతాం. మేం కేవలం ఎంవోయూల కుదుర్చుకోవడమే కాకుండా ప్రాజెక్టుల గ్రౌండింగ్ కోసం కృషిచేస్తున్నాం.ఎపిని 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ దిశగా తీసుకెళ్తాం, విశాఖలో నవంబర్ 14,15 తేదీల్లో పార్ట్ నర్ షిప్ సమ్మిట్ జరగబోతోంది. ఇదో అద్భుతమైన నగరం. పార్ట్ నర్ షిప్ సమ్మిట్‌క్ హాజరై పెట్టుబడులకు గల అవకాశాలను పరిశీలించాలి. బెంగళూరు,గోవా నగరాల కలయిక విశాఖపట్నం. దేశంలోనే 9వ అతిపెద్ద ఆర్థిక నగరంగా విశాఖ ఉంది.

ఈ కార్యక్రమంలో ఆస్ట్రేలియా ఇండియా బిజినెస్ కౌన్సిల్(తి.తీది) నేష నల్ ఛైర్ దీపక్ రాజ్ గుప్తా, కాన్సుల్ జనరల్ ఆఫ్ ఇండియా(మెల్ బోర్న్) డాక్టర్ సుశీల్ కుమార్, సీఐఐ(కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ) డైరెక్టర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

25-10-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
చవితి రా.3.48
అనూరాధ ఉ.7.51
వర్జ్యం : మ.2.08-3.55
దు.ఉ.6.03-7.38
శుభసమయం: ఉ.8.15-8.50, సా.7.00-8.00
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** బ్యాంకు లావాదేవీలలోని లోపములను పరిశీలించుకొని లాభపడుతారు.

**వృషభం :** పంతాలు, వివాదాలు అధికమవుతాయి. ఓర్పు కలిగి ఉండటం చెప్పదగినది.

**మిథునం:** జీవిత భాగస్వామి సహాయసహకారాలు అందుకుంటారు.

**కర్కాటకం :** ఉన్నతాధికారులతో మాట్లాడునప్పుడు సంయమనం పాటించడం వలన లాభపడతారు.

**సింహం:** సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**కన్య :** స్థిరాస్తి వివాదాలు పరిష్కార దశకు చేరుకుంటాయి. వాహన సౌఖ్యం.

**తుల :** మిత్రుల నుండి సహాయ సహకారాలు పొందుతారు. వస్తులాభం.

**వృశ్చికం:** రాజకీయ, పారిశ్రామిక రంగాలలోని వారికి విదేశి పర్యటనలు.

**ధనుస్సు:** అనుకోకుండా కొన్ని అవకాశాలు లభిస్తాయి. సోదరుల కలయిక.

**మకరం:** పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు పెంచుకుంటారు.

**కుంభం:** చాకచక్యంగా వ్యవహరించి పనులు చక్కబెట్టుకుంటారు.

**మీనం :** ఎదుటి వారికి సైతం మీ సహాయసహకారాలు అందిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



# స్వర్ణముఖిలోకి ఈతకెళ్లిన ఏడుగురు యువకులు

## ఒకరు మృతి, ముగ్గురు గల్లంతు

**తిరుపతిరూరల్, అక్టోబరు 24 ప్రభాతవార్త:** తిరుపతిరూరల్ మండలం వేదాంతపురం గ్రామ పంచాయతీలో విషాదం చోటు చేసుకుంది. వేదాంతపురం అగ్రహారానికి చెందిన ఏడుగురు బాలురు స్వర్ణముఖిలో సరదాగా ఈత కొట్టడానికి వెళ్లి ప్రమాదానికి గురైయ్యారు. స్వర్ణముఖినదిలో ఇసుక దిబ్బలపై ఆడుకుంటూ నీటిలో దిగిన యువకుల్లో నలుగురు వరద ప్రవాహానికి గల్లంతు అయ్యారు. చుట్టుపక్కల ఉన్న స్థానికులు గమనించి ముగ్గురు యువకులు విష్ణు, మణిరత్నం, కృష్ణలను రక్షించారు. మిగతా నలుగురు ఆచూకి తెలియలేదు. పోలీసులు, రెవెన్యూ సిబ్బంది, స్థానికులు గాలింపు చర్యలు చేపట్టగా బాలు (16) అనే యువకుడి మృతదేహం లభ్యం కాగా సిపిఆర్ చేసిన ఫలితం లేకపోయింది. మిగత ముగ్గురు ప్రకాశ్ (17),చిన్న (15), తేజు (19) యువకుల ఆచూకి తెలియరాదు. ఈ ముగ్గురు కోసం పోలీసులు, రెవెన్యూ సిబ్బంది, ఫైర్ సిబ్బంది గాలింపు చర్యలు చేపడుతున్నారు. ఈ ఘటనతో వేదాంతపురంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతిచెందిన యువకుని తల్లిదండ్రులు, ఆచూకి తెలియని యువకుల తల్లిదండ్రులు కన్నీరు మున్నీరవుతున్నారు.

# తిరుమల సమాచారం

## కపిలేశ్వర ఆలయంలో సుబ్రమణ్యేశ్వర హోమం



**తిరుమల,అక్టోబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని ప్రముఖ శైవాలయం తిరుపతి కపిలేశ్వర ఆలయంలో కార్తీకమాస పూజల్లో శుక్రవారం నుండి సుబ్రమణ్యేశ్వరస్వామి హోమం మొదలైంది. ఆలయ అర్చకులు ఉదయం వేదక్షంగా ఆలయంలో యాగశాలలో పూజ, హోమం, లఘుపూర్ణాహుతి,నివేదన ,హారతి చేపట్టారు. సాయంత్రం హోమం, సహస్రనామార్చన, విశేషదీపారాధన జరిపించారు. మూడురోజులు తరువాత 27వతేదీ సోమవారం దక్షిణామూర్తి హోమం జరగనుంది. సాయంత్రం వల్లీదేవసేనసమేత సుబ్రమణ్యస్వామి ఆలయ పురవీధుల్లో ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ డిప్యూటీ ఇఒ నాగరత్న, ఆలయ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, అర్చకులు పాల్గొన్నారు. కార్తీకమాసాన నెలరోజులపాటు హోమాలను ఏకాంతంగా జరిపించడం సంప్రదాయం.

## తిరుమలలో నేడు పెద్దశేషవాహనం



**తిరుమల,అక్టోబర్ 24 ప్రభాతవార్తప్రతినిధి:** నాగులచవితి పర్వదినం పురస్కరించుకుని శనివారం రాత్రి ఏడుకొండల శ్రీవేంకటేశ్వరుని ఉత్సవమూర్తి మలయప్పస్వామి ఏడుతలల పెద్దశేషుని వాహనంపై ఊరేగనున్నారు. కార్తీకమాసంలో దీపావళి పర్వదిన ఆస్థానం వేడుకగా జరుపుకున్న నాల్గవరోజు నాగులచవితి పర్వదినం రావడం, పెద్దశేషునిపై ఆలయ మాఢవీధుల్లో ఊరేగడం ప్రత్యేకత. శనివారం సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగిసిన తరువాత స్వామివారిని విశేష ఆభరణాలంకృతుడ్నిచేసి మాఢవీధుల్లో ఊరేగించనున్నారు. బ్రహ్మోత్సవాల్లో మొదటిరోజు శ్రీదేవి భూదేవి సమేత మలయప్ప స్వామి ఏడుతలల స్వర్ణ శేషవాహన్న అధిరోహిస్తారు. మళ్ళీ నాగులచవితిరోజు పెద్దశేషవాహనసేవ జరుగుతుంది. శేషవాహనాన్ని దర్శిస్తే దుష్టశక్తుల వల్ల కలిగే దుష్పలితాలు తొలగి భక్తులకు కుండలినీయోగ సిద్దించి సుఖశాంతులతో ఆనందజీవులవుతారని విశ్వాసం.

## వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరికీ శుభాలు కలగాలి :డిప్యూటీ స్పీకర్ రఘురామ



**తిరుమల,అక్టోబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతోరెండు తెలుగురాష్ట్రాల ప్రజలందరికీ శుభాలు కలగాలని అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణమరాజు ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందన్నారు. పరిశ్రమలు వస్తే యువతకు ఉపాధి కలుగుతుందన్నారు. శుక్రవారం ఉదయం ప్రోటోకాల్ విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## 27నుండి రాష్ట్రంలో శ్రీనివాస కల్యాణాలు



**తిరుమల,అక్టోబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యకల్యాణంపచ్చతోరణంగా విరాజిల్లుతున్న కలియుగవైకుంఠం తిరుమల ఆలయంలో ప్రతిరోజూ ఏడుకొండలవేంకటేశ్వరస్వామికి జరిపించే తరహాలోనే ఆంధ్రప్రదేశ్‌లో స్వామివారి కల్యాణాలకు టిటిడి ప్రణాళికలు రూపొందించింది. శ్రీవారి వైభవాన్ని నలుదిశలా వ్యాప్తిచేసేందుకు టిటిడి పలు ప్రాంతాల్లో స్వామివారి కల్యాణాలను వ్యయప్రయాసలకోర్చి తిరుమల తరహాలోనే జరిపించనుంది. ఈనెల 27వతేదీ నుండి నవంబర్ 5వతేదీ వరకు పదిరోజులపాటు అనేక ప్రాంతాల్లో శ్రీనివాసకల్యాణాలు జరిపించేలా టిటిడి నిర్ణయించింది. టిటిడి శ్రీనివాసకల్యాణం ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఈనెల 27వతేదీ మొదలయ్యే ఉత్సవాలను నవంబర్ 5వరకు శ్రీకాకుళం జిల్లాలో రెండు ప్రాంతాల్లో, అల్లూరిసీతారామరాజు జిల్లాలో రెండు ప్రాంతాల్లో, అనకాపల్లిజిల్లాలో ఒక ప్రాంతంలో కల్యాణాలు జరగనున్నాయి. అనకాపల్లి జిల్లాలో మాత్రం సాయంత్రం 6గంటలకు కల్యాణాలు ప్రారంభమవుతాయి. మిగిలిన రెండు జిల్లాల్లో ఉదయం 11గంటలకు మొదలవుతాయి. శ్రీకాకుళం జిల్లాలో 27వతేదీ పార్వతీపురంమండల కేంద్రంలోని అగ్రహారం గ్రౌండ్‌లో శ్రీనివాసకల్యాణం జరగనుంది.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in
పై ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.
టెండర్ నం. Y/SG/36/2025-26/21
తేది: 22.10.2025
PUB/1332
భారత రాష్ట్రపతి తరవున సీనియర్ డివిజన్ సిగ్నల్ & టెలికాం ఇంజనీర్, హైదరాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు క్రింది పనులకు 24.11.2025 యొక్క 11.30 గం. వరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా బహిరంగ టెండర్లు కోరుతున్నారు.
క్ర.సం.: 01, టెండర్ నం.: Y/SG/36/2025-26/21, పని పేరు: హైదరాబాద్ డివిజన్: 1) వెల్దుర్తి, గద్వాల్, కౌకుంట్ల, వనపర్తి, మన్యంకొండ & బోధన్ స్టేషన్‌ల వద్ద స్టేషన్‌ల మొత్తం అంతా MSDACతో లూప్‌లైన్స్‌పై అనలాగ్ యాక్సిల్ కౌంటర్ యొక్క రిప్లేస్‌మెంట్. 2) 3 వీలైన స్టేషన్‌లు (అనగా జడ్చర్ల, బాలానగర్ & కామారెడ్డి) వద్ద ప్రస్తుతం ఉన్న ట్రాక్ సర్క్యూట్స్‌కు డ్యూయల్ డిటెక్షన్‌లో మల్టీ సెక్షన్ డిజిటల్ యాక్సిల్ కౌంటర్ (MSDAC) పూర్తి సిస్టమ్ యొక్క ఏర్పాటు. 3) HASSDAC యొక్క (Tx/RX కాయిల్స్) రైల్ మౌంటబుల్ క్లాంప్ టైప్ మినియేచర్ వెట్ డిటెక్టర్‌ల రిప్లేస్‌మెంట్. సుమారు విలువ (రూ): 184013616.72, బయానా (రూ): 10,70,100.
సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజనీర్, హైదరాబాద్
టెండర్ ప్రకటన నం.: G/E.29/Tr./ టెండర్ ప్రకటన / 27 / 2025-26
PUB/1333
భారత రాష్ట్రపతి తరవున సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/ట్రాక్షన్/గుంతకల్ వారు క్రింది పనులకు ఇ-టెండర్లు కోరుతున్నారు.
టెండర్ నం.: GTL-TRD-29-eTN-55-2025-26 పని పేరు: GTL డివిజన్-G జంపర్ 160 చ.మి.మీ యొక్క ఏర్పాటు. GDR-RU సెక్షన్ బ్రాంచ్ లైన్స్ & GTL-RU మౌలిక సదుపాయాలు/OHE/PSI కు విశ్వసనీయత యొక్క అభివృద్ధి. సుమారు విలువ (రూ): 88,04,766/-, బయానా (రూ): 1,76,100/-.
టెండర్ ముగింపు తేదీ & సమయం: 12.11.2025 15.00 గం. వద్ద
గమనిక: 1. టెండర్‌దారులు టెండర్ డాక్యుమెంట్‌ను www.ireps.gov.in నుండి ఉచితం డౌన్‌లోడెడ్ చేసుకొనవచ్చును.
టెండర్ బిడ్డింగ్‌కు మరియు ఇతర వివరాల కోసం http://www.ireps.gov.inకు లాగిన్ అవ్వండి. సవరణ ఏదైనా ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడును.
సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, ట్రాక్షన్, గుంతకల్
A1679
తదుపరి టెండరు నిబంధనలు/వివరములు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్‌కు, దయచేసి వెబ్‌సైట్లు https://ww.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in చూడవచ్చును.

## 3వ ప్రపంచ తెలుగు మహా సభలకు జస్టిస్ ఎన్.వి. రమణకు ఆహ్వానం :

### ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షుడు

**విజయవాడ,అక్టోబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో 2026 జనవరి 3 నుండి 5వ తేదీవరకు జరిగే ప్రపంచ తెలుగు మహాసభలకు సుప్రీంకోర్టు పూర్వ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణను ఆహ్వానించినట్లు ఆ పరిషత్తు.అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరులోని అమరావతి శ్రీ సత్య సాయి స్పిరచువల్ సిటీ ప్రాంగణం ( హైవే) లో నందమూరి తారకరామారావు వేదిక పై 3వ ప్రపంచ తెలుగు మహాసభలు జరుగుతాయి. జనవరి 4 వ తారీఖున ఉదయం నిర్వహించే " తెలుగు వైభవ సభ కు". ముఖ్య అతిథి గా విచ్చేయమని భారత సుప్రీం కోర్టు పూర్వ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. రమణ ను డా.గజల్ శ్రీనివాస్, మా శర్మ లు కలసి వారిని ఆహ్వానించారు. సానుకూలం గా స్పందించారని, తెలుగు భాషా వికాసం కోసం ప్రజలందరూ ఉద్యమం చేయాల్సి న అవసరం ఉన్నదని జస్టిస్ ఎన్. వి. రమణ అభిప్రాయం పడ్డారని డా.గజల్ శ్రీనివాస్ తెలిపారు.

## తిరుమలేశుని దర్శనంలో విఐపిల తాకిడి

**తిరుమల,అక్టోబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని, సుఖసంతోషాలత ోఉండాలని దేవుని ప్రార్థించినట్లు పలువురు ప్రముఖులు తెలిపారు. శుక్రవారం ఉదయంనైవేద్యాల విరామ సమయంలో దేవాదాయశాఖ కార్యదర్శి హరినారాయణ, జాతీయ మానవహక్కుల కమిషన్ సభ్యురాలు విజయభారతి సయాని,సిబిఐ డైరెక్టర్ మనోజ్‌శశిధర్, హైకోర్టు జడ్జీలు జస్టిస్ సునీల్‌చౌదరి, జస్టిస్ శ్యామ్‌ప్రసాద్, తెలంగాణ నేత బొంతు రామ్మోహన్, సావిత్రి ఠాకూర్, ఐఒసి ఛైర్మన్ ఆరవిం దర్‌సింగ్, నటి అశ్విని ఆలయం చేరుకున్నారు.

## దర్శనాల పేరుతో మోసం - దళారీ అరెస్టు

**తిరుమల,అక్టోబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలు, వసతి కల్పన పేరుతో భక్తులను మాయమాటలతో నమ్మించి మోసంచేస్తున్న దళారీని తిరుమల 2టౌన్ పోలీసులు అరెస్టుచేశారు. అతని వద్ద నుండి పెద్ద మొత్తంలో నగదు, సెల్‌ఫోన్,బ్యాంకుపాసుపుస్తకాలు స్వాధీనం చేసుకున్నారు. టిటిడి విజిలెన్స్‌కు భక్తులు చేసిన ఫిర్యాదులతో తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు ఆదేశాలతో తిరుమల ఏఎస్పీ రామకృష్ణ, డిఎస్పీ విజయశేఖర్ పర్యవేక్షణలో తిరుమల 2టౌన్ సిఐ రాముడు ఈ కేసును దర్యాప్తు చేశారు. తిరుపతి రాఘవేంద్రనగర్‌కు చెందిన పి.వంశీకృష్ణ(32)గత కొంతకాలంగా యాత్రికులకు దర్శనాలు, వసతి పేరుతో మోసం చేస్తున్నట్లు తెలిపారు.



# శోకసంద్రంలో గోళ్లవారిపల్లె

- ఇలాంటి పరిస్థితి మరెవరికి రాకూడదు - కర్నూలు బస్సు ప్రమాద బాధిత కుటుంబానికి ఎంపి వేమిరెడ్డి పరామర్శ
- బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుంది - నా తరుపున 5 లక్షలు ఆ కుటుంబానికి అందిస్తా
- మృతుని కుటుంబానికి ఎంపి, ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

**వింజమూరు (నెల్లూరు), అక్టోబర్ 24, ప్రభాతవార్త :** హైదరాబాద్ నుండి బెంగుళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు అగ్ని ప్రమాద ఘటనలో మండలంలోని గోళ్ళవారిపల్లె గ్రామానికి చెందిన గోళ్ళ రమేష్ (31) ఆయన సతీమణి అనూష (27) కుమారుడు శశాంత్ (7) కుమార్తె మన్విత్ (4)లు శుక్రవారం తెల్లవారు జామున కల్లూరు మండలం చిన్నటేకూరు సమీపంలోని ఉల్లెందుకొండ క్రాస్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగిన ఘటనలో బస్సు అగ్నికి ఆహుతై సంఘటనలో మృతి చెందిన విషయం విధితమే. దాంతో గోళ్ళవారిపల్లె గ్రామంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి. గోళ్ళవారిపల్లె గ్రామంలోని గోళ్ళ మాలకొండయ్య, సుశీల దంపతులకు ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలుకాగా కుమారుడు రమేష్ తన అక్క ధనమ్మ కుమార్తెను వివాహం చేసుకున్నారు. కాగా వారికి ఇద్దరు పిల్లలు వారితో కలిసి బెంగుళూరులో నివాసం ఉంటూ అక్కడే ఒక ప్రైవేటు కంపెనీలో



విధులు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో బెంగుళూరు నుండి తన సమీప బంధువు కుటుంబంతో కలిసి హైదరాబాద్‌కు యాత్రకు వెళ్లారు. యాత్ర ముగించుకుని తిరుగు ప్రయాణంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హుటా హుటీన శుక్రవారం ఉదయం గోళ్ళవారిపల్లె గ్రామానికి విచ్చేసి రమేష్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి కర్నూల్‌లోని మృతదేహాలను గుర్తించేందుకు దగ్గరుండి రమేష్ అక్కను, తల్లిని కర్నూలుకు ప్రత్యేక వాహనంలో పంపించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామంలోనే గోళ్ళ మాలకొండయ్య ఇంటి వద్దనే ఉంటూ పరిస్థితి తెలుసుకుంటూ కర్నూలు జిల్లా పాలనాధికారికి, ఎస్పీకి చరవాణి ద్వారా సమాచారం తెలుసుకుంటున్నారు. సాయంత్రం నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గోళ్ళవారిపల్లె గ్రామానికి విచ్చేసి మాలకొండయ్యను ఓదార్చారు. ఇటువంటి సంఘటన జరగడం చాలా దురదృష్టకరమని ఈ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అంతే కాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకుడు నారా లోకేష్ దృష్టికి కుటుంబ పరిస్థితులను తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని తెలిపారు. మృతి చెందిన కుటుంబ సభ్యులకు వారు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఎంపీ ఎమ్మెల్యేలతో పాటు రాష్ట్ర కార్యదర్శి ఎల్సీ రమణారెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి, ఎంపీపీ ఇనగలూరు మోహన్‌రెడ్డి, జూపల్లి రాజారావు ఉన్నారు.

## తుని ఘటన బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

### : రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ

**విజయవాడ,అక్టోబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** బాలికలు, మహిళలపై అఘాయిత్యాలు జరిగినప్పుడు రాజకీయాల్ని పక్కన పెట్టి మానవీయకోణంలో భాధితుల్ని ఆదుకోవడం సామాజిక భాధ్యత అని రాష్ట్ర మహిళా ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ పేర్కొన్నారు. కాకినాడ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తుని ఘటన భాధితురాలు...ఆమె బంధువులతో శైలజ గురువారం వీడియో కాల్ ద్వారా మాట్లాడి ధైర్యం చెప్పారు. భాధిత విద్యార్థిని కోలుకునే వరకు మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆమె ఆదేశించారు. బాలిక చదువు విషయంలో మహిళా కమీషన్ అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీనిచ్చారు. ఈ ఘటనపై ప్రభుత్వం నుంచి వేగవంతమైన స్పందన రావడం హర్షణీయమని పేర్కొన్నారు.

## బైక్‌ను బస్సు ఢీ కొట్టలేదు: ఎస్పీ విక్రాంత్

### బస్సువెళ్లే సరికే రోడ్డుపై బైక్ పడి ఉంది

### పోలీసులకు లొంగిపోయిన అసిస్టెంట్ డ్రైవర్ స్టేట్‌మెంట్

### కేసును నీరుగార్చే వ్యవహారమంటున్న ప్రజాసంఘాలు

**కర్నూలు, అక్టోబరు 24, ప్రభాతవార్త :** కర్నూలు సమీపంలోని చిన్నటేకూరు వద్ద జరిగిన బస్సు ప్రమాదానికి అతివేగమే కారణమని.. ముందువెళ్తున్న పల్సర్ బైక్‌ను డ్రైవర్ ఢీ కొట్టాడని ఉదయం నుంచి చర్చ జరుగుతుంది. అయితే ఆ విషయాన్ని జిల్లా ఎస్పీ విక్రాంతపాటిల్ ఒక్కసారిగా తిరగేశారు. అసలు బస్సు బైకును ఢీకొట్టనే లేదన్నారు. బస్సు వెళ్లే సమయానికి రోడ్డుపై బైక్ పడి ఉందన్నారు. బస్సు రోడ్డుపై పడి ఉన్న బైకును మాత్రమే ఎక్కిందని.. వెంటనే ఆపిన బస్సు డ్రైవర్ కిందికి దిగి చూసి బస్సు కింద బైకు ఉన్నట్లు గుర్తించాడని సీన్ వివరించారు. ఇదంతా పోలీసులకు లొంగిపోయిన అసిస్టెంట్ డ్రైవర్ ఇచ్చిన వాంగ్మూలం అని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హోమ్ మంత్రి ఆధ్వర్యంలో జరిగిన ప్రెస్‌మీట్‌లో వివరించారు. ఎస్పీ వివరణపై పలువురు అభ్యంతరాలు చెబుతున్నారు. రోడ్డుపై బైక్ పడి ఉంటే పక్క నుంచి వెళ్ళాలి గాని బైక్ పైకి ఎందుకు ఎక్కించారు.. సరే బైక్ పైకి బస్సు ఎక్కిన వెంటనే బస్సును ఆపారని చెబుతున్నారు... ఆ కొద్ది సమయంలోనే బైక్ నుంచి మంటలు పూర్తిగా విస్తరించాయా.. అని ప్రశ్నిస్తున్నారు.

## పండగకు కూతురు ఇంటికివచ్చి తిరిగివెలుతూ అనంతలోకాలకు..

### బస్సుప్రమాదంలో తల్లి, కుమారుడు మృతి



తల్లి ఫిలోమినన్‌బేబి, కుమారుడు కిషోర్‌కుమార్ (ఫైల్)

**పటాన్‌చెరు అక్టోబరు 24, ప్రభాతవార్త:** దీపావళి పండగకు కూతురి ఇంటికి వచ్చి, పండగ అయిపోయిన తర్వాత తిరిగి ఊరు వెళుతుండగా బస్సు ప్రమాదంలో తల్లి, కుమారుడు ఇద్దరు అగ్నికి ఆహుతై, మృతి చెందారు. హైదరాబాద్ నుంచి బెంగ ళూరు వెళ్తున్న కావేరి ట్రావెల్ బస్సు ఆంధ్రప్రదేశ్ కర్నూలు వద్ద అగ్నిప్రమాదం సంభవించగా బస్సు లో ప్రయాణిస్తున్న వారిలో బెంగళూరుకు చెందిన ఫిలోమినన్ బేబి (64), కిషోర్‌కుమార్ (41) హెచ్ఎఎల్ స్వచ్చంద పదవీవి రమణ చేసారు.

## కర్నూలు ఘోర బస్సు ప్రమాదంపై వైసిపి అధినేత వైఎస్.జగన్ తీవ్ర దిగ్భ్రాంతి



**విజయవాడ,అక్టోబరు 24,ప్రభాత వార్తప్రతినిధి:** కర్నూలు ఘోర బస్సు ప్రమాదంపై వైసిపి అధినేత వై ఎస్. జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.కర్నూలు శివారు చిన్నటేకూరు వద్ద హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు దగ్ధమైన ఘటనలో పలువురు సజీవదహనమవడం అత్యంత విషాదకరం. ఈ ఘోర ప్రమాదం నన్ను తీవ్రంగా కలచివేసింది. మరణించినవారి కుటుంబాలకు నా ప్రగాఢ సంతాపం. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఉదారంగా ఆదుకోవాలి. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పలువురు క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించి ఆదుకోవాలి" అని జగన్ ట్వీట్ చేశారు. ఈ ఘటనలో బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని ప్రభుత్వాన్ని కోరారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలన్నారు.

# జనవరి నుంచి అమరావతిలో క్వాంటం సేవలు

### 2047కు గ్లోబల్ ఎకనామిక్ పవర్ హౌస్‌గా ఏపి - ఆస్ట్రేడ్ ఎగ్జిక్యూటివ్స్ రౌండ్ టేబుల్‌లో మంత్రి లోకేష్

**విజయవాడ,అక్టోబరు 24,ప్రభాత వార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ను 2047 నాటికి గ్లోబల్ ఎకనమిక్ పవర్ హౌస్ గా మార్చడమే తమ లక్ష్యమని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.సాంకేతిక ఆవిష్కరణలు, సుస్థిరమైన సమగ్రాభివృద్ధి ద్వారా ప్రజ లకు ఉజ్వల భవిష్యత్తు అందించడమే తమ సంకల్పమన్నారు. మెల్బోర్న్ లో ఆస్ట్రేలియా ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ కమిషన్ ఎగ్జిక్యూటివ్ లతో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి లోకేష్ ప్రసంగించారు. ఈ సమావేశానికి ఆస్ట్రేడ్ అంతర్జాతీయ విద్య, వాణిజ్య సేవా నైపుణ్యం, డిజిటల్ డెలివరీ విభాగాధిపతి ఎలోడీ జర్నెట్ అధ్యక్షత వహించగా, లోకేష్ ముఖ్యఅతిధిగా హాజర య్యారు. మంత్రి లోకేష్ మాట్లాడుతూ.... విజనరీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా శరవేగంగా దూసుకు పోతోంది, గత 16నెలల్లోనే 117 బిలియన్ డాలర్ల పెట్టుబడులు సాధించాం. సుదీర్ఘమైన పాలనానుభవం, సమర్థవంత మైన దార్శనిక నాయకుడి వల్లే ఇది సాధ్యమైంది. ఏరోస్పేస్ డిఫెన్స్, అగ్రి టెక్, ఫుడ్ ప్రాసెసింగ్, డీప్‌టెక్, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, గ్రీన్ హైడ్రోజన్, లాజిస్టిక్స్, పోర్టులు, ఫార్మా, బయో టెక్నాలజీ, టూరిజం వంటి రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌లో విశేష పెట్టుబడి అవకాశాలు ఉన్నాయి.బలమైన విధాన వ్యవస్థ, ప్రపంచ స్థాయి లాజిస్టిక్స్, మూడు ఆర్థిక కారిడార్లు, భవిష్యత్ సిద్ధమైన శ్రామిక శక్తి, క్వాంటం కంప్యూటింగ్, డీప్‌టెక్, గ్రీన్ ఎనర్జీ వ్యాలీ వంటి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి మూలస్తంభాలుగా ఉన్నాయి. అధునాతన సాంకేతికత, ఏఐ ఆధారిత గవర్నెన్స్ వేగవంతమైన అభివృద్ధికి దన్నుగా నిలుస్తున్నాయి. అభివృద్ధి లక్ష్యాలను చేరుకునేందుకు ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పాలసీ 4.0తో పాటు 24 థీమెటిక్



ఆస్ట్రేలియా ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ కమిషన్ ముఖ్యునితో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్

పాలసీలను ఏపీ ప్రభుత్వం ప్రకటించింది. ఏఐ వంటి అధునాతన సాంకేతిక రంగంతోపాటు డ్రోన్లు, ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్లపై ప్రత్యేకంగా దృష్టిసారించాం. 1053 కి.మీ.ల సువిశాల తీరప్రాంతం కలిగిన ఆంధ్రప్రదేశ్ లో ప్రస్తుతం 6 ఆపరేషనల్ పోర్టుల ద్వారా ఏటా 193 మిలియన్ మెట్రిక్ టన్నులు సరుకు రవాణా అవుతోంది.

# ఆ బస్సు ఎప్పుడూ నిబంధనల ఉల్లంఘనలే

### సీటింగ్ పర్మిట్ మాత్రమే, స్లీపర్‌గా మార్పులు

### డిజైన్ మార్చినా ఫిట్నెస్ సర్టిఫికెట్ ఇచ్చారా?

### 16 ట్రాఫిక్ చలానాలు రూ.23,120

**కర్నూలు, అక్టోబర్ 24, ప్రభాతవార్త :** నిబంధనలే పాటించని బస్సుకు ఫిట్నెస్ సర్టిఫికెట్ తో పాటు కావలసిన అన్ని అనుమతులు ఉన్నాయి. అదే మరి వేమూరి కావేరి ట్రావెల్స్ మాయాజాలం.. వారి మాయలో పడి అధికారులు అన్ని సర్టిఫికెట్లు ఇచ్చారు. వాటిని అడ్డుపెట్టుకొని ప్రయాణికుల ప్రాణాలతో ఆడుకుంటున్నారు. రిజిస్ట్రేషన్ సమయంలో ఉన్న డిజైన్ లో ఒక్క చిన్న మార్పు జరిగిన ఫిట్నెస్ సర్టిఫికెట్ ఇవ్వని అధికారులు.. పూర్తిగా సీటింగ్ డిజైన్ ను స్లీపర్ డిజైన్ గా మార్చినప్పటికీ ఫిట్నెస్ సర్టిఫికెట్ ఇచ్చారు. కర్నూలు జిల్లా శివారులోని చిన్నటేకూరు సమీపంలో జాతీయ రహదారి44పై శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో డ్రైవర్ నిర్లక్ష్యమే కాక యాజమాన్య తప్పిదాలు కూడా కనిపిస్తున్నాయి. హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ ప్రైవేట్ బస్సు ఒక బైకును ఢీకొట్టడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి, బస్సు పూర్తిగా దగ్ధమైంది. ఈ దారుణ ఘటనలో 19 మంది ప్రయాణికులు సజీవదహనమయ్యారు. ఆ బస్సు డిజైన్ లో నిబంధనలు ఉల్లంగించారు. 43 సీట్ల కెపాసిటీతో రిజిస్ట్రేషన్ అయిన బస్సును స్లీపర్ కం సీటింగ్ బస్సుగా నడిపించారు. ఇప్పటికి బస్సు సర్వీసు ఏడు సంవత్సరాలయింది. ఫిట్నెస్ సర్టిఫికెట్ ఇచ్చే సమయంలో స్లీపర్ అరేంజ్మెంట్స్ చేయడానికి గుర్తించలేదా.. గుర్తించినప్పటికీ ఫిట్నెస్ సర్టిఫికెట్ ఇచ్చారా అనే విమర్శలు వినిపిస్తున్నాయి. అంతేకాక స్థానిక ఆర్టిఏ అధికారుల తనిఖీలలో కూడా స్లీపర్ డిజైన్ అనుమతించారు. బస్సు రిజిస్ట్రేషన్ నంబరు డీడీ 01, ఎన్ 9490 కాగా, ఇది 2018 మే 2న డామన్-డయ్యూ ప్రాంతంలో వేమూరి కావేరి ట్రావెల్స్ పేరిట రిజిస్టర్ అయినట్టు ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ వెల్లడించింది. రవాణా శాఖ వివరాల ప్రకారం, ఈ బస్సుపై 2024 జనవరి 27 నుండి 2025 అక్టోబర్ 9 వరకు తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 16 ట్రాఫిక్ చలాన్లు నమోదయ్యాయి. వీటిలో నో ఎంట్రీ జోన్లలోకి ప్రవేశించడం, అతివేగం, ప్రమాదకర డ్రైవింగ్ వంటి ఉల్లంఘనలు ఉన్నాయి. ఈ చలాన్లకు సంబంధించిన రూ.23,120 జరిమానా పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. అయితే, బస్సుకు 2030 ఏప్రిల్ 30 వరకు టూరిస్ట్ పర్మిట్, 2027 మార్చి 31 వరకు ఫిట్నెస్ సర్టిఫికెట్, 2026 ఏప్రిల్ 20 వరకు ఇన్సూరెన్స్ చెల్లుబాటు అవుతున్నట్లు అధికారులు తెలిపారు.

# మరణయాత్రగా మారిన బెంగళూరు ప్రయాణం

### పండగ కోసం వచ్చిన సంధ్యారాణి, కూతురు చందన సజీవదహనం


**పాపన్నపేట, అక్టోబరు 24, ప్రభాతవార్త:** మెదక్ జిల్లా ప్రజల హృదయాలను కలచివేసిన కర్నూలులో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో తల్లి-కూతుళ్లు దుర్మరణం చెందారు. దుబాయ్‌లో ఉద్యోగ రీత్యా స్థిరపడిన మంగ ఆనంద్ గౌడ్ భార్య సంధ్యారాణి (43), కుమార్తె మంగ చందన (24)లు శుక్రవారం తెల్లవారు జామున జరిగిన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. వివరాల్లోకి వెళ్తే..సంధ్యారాణి పాపన్నపేట మండల కేంద్రానికి చెందినవారు. ఆమె భర్త ఆనంద్ గౌడ్ దుబాయ్‌లో ఉద్యోగం చేస్తున్నారు. వీరికి కుమా రుడు శ్రీవల్లభ్‌గౌడ్, కుమార్తె చందన ఉన్నారు. చందన బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తుండగా, కుమా రుడు ప్రయాగ రాజ్‌లో ఉన్నత విద్యను అభ్యసి స్తున్నాడు. దసరా పండుగను పురస్కరించు కొనికుటుంబ మంతా స్వగ్రా మాలకు వచ్చి బంధువులను, తల్లి దండ్రులను కలుసు



తల్లీకూతుళ్ల సంధ్యారాణి, చందన (ఫైల్)

కున్నారు. పండుగ అనంతరం గురువారం సాయం త్రం సంధ్యారాణి, చంద న బెంగళూరు వెళ్లేందుకు చింతల్ నుండి ఒక ప్రయివేటు బస్సులో బయలు దేరారు. కూతురిని బెంగ ళూరులో దింపి, అక్కడి నుంచే దుబాయ్‌కు వెళ్లేందుకు సంధ్యా రాణి ఏర్పాట్లు చేసుకున్నారు.

అయితేతెల్లవారు జామున కర్నూ లు సమీపంలో బస్సులో మం టలు చెలరేగడంతో ఇద్దరూ సజీవదహనం అయ్యారు.



వార్త

కొద్దిపాటి నిర్లక్ష్యం కూడా
ఒక్కోసారి పెద్ద పెద్ద సమస్యలను సృష్టిస్తుంది.

-ఫ్రాంక్లిన్

# రహదారిలో మరణ మృదంగం!

కర్నూలు శివార్లలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాదంలో 20 మంది ప్రాణాలు గాల్లో కలిసిపోయాన్న వార్తవింటేనే హృదయ విదారకమవుతుంది. జాతీయ రహదార్లలో అతివేగం ప్రమాదకరమన్న సంకేతాలు, హెచ్చరికలలో ఎన్ని బోర్డులు పెట్టినా వేగ నియంత్రణలో అటు డ్రైవర్లు కాని, వారిని అదుపు చేయడంలో ఆర్టీఏ అధికారులు కానీ ప్రత్యేక శ్రద్ధ పెట్టకపోవడంతో అన్యాయంగా ప్రాణాలు పోతున్నాయి. గమ్యానికి సజావుగా చేరుతామన్న నమ్మకంతోగురువారం రాత్రి హైదరాబాద్ నుంచి బెంగళూరుకు ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సెక్కిన 41 మంది ప్రయాణికుల్లో 19 మంది ఈ ప్రమాదంలో బుగ్గిపాలయ్యారు.వారు నిద్రిస్తున్నస్లీపర్ లోనే మాడి మసయిపోయారు. బతికి బయటపడిన వారిలో 21 మంది ప్రయాణికులు ఈ అతివేగాన్ని గమనించి బస్సులో ఆందోళన చెందినవారే. కీడు శంకించిన వారే. ముందు నుంచి బయటపడాలనుకున్న ప్రయాణికుల దురదృష్టమేమిటో కానీ హైడ్రాలిక్ డోర్‌ఓపెన్ కాలేదు. వెనుకనున్న అద్దాలు బద్దలు కొట్టి బయటకు వచ్చిన వారే సజీవులైనారు. మిగతా వారంతా విగత జీవులే. కనీసం వారి మృతదేహాలు గుర్తుపట్టేందుకు కూడాలేదు. వారి బంధువులతో పోల్చుకునే డిఎన్ఎ పరీక్షలు జరిగితే తప్ప ఎవరి వారెవరెవరో తెలుసుకోవడం కష్టం. సాధారణంగా రాత్రి ప్రయాణాలంటేనే భయంకర అనుభవాలు చూడాల్సి వస్తుంది. ప్రయాణంలో నిద్ర సమయం కలిసి వస్తుందనే ఆలోచనలతో టిక్కెట్ ధర ఎక్కువయినా రాత్రిపూట ప్రయాణమైనా చేయడానికిష్టపడ్తారు. కర్నూలు నుంచి డోన్‌కు వెళ్లేదారిలో కర్నూలు శివారు ఉల్లింద కొండ సమీపంలో చిన్నటేకూరు గ్రామంవద్ద తెల్లవారు జామున 3.30కి ఒక ప్రయివేటు ట్రావెల్‌బస్సు బైకును ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఢీకొట్టగానే బైకును 300 మీటర్ల దూరం ఈ బస్సు ఈడ్చుకెళ్లడంతో ద్విచక్ర వాహనం పెట్రోలు బంక్‌లో మంటలు చుట్టుముట్టాయి. ఈ ప్రమాదం జరిగినప్పుడు డ్రైవరు బస్సునుంచి దూకి పరారైపోయాడే తప్ప ప్రయాణికుల క్షేమం గురించి ఆలోచించినట్లు లేదు. ప్రత్యక్ష సాక్షులు చెప్పే కథనాలను బట్టి సహాయ డ్రైవరు బస్సు ఎమర్జెన్సీ డోర్ తెరవాలని చూసినా తలుపులు తెరుచుకోలేదు. బస్సులోకి పొగచూరి స్లీపర్‌లో పడుకున్న వారికి తప్పించుకునే అవకాశమే లేకపోయింది. కింది సీట్లల్లో ఉన్న 21 మంది మాత్రమే బస్సు అద్దాలు బద్దలు కొట్టుకుని ప్రాణాలతో బయటపడ్డారు. ప్రమాదాలు జరిగినప్పుడల్లా అటు అధికారులు కానీ బస్సు తాలూకు డ్రైవర్లు కానీ అసలు సమాచారాన్ని మించి ఏవేవో కథలు వినిపిస్తూనే ఉంటారు. కానీ ప్రయాణికుల్ని రక్షించే బాధ్యతను ఏ మేరకు చేపట్టారో చెప్పరు. చెప్పలేరు. ఈ ప్రమాదం విషయంలో ఉభయ తెలుగు రాష్ట్రాల అధికారులు, మంత్రులు చెప్తున్న సమాచారానికి పొంతనలేదు. అతివేగాన్ని గమనించి ఆందోళనతో ఆక్రందించిన వారు తెగించి బయటపడ్డారు. నిజానికి బస్సు ఇన్సూరెన్స్ రోడ్‌టాక్స్, బేస్ రిజిస్ట్రేషన్ వంటి అంశాలపై నిర్దిష్టంగా చెప్పగలిగినవారు లేరు. ప్రమాదం జరుగుతుందని ఊహించకపోయినా, ఒకవేళ ప్రమాదం జరిగితే ప్రయాణికులకు అందివ్వాల్సిన పరిహారానికి అర్హత లెక్కకట్టేందుకైనా బీమా సౌకర్యం ఉండాల్సిందే. వాహనానికి ఫిట్‌నెస్ ఎంత అవసరమో, ఇన్సూరెన్స్ తాజాగా ఉందోలేదో తనిఖీ చేయాల్సిన బాధ్యత రవాణా శాఖ అధికారులదే. ఈ బస్సుకు సంబంధించిన వివరాల్లోకి వెళ్తే దయ్యూడామన్ రిజిస్ట్రేషన్ జరిగింది.ఈ మధ్య కాలంలో బస్సుకు ఎక్కడ కొన్నా ఎక్కువ సీట్లు బాడీ బిల్డింగ్ కోసం వేరేరాష్ట్రాలకు వెళ్తుంటారని, బస్సుమాత్రం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల మధ్య తిరుగుతుంటాయి. ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు ఆర్టీఏ అధికారులు నానా హంగామాచేస్తుంటారు. కానీ విధి నిర్వహణలో బాధ్యతారాహిత్యం వహించిన అధికారులెవరో తేల్చివారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకునేందుకు ఏ ప్రభుత్వం వద్ద నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలన్న చట్టపరమైన ఆదేశాలు ఏవీ అమల్లో ఉండవు. బస్సు మంటల్లో కాలిపోకముందే అదృష్టవశాత్తు వెనుక డోర్ బద్దలు కొట్టి కొందరు తమను రక్షించారని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ముందుగానే డ్రైవరు హెచ్చరికగా ముందు తలుపు తీసివుంటే మరికొందరు బతికి ఉండేవారన్న అభిప్రాయాన్ని వారు వ్యక్తం చేశారు. గాఢనిద్రలో ఉన్నవారు ఎవరూ బతికి బయటపడలేదు. లోపల చిక్కుకున్న వారి ఆర్తనాదాలు విని బయటవారే వారిని రక్షించేందుకు పూనుకున్నారు.వారు అభినందనీయులు. బైకిస్టు శివశంకర్ మృతి చెందినవారిలో ఉన్నారు. ఫోరెన్సిక్ బృందం ఆధ్వర్యంలో మృతదేహాలు ఉన్న చోటనే పోస్టుమార్టం నిర్వహిస్తున్నారు. ఇలాంటి అనుభవం తలచుకుంటేనే మనసు కలిచివేస్తుంది. ప్రయివేట్ ట్రావెల్ బస్సులు నడిపే తీరులోనే ఎన్నో లోపాలున్నట్లు గతంలో నుంచే ఆరోపణలున్నాయి. అధికారులు తరచు తనిఖీలు చేస్తుంటే ఇలాంటి ప్రమాదాలు నివారించవచ్చు. అలాకాకుండా నిర్ణీత సమయంలో ఆర్టీఏ అధికారులు తనిఖీలు చేపట్టడం, బస్సుల ఇన్సూరెన్స్ తాజాగా అమలులో ఉండే విధంగా యాజమాన్యాన్ని హెచ్చరించే విధి నిర్వహణచేసే విధంగా అధికారులను ఆదేశించాలి. ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు విషయమైడ్రైవర్లకు అవగాహన కల్పించే బాధ్యత ప్రభుత్వమే తీసుకోవడం వలన ప్రమాదాల్లో ప్రాణనష్టాన్ని నివారించేందుకు అవకాశం ఉంటుంది. అప్పుడే డ్రైవర్ల నిర్లక్ష్యం వలన ప్రమాదాలు పునరావృతం అవకుండా చూడొచ్చు.

సమర్థులైన వారే ఎప్పుడూ నాయకత్వం వహిస్తారు. అందరికీ మార్గదర్శకులవుతారు. తక్కినవారు వారిని అనుసరిస్తూ ఉంటారు.



సర్వేపల్లి రాధాకృష్ణన్

ఒక గొప్ప జాతిగా మారాలనుకున్న దేశ ప్రజలకు సామూహిక క్రమశిక్షణ అన్నది అత్యావశ్యకమైన నిబంధన.



మహాత్మా గాంధీ

# ప్రజావాక్కు



## ప్రమాదకర వ్యసనం మద్యం

**మద్యపానం** అనేది కేవలం వ్యక్తిగత అలవాటు కాదు కుటుంబాలను, సమాజాన్ని నాశనంచేసే ప్రమాదకర వ్యసనం. మద్యం వల్ల కలిగే అనర్థాలను దృష్టిలో ఉంచుకుని పలురాష్ట్రాలు నిషేధాన్నిఅమలు చేయడానికి ప్రయత్నించినప్పటికీ,ఆచరణలో సవాళ్లు ఎక్కువగా ఎదురవుతున్నాయి. మద్యం ఆరోగ్యాన్నీ, ఆర్థిక స్థితినీ, మానవ సంబంధాలనూ దెబ్బతీస్తుంది.మద్యానికి బానిసైన వ్యక్తి కుటుంబంలో గృహహింస, ఆర్థిక సంక్షోభం, పిల్లల విద్యా హాని వంటి సమస్యలకు కారణమవుతాడు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వేప్రకారం,భారతదేశంలో 25శాతం మహిళలు భర్తల మద్యపాన హింసకు గురవుతున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ వివరాల ప్రకారం, ఆల్కహాల్ 200కుపైగా వ్యాధులకు కారణమవుతోంది.

- సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## కీర్తి కండూతి

**మణిపూర్‌లో** హింసచెలరేగి ఆ రాష్ట్రం అతలాకుతలమైంది. రెండుతెగల మధ్యజరిగిన గొడవల్లో ఆస్తులు దగ్ధమయ్యాయి. ఎన్నో అమాయక ప్రాణాలు అనంత వాయువుల్లో కలసిపోయాయి. గిరిజన మహిళలు అవమానపాలయ్యారు. కొన్ని నెలలపాటు ఇలాంటి దారుణ ఘటనలు ఆ రాష్ట్రంలో యధేచ్ఛగా జరిగాయి.అయినా మోడీమణిపూర్ వైపు కన్నెత్తి చూడలేదు. అక్కడ జరుగుతున్న హింసను ఖండించలేదు. బాధిత కుటుంబాలను పరామర్శించటం, ఓదార్పు వంటివి చేయలేదు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఆ రాష్ట్ర ప్రజలకు ఎలాంటి సహాయం అందించలేదు. అసలు మణిపూర్ అనే ఒక రాష్ట్రం దేశంలో లేనట్లు అక్కడంతా ప్రశాంత వాతావరణం ఉన్నట్టు ప్రవర్తించారు. మణిపూర్ ప్రజలు సర్వం కోల్పోయి వారు అనాథలుగా మారాక మణిపూర్ గుర్తొచ్చింది.

- మిథునం, హైదరాబాద్

## వైద్యసౌకర్యాలు కల్పించాలి

**మనరాష్ట్రంలో** ఇటీవలజరిగిన ప్రసూతిమరణంపై మంత్రివర్గం స్పందన, అధికారులను అప్రమతం చేసి ,ప్రసవ మరణాలు నివారణకు సత్వర వైద్యం అందించేందుకు కావాల్సిన కృషినిపెంచాలని ఆదేశించారు.ప్రసవం వరకు గర్భిణీ స్త్రీలకు నెలవారీ పరీక్షలు, మందులు ,పౌష్టికాహారంతప్పనిసరి. ఆక్రమంలో వారి ఆరోగ్యం బాగుంటుంది.

- బొల్లోజు మేఘానథం, విశాఖపట్నం

## గోతులమయంగా రహదారులు

**అధ్వానంగా** మారిన రహదారి హనుమకొండ జిల్లా గోపాల్పూర్ చౌరస్తా నుండి గోపాల్పూర్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జంక్షన్ వరకు ఉన్న కిలోమీటన్నర ఉన్న రహదారి అద్వానంగా మారి వాహనదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు గోపాల్పూర్ ప్రాంతం దినదినంగా ఎంతో అభివృద్ధి చెందుతుంది గోపాల్పూర్ నుంచి జవహర్ కాలనీకి భీమారం కి కోమటిపల్లికి నిత్యం వేలాది వాహనాలు వెళుతుంటాయి వివిధ పనుల నిమిత్తం ఉద్యోగ ఉపాధ్యాయులు వ్యాపారులు జవహర్ కాలని గోపాల్పూర్ భీమారము ప్రాంతంలోని వివిధ కాలనీ లలో ఉంటారు వివిధ పనుల నిమిత్తం హనుమకొండ చౌరస్తాకు బస్టాండ్ కరీంనగర్ భూపాల్ పల్లి జనగాం వెళ్లే ఈ రహదారి గోతుల మయంగా మారింది.

-కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

## ఇంకెన్నాళ్లు ఈ ప్రచారం

**శారీరక** దృఢత్వం,ధైర్యం, శౌర్య ప్రతాపాలు, త్యాగగుణం గల వారు సైనికులు. వారు దేశానికి రక్షణగా నిలుస్తారు. దేశానికి సేవచేస్తారు.రాజులు,మహారాజులు చక్రవర్తులు పాలించే కాలంలోను సైనికులు ఇరుగు పొరుగు రాజ్యాలతో యుద్ధాలు చేయవలసి వస్తే ప్రాణాలు లెక్క చేయక శత్రు సైన్యాలతో పోరాడేవారు. తమ శౌర్య ప్రతాపాలతో రాజ్యాన్ని కాపాడేవారు. ఈ ప్రయత్నంలో కొందరు వీర మరణం చెందేవారు. నాటి రాజులు, మహారాజులు చక్రవర్తులు కాలంలోనైనా ప్రధాన మంత్రులు,మంత్రులు పాలనచేస్తున్న ఈ రోజుల్లోనైనా సైనికులు చేసే పనిఅదే. ఆపరేషన్ సింధూర్‌లో కూడా భారతదేశానికి చెందిన త్రివిధదళాలు ఏమీఆశించకుండా తమడ్యూటీ తాము చేశాయి.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## తెలంగాణ రైజింగ్

**రైజింగ్** తెలంగాణలో ఏమి ఉండాలి అని సర్వే చేస్తున్నారు. మంచిదే చేయాల్సిందే. దానికి అనుగుణంగా పాలసీ రూపకల్పన జరుగవలసిందే. ఇందులో ఏమీ సమస్య లేదు. అయితే రైజింగ్ అంటే ఏమిటి వెలిగిపోతోంది అనే కదా అర్థం. వ్యవసాయ ఆధారితం అయిన రంగంలో వెలిగి పోవాలి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలంగా తయారు కావడానికి కావాల్సిన విధాన నిర్ణయాలుజరగాలి.వ్యవసాయ ఆర్థికనమూనా అమలు కావాలి. ప్రాథమిక రంగం బలంగా ఉంటేనే ఆ రాష్ట్రం ఆర్థిక వ్యవస్థ బలంగా ఉంటుంది. మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలి.

-భారత అవినాష్, జనగాం

మన వి
ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# మాటల్లో ఆగ్రహాం, చేతల్లో అనుగ్రహాం!

***తెలుగు రాష్ట్రాల్లో కూడా ఎంతో మంది ఉన్నతాధికారులపై వచ్చిన ఆరోపణలపై దర్యాప్తు చేసి చర్యలకు సిద్ధమైనా ప్రభుత్వం నుంచి అనుమతి లభించక ఆగిపోయిన సంఘటనలు కోకొల్లలు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విజిలెన్స్ కమిషనర్ రామచంద్రసమాల్ బయటపెట్టిన విషయాలు అందుకు అద్దం పట్టాయి. అప్పుడే కాదు నేటికీ కూడా కొందరు సీనియర్ రాజకీయ నాయకులు ఈ అవినీతిలో మునిగి తేలుతున్నారు. కాంట్రాక్టుల కోసం ఏకంగా మంత్రులే బహిరంగంగా పోటీపడుతూ విమర్శనాస్త్రాలు కురిపించుకుంటుంటే ఏమనుకోవాలి? ఎవరికి చెప్పుకోవాలి? ముఖ్యంగా నిజాయితీ, సమర్థవంతంగా పనిచేసే అధికారులను ఎంపిక చేసి అక్కడ నియమించడంలో విఫలమవుతున్నారనే విమర్శలను కొట్టివేయలేం. ఒకవేళ అధికారులు ఎవరైనా చర్యలకు నడుం కట్టినా పగ్గాలు బిగపట్టిన పాలకుల చర్యలే అడ్డుకొంటున్నాయనే విమర్శలను కాదనలేం.***

దామెర్ల సాయిబాబ

'పరంబు పంజైనా బసులకాపరి తప్పు, ప్రజలు దుర్జనులైనా ప్రభువుని తప్పు, భార్య గయ్యాలి అయి నా ప్రాణనాథుని తప్పు, తనయుండు దుష్టుడైనా తండ్రితప్పు, కూతురు చెడిన మాత తప్పు,సైన్యంబు చెదరినా సైన్యనాధుని తప్పు... అంటూ ఎవరు తప్పుచేస్తే ఎవరు బాధ్యులో ఏనాడో ధర్మపురి లక్ష్మీనరస్సింహా స్వామి శతకంలో శేషప్ప కవి చెప్పారు. దేశంలో అవినీతి,అక్రమాలు, ఆశ్రితపక్షపాతాలు పెరిగిపోతున్నాయని అందరూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవస్థ ఇలా దిగజారిపోవడానికి ఎవరు బాధ్యులో తెలియనివారు లేరు. ఈ పార్టీ,ఆపార్టీ అనికాదు. తర తమ బేధాలు లేకుండా ఎవరు అధికారంలో ఉన్నా 'తిలాపాపం తలా పిడికెడు' అన్నట్లు మానవతా విలువలను మంట కలుపుతున్నారు.తెలుగు రాష్ట్రాలతోసహా దేశంలో అవినీతి అంతకంతకు పెరిగిపోతున్నది. పాలకులు అభివృద్ధి పేరుతోఎన్ని లక్షల కోట్లు అప్పులు తెస్తు న్నారో అదే స్థాయిలో అవినీతి కూడా విజృంభిస్తున్నది. ప్రపంచ బ్యాంకు, ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు ఒక్కటేమిటి ఎక్కడ అప్పు దొరుకుతుందో శోధించి అక్కడికి వెళ్లి రకరకాల విన్యాసాలుచేసి ఒప్పించి, మెప్పించి అప్పులు తెచ్చుకుంటున్నారు. అప్పులు తేవడమే గొప్పగా చెప్పుకునే పరిస్థితులు దాపురించాయి. ఇప్పటికిప్పుడు ఈ సంప్రదా యం ఆరంభం కాకపోయినా గత రెండు,మూడు దశాబ్దాల నుంచి కొనసాగుతున్నా రానురాను పెరిగిపోతున్నది. మరొకపక్క అప్పులతోపాటు పన్నుల రూపంలో ఆదాయాన్ని పెం చుకుంటున్నారు. ఇంకొక పక్క దిగజారిపోతున్న మానవతా విలువలపట్ల నిజాయితీ అధికారుల ఆవేదన మౌనరోదనగా మిగిలిపోతున్నది. అంతో, ఇంతో నిజాయితీతో జీవనం సాగిస్తున్న అధికారులను అసమర్థులుగా పరిగణించే దురదృష్ట పరిస్థితులుదాపురించాయి. ఎలుకలను చూసి పిల్లి తప్పు కున్నట్లుగా అవినీతిపరుల ముందు నీతివంతులు తలవంచు కునే నికృష్టపు రోజులు వచ్చాయి. రాష్ట్రాల పరిధిలో ఎసిబి కానీ కేంద్రస్థాయి సిబిఐ కానీ రాజకీయ ఒత్తిడిల నుంచి బయటపడలేకపోతున్నాయి. రాజకీయ అవినీతి శృతి మించి పోతున్నది. అధికారుల్లో ఉన్న అవినీతి ఒక ఎత్తైతే, కీలక పదవులు నిర్వహిస్తున్న కొందరు పెద్దలు, ప్రజాసేవ ముసుగులో చెలామణి అవుతున్న మరికొందరు రాజకీయ నాయకులు దళారుల వల్లనే పరిస్థితి అదుపు తప్పిపోతున్నదేమో ననిపిస్తున్నది. వారి రాజకీయ అధికారం ధాటికి నిజాయితీ, సమర్థులైన అధికారులు సైతం నిస్సహాయంగా ఉండిపోతున్నారు. అవినీతి మూలంగా స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి ఇప్పటివరకు ఎన్ని లక్షలకోట్లు భారత్ కోల్పోయిందో అంచనాలకే అందదు. అవినీతిని అంతం చేయాల్సిన కీలక పదవుల్లో ఉన్న కొందరు రాజకీయ నాయకులే చట్టానికి చుట్టాలై చక్రం తిప్పుతున్న సంఘటనలు గతంలో ఎన్నో బయటపడ్డాయి. పశ్చిమబెంగాల్ మాజీ మంత్రిఒకరు ఉపాధ్యాయ నియామకాల కుంభకోణంలో కోట్లాది రూపాయలు దిగమింగి తన ఆత్మమిత్రురాలు ఇంట్లో గుట్టుచప్పుడు కాకుండా దాచిపెట్టిన వైనాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రట్టు చేసింది.ఆ మధ్య కర్ణాటకలో బాధ్యత కలిగిన మంత్రే తనచావుకు కారణమని ఒక యువ గుత్తేదారు ఆత్మహత్య చేసుకున్నారు. దాంతో తప్పనిపరిస్థితుల్లో ఆ మంత్రి రాజీనామా చేయాల్సివచ్చింది. సబ్బుల తయారీకి అవసరమైన ముడిసరుకుల టెండర్ ఆమోదముద్ర పొందడానికి లంచం ముట్టచెప్పాల్సిందేనని గుత్తేదారుకు ఆ ప్రాంత శాసనసభ్యు డు తన కుమారుడికి అప్పగించడంతో ఏకంగా నలభై లక్షలరూపాయలు తీసుకుంటూ లోకాయుక్త పోలీసుల ఉచ్చులో చిక్కుకున్నాడు. ఇక

ఒక్క మాట

సాక్షాత్తు హైకోర్టు న్యాయమూర్తి ఇంట్లో జరిగిన అగ్నిప్రమాదంలో లక్షలాది రూపాయలు నోట్లకట్టలు బయటపడ్డాయి. రాజ్యాంగంకల్పించిన రక్షణవల్ల ఆయనపై కనీసం ఎఫ్ఐఆర్ కూడా వెంటనే చేయలేని నిస్సహాయ పరిస్థితి. దీంతో ఆ డబ్బు ఎక్కడినుంచి వచ్చింది?ఎవరు ఎందుకోసం ఇచ్చారు? తదితర ప్రశ్నలకు జవాబు దొరకదు.మొన్న ఒడిశాలో ఒక సబ్ కలెక్టర్‌గా పనిచేస్తున్న ఒక ఐఎఎస్ అధికారి పది లక్షల లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు. ఆయన ఇంటో సోదా చేసి నలభైలక్షలకుపైగా నగదును అధికారులు కనుగొన్నారు. తెలుగు రాష్ట్రాల్లో కూడా ఎంతో మంది ఉన్నతాధికారులపై వచ్చిన ఆరోపణలపై దర్యాప్తుచేసి చర్యలకు సిద్ధమైనా ప్రభుత్వం నుంచి అనుమతి లభించక ఆగిపోయిన సంఘటనలు కోకొల్లలు.గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విజిలెన్స్ కమిషనర్ రామచంద్రసమాల్ బయట పెట్టిన విషయాలు అందుకు అద్దంపట్టాయి.అప్పుడేకాదు నేటికీ కూడా కొందరు సీనియర్ రాజకీయ నాయకులు ఈ అవినీతిలో మునిగి తేలుతున్నారు. కాంట్రాక్టుల కోసం ఏకంగా మంత్రులే బహిరంగంగా పోటీపడుతూ విమర్శనాస్త్రాలు కురిపించుకుంటుంటే ఏమనుకోవాలి? ఎవరికి చెప్పుకోవాలి? ముఖ్యంగా నిజాయితీ, సమర్థవంతంగా పనిచేసే అధికారులను ఎంపిక చేసి అక్కడ నియమించడంలో విఫలమవుతున్నారనే విమర్శలను కొట్టివేయలేం. ఒకవేళ అధికా రులు ఎవరైనా చర్యలకు నడుం కట్టినా పగ్గాలు బిగపట్టిన పాలకుల చర్యలే అడ్డుకొంటున్నాయనే విమర్శలను కాదనలేం.ఏళ్లతరబడి కష్టపడి అక్రమార్జనను వెలికితీసి కేసులుపెట్టిన తర్వాత కూడా మూడోకంటికి తెలియకుండా కేవలం రాజకీయఒత్తిడిల మేరకు ఉపసంహరించిన సందర్భాలు గతంలో ఎన్నో ఉన్నాయి.ఫలితంగా అవినీతి అదుపు లేకుండాపోతున్నది. అవినీతి రకరకాలుగా ఉంటుంది. అందులో ఒకరకం మనిషికి కనపడదు. ఇచ్చిపుచ్చుకునే చేతులు రెండూ అదృశ్యంగానేఉంటాయి.మూడో నేత్రానికి దృశ్యగోచరమయ్యే అవకాశం ఉండదు. సమయం, సందర్భాన్ని బట్టివదంతులు, ఆరోపణలు,నిజానిజాలు, వ్యక్తిగత గుణగణాలు, గత,ప్రస్తుత పరిస్థితులను బట్టివనరులు, తాహతులు అంచనా వేసుకొని ఎవరికివారే ఊహాజనితమైన నిర్ణయానికి రావాల్సిందే తప్ప ప్రత్యక్ష సాక్షులతో రుజువు చేయడం అసాధ్యం.ఇది పైస్థాయిలో అయితే మరింతకష్టం. ముడుపులు ఇచ్చినవారు ఇచ్చినట్లు కానీ, తీసుకున్నవారు తీసుకున్నట్లు కానీ ఏపరిస్థితుల్లోనూ చెప్పరు.ఎవరైనా ఆరోపణలుచేసినా ఇద్దరుకలిసి ఖండించడమేకాదు తమ పరువుకు భంగం కలిగించారంటూ న్యాయస్థానం మెట్లెక్కడానికి కూడా వెనుకాడరు.ఇక ఎవరైనా ఫిర్యాదు చేస్తే ఆ సమాచారం మేరకు వలపన్ని పట్టుకున్న కేసుల్లో కూడా ఏళ్లతరబడి జాప్యం జరిగి కోర్టుల్లో వీగిపోతున్నాయి. ప్రజల అందరి ముందు వికృతరూపం ధరించి నాట్యం చేసేది మరోరకం అవినీతి. అది ప్రజలకే కాదు పాలకులకు కూడా స్పష్టంగా తెలుసు.ప్రభుత్వం అప్రతిష్టపాలయ్యేది కూడా ఇక్కడే.ఇప్పుడు తాజాగా తెలంగాణలో చెక్‌పోస్టులను రద్దుచేస్తూ నిర్ణయం తీసుకున్నారు. చెక్‌పోస్టుల్లో భారీఎత్తున అవినీతి జరుగుతున్నదని,ప్రైవేట్ దళారులను పెట్టుకొని వేలాది రూపాయలు వసూలు చేస్తున్న విషయం బహిరంగ రహస్యమే. నిన్న,మొన్న జరిగిన ఎసిబి దాడుల్లో ఇది బయట పడింది. ఇప్పుడే కాదు అంతకుముందు కూడా ఎన్నోసార్లు ఈ చెక్ పోస్టులపై ఆకస్మిక తనిఖీలు చేసిలక్షలాది రూపాయలుపట్టుకున్న ఉదంతాలు ఎన్నోఉన్నాయి. ఇన్ని దశాబ్దాలుగాఅక్కడ జరుగుతున్న అవినీతి స్పష్టంగా తెలిసినా దాన్ని నిరోధించలేకపోయారు.ఇప్పుడు తాజాగా ఆ రవాణా చెక్ పోస్టులను ఏకంగా ఎత్తివేస్తూ ప్రభుత్వం ఆదేశాలుఇచ్చింది. వాస్తవంగా ఇతర రాష్ట్రాలనుంచి తెలంగాణలోకి వచ్చే వాహనాల నుంచి పన్నువసూలు తాత్కాలిక పర్మిట్లజారీ పేరుతోపాటు మోటారు వాహనాల చట్టం ఉల్లంఘలను అరికట్టేందుకు ఈ చెక్ పోస్టులను ఏర్పాటుచేశారు. కానీ జిఎస్టీ అమలులోకి వచ్చిన తర్వాత చెక్‌పోస్టుల అవసరం లేదని కేంద్రం స్పష్టం చేసినా అనేక రాష్ట్రాలు చాలాకాలం క్రితమే వీటిని తొలగించినా తెలంగాణలో మాత్రం ఇవి మొన్నటి వరకు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ చెక్‌పోస్టుల తొలగింపుపై ఈ యేడాది జులై ఆఖరివారంలోనే మంత్రివర్గం కూడా నిర్ణయం తీసుకున్నది. అయినా అవి తొలగిపోలేదు. మోకాలొడ్డిందెవరు?ఈజాప్యానికి కారణాలు ఏమిటో పెద్దగా ఆలోచించాల్సిన పనిలేదు. అయితే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మొన్న ఈవిషయంలో ఆగ్రహం వ్యక్తంచేయడంతో హుటాహుటిన అమలుకు శ్రీకారం చుట్టారు. జిఎస్టీ అమల్లోకి వచ్చిన తర్వాత చెక్‌పోస్టులు అవసరంలేదనే కారణం చూపిఎత్తివేసిన మాట నిజమే అయినా అక్కడ జరుగుతున్న అవినీతిని నియంత్రించలేకపోయారనేది వాస్తవం.అందరూ అవినీతికి పాల్పడుతున్నారని చెప్పడం లేదు.కానీ అధికశాతం ఆ బాటవైపే నడుస్తున్నారు.ఏదిఏమైనా అవినీతి శృతిమించిపోతున్నది.ఉన్నత స్థాయిలో ప్రధానంగా రాజకీయ అవినీతి అరికట్ట కుండా దేశం నుండి దాన్ని పారద్రోలడం అంత సులభం కాదు. ●

# మూడు పువ్వులు ఆరుకాయలుగా చీప్ లిక్కర్ వ్యాపారం

బుగ్గన మధుసూదనరెడ్డి

రాష్ట్ర వ్యాప్తంగా ఎక్సైజ్ శాఖ వారు ఇబ్బడి ముబ్బడిగా చీప్ లిక్కర్ షాపుల ఏర్పాటుకు లాటరీ రూపేణ ఎన్నిక అయిన వారికి గ్రామ,గ్రామాన, ఆయా నగరాలలో అనుమతులు మంజూరు చేసిన విషయం మనందరికీ విదితమే. అయితే ఒకవైపు ఈ చీప్ లిక్కర్ షాపుల ద్వారా వాటి యజమానులకు లక్షల్లో ఆదాయం సమకురుతూ ఉంటే, మరోవైపు దీనికి బానిసలు అయిన నేటి యువత జీవితాలు మాత్రం అధోగతి, గుగ్గిపాలు అవుతున్నాయి అనే మాట సత్యదూరం కాదు. ఇక రోడ్డు మీద మనం ఏదేని పని మీద నడిచి వెళ్తుంటే ఏదైనా హీరో సినిమా రిలీజ్ అయితే ఏ విధంగా టికెట్ల కోసం క్యూలో నిలబడతారో ఆ విధంగా మందుబాబులు, మద్యం ప్రియులు చీప్ లిక్కర్ కోసం ప్రతిరోజు ఉదయం నుంచే షాపుల దగ్గర బారులు తీరి ఉండటాన్ని చూస్తే మన దేశం ఎటుపోతుందో,ఎలాంటి వినాశక పంథాలో పయనిస్తుందో ఒక్కసారి తలచుకుంటేనే ప్రతి మానవతావాది గుండె కూడా కాస్తంత బాధతో బరువెక్కిపోతుంది అనే మాట అక్షర సత్యం. ఎందుకంటే నేటి యువత ఈ చీప్ లిక్కర్‌కు ఎక్కువగా బానిసలై దాసోహమై అటు తమ ఆరోగ్యాన్ని గుల్ల చేసుకోవడంతో పాటు,ఇటు ఆర్థికంగా కూడా చితికిపోతుండటం ఈ ప్రజాస్వామ్యానికి సంబంధించి ఎంతైనా ఆందోళనకరమైన విషయం. అదే విధంగా 'మందు వేయరా చిందులు తొక్కరా' అన్న తరహాలో ముఖ్యంగా సామాన్య, దిగువ తరగతి ప్రజానీకం ఈ చీప్ లిక్కర్ మత్తుకు ఎక్కువగా బలిఅవుతూ తమ కుటుంబ సభ్యులను సైతం ఆర్థికంగా దివాలాఎత్తి రోడ్డునపడే పరిస్థితిని కల్పిస్తుండటం అత్యంత శోచనీయమైన,హేయమైన విషయం. ఇక మన రాష్ట్రప్రభుత్వం వారు తమ ప్రభుత్వాన్ని నడపడానికి ఈ చీప్ లిక్కర్ షాపుల ఏర్పాటుకు ఎడాపేడా గ్రీన్ సిగ్నల్ ఇస్తుండటంతో ఇక చీప్ లిక్కర్ రాష్ట్ర వ్యాప్తంగా కూడా ఎక్కడ చూసిన ఏరులై పారుతుండటం, అందుకు మద్యం ప్రియులు సైతం తమ వంతుగా సహకరిస్తుండటంతో ఇక రాష్ట్ర ప్రభుత్వం వారికి ఎదురులేకుండా పోయింది. తద్వారా వారి పరిస్థితి ఆడింది ఆట పాడిందిగా మారిపోయింది. ఇంకా చెప్పుకుంటూపోతే తెలిసో తెలియకో లేదా చెడు స్నేహల మూలనో నేటి యువత ఒక్కసారి ఈ చీప్ లిక్కర్‌కు పొరపాటున బానిసలు అయ్యారో ఇక వారి జీవితాలు కుక్కలు చింపిన విస్తరే. ఇక వీరి అగమ్యగొచర పరిస్థితి ఎలా ఉంటుంది అంటే చీప్ లిక్కర్‌కు బానిసలు అయిన పుణ్యమా అని వీరికి అటు బయటి సమాజంలోని ప్రజలతో, ఇటు తమ కుటుంబసభ్యులతో నిత్యం చివాట్లు, అవహేళనలు తప్పవు కాక తప్పవు.ఇక వీరిరువురి దృష్టిలో వీరు ముందుకు బానిసైన చవట దద్దమ్మలుగా మిగిలిపోవాల్సిందే.అంతేకాదు వీరు చీప్ లిక్కర్‌ను పీకలదాకా సేవించి ఇటు తమ ఇంటికుటుంబ సభ్యులతో వాగ్వివాదానికి దిగడం,అటు తమ ప్రాంతవాసులతో కూడా చీటికిమాటికీ అరుపులు,కేకలతో గోడవలకుదిగుతూ వారికి కంటిమీద కునుకు లేకుండా చేయడం ఈ మందు బాబులకు నిత్యకృత్యమైన వ్యవహారంగా జరుగుతూ ఉంటుంది.ఏదిఏమైనా ఈ చీప్ లిక్కర్‌వ్యసనం మూలాన ఇటు మందు బాబులు చాలాతీవ్రస్థాయిలో ఆర్థికంగా నష్టపోవడం,అటు ఈ సమాజంలోతమ కుటుంబ సభ్యుల పరువు ప్రతిష్టలను బజారుకు ఈడ్చడం, ఒక సహజ ప్రక్రియ. నేటి యువత తల్లిదండ్రులు ఎల్లవేళలా నిత్యం అప్రమత్తంగా వ్యవహరిస్తూ ఎలాంటి పరిస్థితుల్లో ఈ చీప్ లిక్కర్ వ్యసనానికి బానిసలు కాకుండా చూడాల్సిన బాధ్యత వారి భుజస్కందాలపై ఉంది. ●

# రోడ్డు భద్రత దేశ అభివృద్ధికి పెను సవాలు

డి జె మోహన రావు

ఒక దేశ సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక అభివృద్ధిలో రవాణా వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుంది. సువిశాలమైన మనదేశంలో రవాణా జాతీయ, రాష్ట్ర, గ్రామీణ రహదారుల గుండా జరుగుతుంది. మన దేశంలో అన్ని రహదారులు కలిపి సుమారు 63.31 లక్షల కిలోమీటర్ల పొడవుతో ఉన్నాయి. ఇది ప్రపంచంలోనే రెండవ అతి పెద్ద రోడ్డు వ్యవస్థగా గుర్తింపు పొందింది. మొత్తం సరుకు రవాణాలో 71శాతం, ప్రయాణీకుల రవాణాలో 85శాతం రోడ్డుమార్గం ద్వారానే జరుగుతున్నాయి. జాతీయ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో నివేదిక ప్రకారం,2023సంవత్సరంలో దేశంలో4,64,029 రోడ్డు ప్రమాదాలు నమోదయ్యాయి. 2022లో జరిగిన 4,61,312 ప్రమాదాలతో పోలిస్తే ఈ సంఖ్య పెరిగింది. ఈ ప్రమాదాలలో 1,73,826 మంది ప్రాణాలు కోల్పోగా, 4,47,969 మంది గాయాల పాలయ్యారు. మరణాల సంఖ్య కూడా 2022 (1,71,100) తో పోలిస్తే 1.6 శాతం పెరిగింది. రోడ్డు ప్రమాదాల్లో అత్యధిక మరణాలు జాతీయ రహదారుల్లో 34.6 శాతం(60,127) నమోదయ్యాయి. ఆ తర్వాత రాష్ట్రరహదారుల్లో 23.4 శాతం(40,611 మరణాలు) సంభవించాయి.ఎక్స్‌ప్రెస్‌వేలపై మొత్తం 3,630 రోడ్డు ప్రమాదాలు నమోదవ్వగా 2,762 మంది గాయపడ్డారు. 2,372 మంది మరణించారు. మొత్తం రోడ్డు ప్రమాద మరణాలలో ద్విచక్ర వాహనాల వల్ల అత్యధికంగా 79,533 (45.8 శాతం )మరణాలు సంభవించాయి. ఆ తర్వాత పాదచారుల మరణాలు 27,586 (15.9శాతం), ఇతర వాహనాల వలన 24,776 (14.3శాతం) మరణాలు నమోదయ్యాయి. అత్యధిక ప్రమాదాలు సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 9గంటల మధ్య నమోదవుతున్నాయి. ఇది మొత్తం ప్రమాదాలలో 20.7శాతంగా ఉంది.2023లో జాతీయ రహదారులపై జరిగిన రోడ్డు ప్రమాదాల్లో అత్యధిక మరణాలు ఉత్తరప్రదేశ్‌లో 11.7 శాతం(7,041),ఆ తర్వాత తమిళనాడులో 10.4 శాతం(6,258), మహారాష్ట్రలో 8.5 శాతం (5,104),కర్ణాటకలో 7శాతం (4,230),మధ్యప్రదేశ్‌లో 7 శాతం (4,184 మరణాలు) నమోదయ్యాయి. సాధారణంగా, రోడ్డు ప్రమాదాల వల్ల మరణించే వారి కంటే గాయపడే వారి సంఖ్య ఎక్కువగా ఉంటుంది. కానీ అండమాన్ నికోబార్ దీవులు, జార్ఖండ్, పంజాబ్, బీహార్, ఉత్తరప్రదేశ్‌లలో మాత్రం గాయపడిన వారి కంటే రోడ్డు ప్రమాదాలవల్లే ఎక్కువ మరణాలు సంభవిస్తాయి.దేశంలో వాహనాల సంఖ్య పెరిగిపోతుండటంతో ప్రమాదాలు, మరణాలు పెరుగుతున్నాయి. ప్రమాదాలకు కారణాలలో అతివేగం మొదటిది. ఇది మొత్తం రోడ్డు ప్రమాద మరణాలలో 58.6 శాతం(1,01,841) ప్రాణాలను బలిగొంది. ప్రమా



దకరమైన లేదా అజాగ్రత్తతో కూడిన డ్రైవింగ్ లేదా ఓవర్‌టేకింగ్ కారణంగా 23.6 శాతం(41,035) మరణాలు సంభవించాయి. ఇవి కాకుండా, మద్యం లేదా మాదకద్రవ్యాలు సేవించి వాహనం నడపడం, రాంగ్‌రూట్ డ్రైవింగ్, మొబైల్ ఫోన్ వాడకం, సిగ్నల్ జంపింగ్ వంటివి కూడా ప్రాణాంతక కారణాలుగా ఉన్నాయి. మరోవైపు, వ్యక్తిగత నిర్లక్ష్యం వల్ల సంభవించే ప్రమాదాలకు ప్రధాన కారణాలలో హెల్మెట్ ధరించకపోవడం, సీటు బెల్టు పెట్టుకోక పోవడం, మైనర్లు డ్రైవింగ్ చేయడం వంటివి ఉన్నాయి. మౌలిక సదుపాయాల లోపాలు కూడా ప్రమాదాలకు ప్రధాన కారణాలు. నాణ్యత లేని రహదారి నిర్మాణం లేదా గుంతలు, గతుకులతోకూడిన రోడ్లు వీటిలో ముఖ్యమైనవి. ఇవి కాకుండా పాదచారుల నిర్లక్ష్యం, వాహనాలలో పరి మితికి మించి ప్రయాణికులను ఎక్కించడం, రోడ్డు నిర్మాణంలో లోపాలు, నిద్ర లేకుండా సుదీర్ఘంగా వాహనాలను నడపడం, కాలం చెల్లిన భద్రతా ప్రమాణాలు లేని వాహనాల్లో ప్రయాణం చేయడం వంటివి ఇతర లోపాలు. అలాగే, ట్రాఫిక్ చిహ్నాలపై అవగాహన లేకపోవడం, వయ స్సు మళ్లిన డ్రైవర్లు, నో పార్కింగ్ జోన్లలో వాహనాలు నిలపడం, స్పీడ్‌బ్రేకర్లపై తెలుపుచారలు గుర్తించకపోవ డం, మలుపుల దగ్గర సైన్‌బోర్డులు ఏర్పాటు చేయకపోవ డం వంటి నిర్వహణ లోపాలు కూడా ప్రమాదాలకు కారణ మవుతున్నాయి. రోడ్డు ప్రమాదాలు కేవలం ప్రాణనష్టాన్ని మాత్రమేకాక, దేశ ఆర్థికవ్యవస్థపై కూడా తీవ్ర ప్రభావం చూపుతాయి. కుటుంబ యజమాని మృత్యువాత పడితే, ఆ కుటుంబాలు తీవ్ర ఆర్థికఇబ్బందులను ఎదుర్కొంటాయి. నైపుణ్యంగలవారు చనిపోతే, వారి సేవలు లభించక దేశ స్థూల జాతీయోత్పత్తిపై ప్రభావం పడుతుంది. సరుకులతో వెళ్తున్నవాహనాలు ప్రమాదానికి గురైతే, యాజమానులు ఆర్థికంగా నష్టపోతారు. వాహనాలు ధ్వంసమై ఉపయోగం కోల్పోతాయి. బీమా సంస్థలకు కూడా భారీగా నష్టం వాటిల్లుతుంది. ప్రమాదాలను నియంత్రించడానికి వ్యక్తులు, అధికారులు, ప్రభుత్వాలు సమన్వయంతో కృషిచేయాలి. వ్యక్తిగతంగా,వాహనదారులు అతివేగంగా వాహనాలునడపరాదు. బ్లూటూత్ మొబైల్ ఫోన్‌వాడుతూ డ్రైవింగ్ చేయరాదు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్,కార్లలో ప్రయాణించేవారు సీటు బెల్టుధరించాలి. ఒకే విడతలో ఎక్కువ గంటలు ట్రక్కులు నడపకుండా,తగిన విశ్రాంతి తీసుకోవాలి. జన సమూహం ఎక్కువగా ఉన్నచోట, పాఠశాలల వద్ద నిదానంగా వెళ్లాలి. ఎన్‌ఫోర్స్‌మెంట్ పరంగా చూస్తే రహదారుల వెంబడి మరిన్ని స్పీడ్ గన్స్ ఏర్పాటు చేసి, డ్రంక్ అండ్‌డ్రైవ్ తనిఖీలను ముమ్మరం చేయాలి.మౌలిక సదుపాయాలలోభాగంగా స్పీడ్‌బ్రేకర్స్ మీద రేడియం రంగు (తెలుపు చారలు)వేయాలి. అలాగే మలుపుల దగ్గర, ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉన్నప్రదేశాల్లో సైన్ బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటుచేయాలి. అంతేకాకుండా మైనర్లకువాహనాలు ఇవ్వరాదని తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి. మైనర్లు పట్టుబడితే వారిపైనే కాకుండా,ఆ బండి యాజమానులపైనా జరిమానా, లైసెన్సురద్దు వంటి కఠిన చర్యలు తీసుకోవాలి. లైసెన్స్ విధానాన్ని కఠినతరం చేయాలి. లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపేవారిపై జరిమానాతో పాటుగా,5 సంవత్సరాల వరకు కొత్తగా లైసెన్సులు జారీ చేయకూడదు. ఈ చర్యలు కేవలంఅధికారులు,ప్రభుత్వాలు మాత్రమేచేపట్టలేవు. రోడ్డు భద్రత అనేది ప్రతి పౌరుడి బాధ్యత. ●

## రష్యాపై ఆంక్షల ఎఫెక్ట్..
# భారీగా పెరిగిన సూపర్ ట్యాంకర్ల ఛార్జీలు



**మాస్కో, అక్టోబరు 24:** రష్యా ప్రధాన చమురు సంస్థలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. దీంతో ముడిచమురు కొనుగోలుదారులు ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టారు. ఈ క్రమంలో చమురు రవాణా చేసే సూపర్ ట్యాంకర్ల ఛార్జీలు అమాంతం పెరగడం గమనార్హం. మధ్య ప్రాచ్యం-చైనా మార్గంలో ఈ ట్యాంకర్ల ఛార్జీలు ఒక్కరోజే 16 శాతం పెరిగినట్లు తెలుస్తోంది. పుతిన్ అనుచితంగా చేస్తున్న యుద్ధానికి ప్రతిగా రష్యాలోని అతిపెద్ద చమురు కంపెనీలు రాస్‌నెఫ్ట్, లుకాయిల్‌లపై ఆంక్షలను విధిస్తున్నట్లు అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ బుధవారం ప్రకటించారు. దీంతో ఈ సంస్థల నుంచి ప్రధానంగా చమురు కొనుగోళ్లు జరుపుతోన్న భారత, చైనీస్ రిఫైనరీలు అప్రమత్తమయ్యాయి. రష్యా చమురు కొనుగోళ్లు తగ్గించుకోవాలని ఈ కంపెనీలు నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో డిమాండ్‌కు అనుగుణంగా చమురు దిగుమతి కోసం మధ్యప్రాచ్యం వైపు చూస్తున్నట్లు సమాచారం. ఈ పరిణామాలతో మధ్యప్రాచ్యం-చైనా మార్గంలో త్వరలో ముగియనున్న ఫ్రీట్ అగ్రిమెంట్లకు సంబంధించి సూపర్ ట్యాంకర్ల ఛార్జీలు గురువారం 16 శాతం పెరిగినట్లు బాల్టిక్ ఎక్స్ఛేంజీ డేటా వెల్లడించింది. ట్యాంకర్ల ఛార్జీలు ఈ స్థాయిలోకి రావడం 2023 తర్వాత మళ్లీ ఇప్పుడే కావడం గమనార్హం. డిసెంబరు కాంట్రాక్టులకు సంబంధించిన ఛార్జీలు కూడా దాదాపు 13 శాతం పెరిగినట్లు తెలుస్తోంది. రష్యా కంపెనీలు, వాటికి అనుబంధంగా పనిచేసే డజన్ల కొద్దీ కంపెనీలపైనా ఆంక్షలు అమలవుతాయని అమెరికా స్పష్టం చేసింది. అటు ఇయు కూడా ఆర్థిక ఆంక్షలు విధించింది. ఇవన్నీ నవంబరు 21వ తేదీ నుంచి అమలులోకి వచ్చే అవకాశముంది. అంతర్జాతీయ ఇంధన ఏజెన్సీ డేటా ప్రకారం.. రష్యా ఆగస్టులో ప్రతి రోజు 7.3 మిలియన్ బ్యారెళ్ల ఇంధనాన్ని ఎగుమతి చేసింది. ప్రపంచ ముడిచమురు, రిఫైన్డ్ ఇంధన వినియోగంలో ఇది దాదాపు 7 శాతానికి సమానం కావడం గమనార్హం.



# ఎన్డీయె రికార్డు బ్రేక్ విజయం పక్కా

- ఆర్‌జెడి పాలనలో శాంతిభద్రతలు కరవు - ఆ కూటమి ముఖ్యనేతలంతా బెయిల్‌పై వచ్చిన వ్యక్తులే - త్వరలోనే మావోయిజం నుంచి భారత్‌కు విముక్తి - యువతకు కొత్త ఉపాధి అవకాశాలు సృష్టించాం - బీహార్ ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మోడీ - సమస్తిపూర్‌లో కర్పూరీ ఠాకూర్‌కు ప్రధాని నివాళి

**పాట్నా, అక్టోబరు 24:** ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ నాయకత్వంలో ఎన్‌డిఏ కూటమి విజయం బీహార్‌లో అన్ని ఎన్నికల రికార్డ్‌ను బ్రేక్ చేస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ధీమా వ్యక్తం చేశారు. అదే సమయంలో ప్రతిపక్ష ఇండియా కూటమికి బెయిల్ పై బయటకు వచ్చిన వ్యక్తులు నాయకత్వం వహిస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగ పుస్తకాన్ని చేతుల్లో పట్టుకొని తిరుగుతున్న నేతలే దేశ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన మండిపడ్డారు. విపక్ష ఆర్‌జెడిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. గతంలో ఆర్‌జెడి పాలనలో శాంతి భద్రతలు అదుపుతప్పాయని, దోపిడీ, కిడ్నాప్, హత్యలు వంటివి విపరీతంగా జరిగాయని విమర్శించారు. ఇది రాష్ట్రంలోని తరాలను నాశనం చేసిందని వ్యాఖ్యానించారు. ఆర్‌జెడి, కాంగ్రెస్ పార్టీలు తమ కుటుంబాల రాజకీయ భవిష్యత్తు గురించి మాత్రమే ఆలోచిస్తాయని అన్నారు. వేల కోట్ల స్కామ్‌లు చేసి బెయిల్‌పై బయట తిరుగుతున్న ఆర్‌జెడి, కాంగ్రెస్ నేతలు కూడా భారతరత్న కర్పూరీ ఠాకూర్ లాంటి మహనీయుడి బిరుదును పొందాలని తాపత్రయ పడుతున్నారని మోడీ విమర్శించారు. శుక్రవారం బీహార్‌లోని సమస్తీపూర్‌లోని జరిగిన ఎన్‌డీఏ కూటమి ప్రచార ర్యాలీలో ప్రధాని మోడీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా బహిరంగ సభకు హాజరైన ప్రజలను వారివారి ఫోన్లలోని టార్చ్ లైట్లను ఆన్ చేయమని ప్రధానమంత్రి కోరారు. దీంతో అందరూ ఫోన్లలోని టార్చ్ లైట్లను ఆన్ చేసి చూపించారు. ప్రజలందరి చేతుల్లోకి ఆధునిక గాడ్జెట్లు వచ్చినందున, ఇక లాంతర్లు అక్కర్లేదని మోడీ వ్యాఖ్యానించారు. తద్వారా ఆర్‌జెడి పార్టీ లాంతరు గుర్తుపై సెటైర్స్ వేశారు. '2005 అక్టోబరులో జంగిల్ రాజ్ నుంచి బీహార్‌కు విముక్తి లభించింది. నితీశ్ కుమార్ సారథ్యంలో రాష్ట్రంలో ఎన్‌డిఏ సర్కారు ఏర్పాటైంది. ఆ సమయానికి కేంద్రంలో కాంగ్రెస్- ఆర్‌జెడి కూటమి పాలన ఉండేది. నాటి కేంద్ర ప్రభుత్వం నితీశ్ కుమార్ మార్గంలో చాలా అడ్డంకులను క్రియేట్ చేసింది. అయినప్పటికీ బలమైన సంకల్పంతో నితీశ్ ముందుకు సాగారు. బీహారీలకు సుపరిపాలన అందించారు. నితీశ్ కుమార్‌కు అనుకూలంగా ఓట్లు వేశారనే అక్కసుతో, నాటి కేంద్ర సర్కారులో ఉన్న ఆర్‌జెడి పార్టీ బీహారీలపై ప్రతీకారాన్ని తీర్చుకుంది" అని ప్రధాని మోడీ మండిపడ్డారు. అలాగే వారి పాలనలో నక్సలిజం, ఉగ్రవాదం కూడా పెరిగిపోయిందని ఆరోపించారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత నక్సలిజాన్ని విచ్ఛిన్నం చేశామని, త్వరలో దేశం మొత్తం మవోయిస్టు, ఉగ్రవాదం నుంచి విముక్తి పొందుతుందని హామీ ఇచ్చారు. 2014లో తాము అధికారంలోకి వచ్చాక మావోయిజం వెన్ను విరిచాం. త్వరలోనే మావోయిజం నుంచి భారత్‌కు విముక్తి లభిస్తుంది. ఇది మోడీ ఇస్తున్న గ్యారంటీ అని ప్రధాని మోడీ వ్యాఖ్యానించారు. "పేదలు, దళితులు, మహా దళితులు, బిసిలు, ఇబిసిలకు మేం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం. జనరల్ కేటగిరీలోని పేదలకూ 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలనే కీలకమైన నిర్ణయాన్ని మా ప్రభుత్వమే తీసుకుంది. మరో పదేళ్ల పాటు ఎస్‌సి, ఎస్‌టి రిజర్వేషన్లను పొడిగించింది కూడా మా ప్రభుత్వమే. పేదల కోసం దేశంలో మేం కొత్త ఉపాధి అవకాశాలను క్రియేట్ చేశాం" అని ప్రధాని మోడీ వివరించారు. ఇండియా కూటమితో పొత్తు పెట్టుకోవడం తాను చేసిన అతి పెద్ద పొరపాటని, ఆలస్యంగా ఆ తప్పును గ్రహించానని బీహార్ సిఎం నితీశ్ కుమార్ అన్నారు. సమస్తిపూర్ ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోడీతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నితీశ్ ఆర్‌జెడిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆర్‌జెడి ప్రభుత్వం తమ హయాంలో ముఖ్యంగా లాలూ, రబ్రీదేవి పాలనలో బీహార్ ప్రజల అభివృద్ధి కోసం ఏమీ చేయలేదని విమర్శించారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అందిస్తున్న ఉదార సహాయంతో బీహార్ పురోగతి సాధిస్తోందని నితీశ్ ఉద్ఘాటించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఎన్‌డిఏకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# పాకిస్థాన్‌పై తాలిబన్ల వాటర్‌వార్!

## కాబూల్ నదిపై భారీ డ్యామ్ నిర్మాణానికి ప్రణాళికలు



**కాబూల్, అక్టోబరు 24:** భారత్‌తో జల వివాదాలతో ఇప్పటికే సతమతమవుతున్న పొరుగు దేశం పాకిస్థాన్‌కు తాలిబన్ల పాలనలోని ఆఫ్ఘనిస్థాన్ గట్టి షాక్ ఇచ్చింది. పాకిస్థాన్‌కు ప్రవహించే కీలకమైన కునార్ నదిపై భారీ డ్యామ్‌ను నిర్మించి, నీటి ప్రవాహాన్ని నియంత్రించాలని నిర్ణయించింది. ఈ మేరకు డ్యామ్ నిర్మాణ పనులను వీలైనంత వేగంగా ప్రారంభించాలని తాలిబన్ సుప్రీం లీడర్ మోల్వీ హిబతుల్లా అఖుంద్జాదా జల, ఇంధన మంత్రిత్వ శాఖను ఆదేశించారు. ఇరు దేశాల మధ్య ఇటీవలే జరిగిన భీకర సరిహద్దు ఘర్షణల్లో వందలాది మంది మరణించిన కొన్ని వారాలకే అఫ్గానిస్థాన్ ఈ సంచలన నిర్ణయం తీసుకోవడం గమనార్హం. ఆఫ్ఘన్ జల, ఇంధన మంత్రిత్వ శాఖ ఈ ప్రాజెక్టును ధ్రువీకరించింది. విదేశీ సంస్థల కోసం ఎదురుచూడకుండా, దేశీయ కంపెనీలతోనే ఒప్పందాలు కుదుర్చుకోవాలని సుప్రీం లీడర్ స్పష్టమైన ఆదేశాలిచ్చినట్లు సమాచార శాఖ ఉప మంత్రి ముహాజెర్ ఫరాహీ ఎక్స్ వేదికగా తెలిపారు. భారత్ తర్వాత, ఇప్పుడు పాకిస్థాన్‌కు నీటి సరఫరాను పరిమితం చేసే వంతు ఆఫ్ఘనిస్థాన్‌కు వచ్చినట్లుందని లండన్‌కు చెందిన ఆఫ్ఘన్ జర్నలిస్ట్ సామి యూసఫ్‌జాయ్ వ్యాఖ్యానించారు. ఆఫ్ఘనిస్థాన్‌లోని హిందూకుష్ పర్వతాల్లో పుట్టే 480 కిలోమీటర్ల పొడవైన కునార్ నది, పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోకి ప్రవేశించి కాబూల్ నదిలో కలుస్తుంది. పాకిస్థాన్‌లో దీనిని చిత్రాల్ నది అని పిలుస్తారు. కాబూల్ నది ఆఫ్ఘన్‌పాక్ మధ్య ప్రవహించే అతిపెద్ద నది. ఇది చివరకు అటోక్ వద్ద సింధు నదిలో కలుస్తుంది. కునార్ నదిపై డ్యామ్ నిర్మిస్తే, దాని ప్రభావం కాబూల్ నదిపై, ఆ తర్వాత సింధు నదిపై పడుతుంది. దీంతో పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వాతో పాటు పంజాబ్ ప్రావిన్స్‌లో కూడా సాగునీరు, తాగునీటి అవసరాలకు తీవ్ర సంక్షోభం తలెత్తే ప్రమాదం ఉంది. భారత్‌తో స్నేహం.. పాక్‌తో కయ్యం2021లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తాలిబన్లు "జల సార్వభౌమత్వం"పై ప్రత్యేక దృష్టి సారించారు. ఇంధన ఉత్పత్తి, సాగునీటి కోసం పొరుగు దేశాలపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడమే లక్ష్యంగా డ్యామ్‌ల నిర్మాణాన్ని వేగవంతం చేశారు. మరోవైపు, ఆఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్ మధ్య నీటి పంపకాలపై ఎలాంటి అధికారిక ఒప్పందం లేదు. ఆఫ్ఘన్ ఏకపక్ష నిర్ణయాలు ప్రాంతీయంగా తీవ్ర నీటి సంక్షోభానికి దారితీయవచ్చని పాకిస్థాన్ గతంలోనే ఆందోళన వ్యక్తం చేసింది. వారం రోజుల క్రితమే ఆఫ్ఘన్ విదేశాంగ మంత్రి మోల్వీ ఆమిర్ ఖాన్ ముత్తాఖీ భారత్‌లో పర్యటించి, విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య జలవిద్యుత్ ప్రాజెక్టులు, డ్యామ్‌ల నిర్మాణంపై సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని నిర్ణయించారు.




# తమిళనాడులోనూ 'సర్' నిర్వహిస్తాం!

## వారంలో ప్రారంభిస్తామని హైకోర్టుకు నివేదన

**చెన్నై, అక్టోబరు 24:** బీహార్‌లో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ రాజకీయంగా తీవ్ర దుమారం రేగిన విషయం తెలిసిందే. దీనిపై ప్రతిపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. 'సర్'కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాయి. ఎస్ఐఆర్ పేరుతో బీహార్‌లో పెద్ద ఎత్తున ఎన్నికల రిగ్గింగ్ జరుగుతోందని ఆరోపించాయి. అయితే, ప్రతిపక్షాల ఆరోపణలను ఈసీ ఖండించింది. అక్రమ వలసదారులను తొలగించడంతో పాటు ఓటరు జాబితాల సమగ్రతను కాపాడడమే సర్ లక్ష్యమని ఈసీ పేర్కొంటున్నది.

# మైనార్టీ తీరిన తర్వాత ఆస్తి విక్రయాలు తిరస్కరించే హక్కులుంటాయ్!

## సుప్రీం కోర్టు సంచలన తీర్పు



**న్యూఢిల్లీ, అక్టోబరు 24:** భారత దేశంలో ఆస్తి హక్కులకు సంబంధించి సుప్రీంకోర్టు ఒక సంచలనాత్మక తీర్పును వెలువరించింది. మైనర్లుగా ఉన్నప్పుడు వారి పేరు మీద ఉన్న ఆస్తులను తల్లిదండ్రులు లేదా సంరక్షకులు అమ్మినా లేదా ఎవరి పేరుమీదకైనా బదిలీ చేసినా ఆ మైనర్లు తమకు 18 ఏళ్లు నిండిన తర్వాత ఆ లావాదేవీలను ఎటువంటి ముందస్తు దావా లేకుండానే కోర్టులో సవాలు చేయవచ్చని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తమకు తెలియకుండా జరిగిన ఆస్తి లావాదేవీల విషయంలో మేజర్లుగా మారిన మైనర్లు ఆ ఆస్తులపై స్పష్టమైన చర్యలు తీసుకోవచ్చని సుప్రీం కోర్టు పేర్కొంది. వారు గతంలో జరిగిన లావాదేవీలను రద్దు కూడా చేయవచ్చని చెప్పింది. లేదా తిరిగి తమ పేరు మీదకు బదిలీ చేయించుకోవచ్చు అని తీర్పులో వివరించింది. ఈ మేరకు కర్ణాటకకు చెందిన కేఎస్ శివప్ప వర్సెస్ కే నీలమ్మ కేసులో విచారణ జరిపిన జస్టిస్ మిత్తల్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ కీలకమైన తీర్పును వెలువరించింది. కర్ణాటకలోని శామనూరు గ్రామానికి చెందిన రుద్రప్ప 1971లో తన ముగ్గురు మైనర్ కుమారులు అయిన మహా రుద్రప్ప, బసవరాజ్, మంగేశప్ప పేర్లమీద కొంత ఆస్తి (ప్లాట్‌లు) కొనుగోలు చేశారు. అయితే కోర్టు అనుమతి లేకుండానే రుద్రప్ప తన మైనర్ కుమారుల పేరు మీద ఉన్న ఆ ప్లాట్‌లను ఇతరులకు విక్రయించారు. అయితే రుద్రప్ప కుమారులు పెద్దవారైన తర్వాత (18 ఏళ్లు దాటాకా) వారు ఆ ప్లాట్‌లను శివప్పకు విక్రయించారు. అంతకుముందే తండ్రి రుద్రప్ప వద్ద ఆ ప్లాట్‌లను కొనుగోలు చేసిన వ్యక్తులు ఆ ఆస్తి తమకే చెందుతుందని పేర్కొనడంతో వివాదం మొదలైంది. ఈ వివాదం కింది కోర్టుల్లో నడిచినప్పుడు తండ్రి జరిపిన పాత విక్రయాలను రద్దు చేయడానికి కుమారులు ముందుగా కోర్టులో దావా వేయాలని తీర్పు ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే ఈ కేసు సుప్రీం కోర్టు ముందుకు వచ్చింది. విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం క్రింది కోర్టుల తీర్పుకు విరుద్ధంగా తీర్పు ఇచ్చింది. ఈ కేసులో రుద్రప్ప కుమారులు ప్రత్యేకంగా దావా వేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. మైనర్లుగా ఉన్నప్పుడు వారి సంరక్షకులు జరిపిన అమ్మకాన్ని వారు మేజర్లుగా మారిన తరువాత నేరుగా తిరస్కరించవచ్చని పేర్కొంది.

# మోహన్‌లాల్‌కు కేరళ హైకోర్టు షాక్!



**తిరువనంతపురం, అక్టోబరు 24:** మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్‌కు, కేరళ ప్రభుత్వానికి హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆయన వద్ద ఉన్న ఏనుగు దంతాల సేకరణను చట్టబద్ధం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను శుక్రవారం కేరళ హైకోర్టు కొట్టివేసింది. దీంతో పాటు మోహన్‌లాల్‌కు జారీ చేసిన లైసెన్స్‌ను కూడా న్యాయస్థానం రద్దు చేసింది. చట్టపరమైన నిబంధనలను అనుసరించి ఈ వ్యవహారంపై కొత్తగా నోటిఫికేషన్ జారీ చేయాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. 2015లో ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల్లో విధానపరమైన లోపాలు ఉన్నాయని, దానిని అధికారిక గెజిట్‌లో ప్రచురించలేదని, అందువల్ల అది చెల్లదని కోర్టు స్పష్టం చేసింది. వన్యప్రాణుల సంరక్షణ చట్టాలకు సంబంధించిన విషయాల్లో ప్రభుత్వాలు నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని వ్యాఖ్యానించింది. కాగా, ఈ తీర్పుపై మోహన్‌లాల్ తరఫు న్యాయవాది స్పందిస్తూ, ఇది కేవలం "సాంకేతిక సమస్య" మాత్రమేనని పేర్కొన్నారు. 2011 డిసెంబర్ 21న కొచ్చిలోని తేవరలో ఉన్న మోహన్‌లాల్ నివాసంలో ఆదాయపు పన్ను శాఖ అధికారులు సోదాలు నిర్వహించారు. ఆ సమయంలో ఆయన ఇంట్లో రెండు జతల ఏనుగు దంతాలను కనుగొన్నారు. దీంతో చట్టవిరుద్ధంగా ఏనుగు దంతాలను కలిగి ఉన్నారన్న ఆరోపణలపై అటవీ శాఖ ఆయనపై కేసు నమోదు చేసింది.

# 112 ఔషధ నమూనాల్లో నాణ్యత లేమి

## సిడిఎస్‌సిఒ విశ్లేషణలో వెల్లడి




**న్యూఢిల్లీ, అక్టోబరు 24:** దేశంలో ఔషధాల నాణ్యత, భద్రతపై సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ ( సీడీఎస్‌సీఒ ) చేపట్టిన నెలవారీ సమీక్షలో తీవ్రమైన లోపాలు బయటికి రావడం తీవ్ర ఆందోళనలు రేకెత్తించింది. సెప్టెంబర్ నెలకు సంబంధించిన నాణ్యతా సమీక్షలో దేశంలోని 112 ఔషధ నమూనాలు నాణ్యత ప్రమాణాలకు సరిపోవని తేలగా ఒక దగ్గు సిరప్ నమూనాను ఏకంగా నకిలీది అని గుర్తించడం కలకలం రేపుతోంది. ఇక ఈ జాబితాలో నిత్యం చిన్న చిన్న వాటికి మనం వేసుకునే సాధారణ మందులు కూడా ఉండటంతో జనం తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన నోట్ ప్రకారం మొత్తం 112 నమూనాల్లో 52 నమూనాలను కేంద్ర ఔషధ ప్రయోగశాలలు.. మిగిలిన 60 నమూనాలను రాష్ట్ర ఔషధ పరీక్షా ప్రయోగశాలలు గుర్తించాయని తెలుస్తోంది. ఈ జాబితాలో పారాసిటమాల్, పెంటాప్రజోల్, మల్టీవిటమిన్ సప్లిమెంట్లు వంటి అనేక రకాల మందులు ఉండటం గమనార్హం. మరోవైపు ఇటీవల మధ్యప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో చిన్నారుల దగ్గు సిరప్‌ల కారణంగా చాలా మంది అమాయక చిన్నారులు ప్రాణాలు కోల్పోయిన వేళ తాజాగా ఛత్తీసగఢ్‌లోని రాష్ట్ర ఔషధ పరీక్షా ప్రయోగశాల బెస్ట్ కాఫ్ అనే దగ్గు సిరప్ నమూనాను నకిలీగా సీడీఎస్‌సీఒ గుర్తించింది. ఈఫార్మసీ ప్లాట్‌ఫామ్‌లలో ఈ బెస్ట్ కాఫ్ సిరప్‌ను బెస్టోకెమ్ ఫార్ములేషన్స్ ఇండియా లిమిటెడ్ అనే కంపెనీ తయారు చేసిన ఫెనిలెఫ్రిన్, క్లోర్‌ఫెనిరమైన్ మాలియేట్, డెక్స్ట్రోమెథార్ఫాన్ హైడ్రోబ్రోమైడ్‌ల ఫార్ములేషన్‌గా పేర్కొన్నారు. లేబుల్‌పై ఉన్న దాని ప్రకారం ఈ సిరప్ అసలు తయారీదారు మాత్రం తాము ఆ బ్యాచ్‌ను తయారు చేయలేదని తేల్చి చెప్పడంతో అది నకిలీదని తేలింది. కల్తీ దగ్గుమందుతో ఇప్పటికే పిల్లల మృతి ప్రస్తుతం ఈ నకిలీ మెడిసిన్‌పై దర్యాప్తు జరుగుతున్నప్పటికీ డ్రగ్స్ అండ్ కాస్మొటిక్ చట్టం 1940 ప్రకారం ఒక ఔషధం మరొక ఔషధం పేరుతో తయారు చేయబడి ప్రజలను మోసగించే విధంగా ఉంటే అది నకిలీగా పరిగణిస్తారు. అయితే ఇటీవల మధ్యప్రదేశ్‌లో కోల్డ్‌రిఫ్ అనే దగ్గు సిరప్ కారణంగా 24 మంది పిల్లలు మరణించగా దానికి పక్కనే ఉన్న ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో ఈ నకిలీ సిరప్ వెలుగు చూడటం సంచలనంగా మారింది. ఇక ఈ కోల్డ్‌రిఫ్ సిరప్‌లో ఔషధ ప్రమాణాల ప్రకారం 0.1 శాతం మాత్రమే ఉండాల్సిన డైథైలీన్ గ్లైకాల్ అనే విషపూరిత ద్రావకం ఏకంగా 48.6 శాతం ఉన్నట్లు కనుగొన్నారు. ఇక ఈ నెలలోనే మరో రెండు దగ్గు సిరప్‌లైన రెస్పిఫ్రెష్ టీఆర్, రీలైఫ్‌లలో కూడా పరిమితికి మించి డైథైలీన్ గ్లైకాల్ ఉన్నట్లు గుర్తించారు. ఈ 3 బ్రాండ్‌ల విషయంలో సీడీఎస్‌సీఒ ఇచ్చిన అధికారిక సమాచారం మేరకు ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా గ్లోబల్ అలర్ట్ జారీ చేసింది.

## సంక్షిప్తంగా..

### భారత్ సరిహద్దు వద్ద చైనా వైమానిక రక్షణ స్థావరం!



**న్యూఢిల్లీ, అక్టోబర్ 24:** భారతదేశ సరిహద్దు దగ్గర కొత్త వైమానిక రక్షణ స్థావరాన్ని చైనా నిర్మిస్తున్నది. 2020లో ఇరుదేశాల సైనికుల మధ్య ఘర్షణ జరిగిన ప్రాంతానికి సుమారు 110 కిలోమీటర్ల దూరంలో ఈ నిర్మాణాలు ఉన్నాయి. శాటిలైట్ చిత్రాల ద్వారా ఈ విషయం నిర్ధారణ అయింది. టిబెట్‌లోని పాంగోంగ్ సరస్సు తూర్పు భాగం ఒడ్డున కొత్తగా వైమానిక రక్షణ స్థావరాన్ని చైనా నిర్మిస్తున్నది. కమాండ్ అండ్ కంట్రోల్ భవనాలు, బ్యారక్‌లు, రక్షణ వాహనాల కోసం షెడ్‌లు, మందుగుండు సామగ్రి నిల్వ ప్రాంతాలు, రాడార్ స్థావరాలతో ఇది కూడి ఉన్నది. కాగా, వైమానిక రక్షణలో భాగంగా ముడుచుకునే పై కప్పులతో బంకర్లను చైనా నిర్మిస్తున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చైనాకు చెందిన దీర్ఘశ్రేణి హెచ్‌క్యూ 9 సర్ఫేస్ టు ఎయిర్ క్షిపణి వంటి వ్యవస్థలను దాచడం, వాటికి రక్షణ కల్పించడం కోసం ఈ కాంక్రీట్ షెల్టర్లను చైనా నిర్మించినట్లు నిఘా అధికారులు భావిస్తున్నారు.

### 'ఉగ్రవాద నిరోధక చట్టాలను దుర్వినియోగం చేస్తున్న పాక్'



న్యూఢిల్లీ, అక్టోబర్ 24: ఉగ్రవాద నిరోధక చట్టాలను పాక్ దుర్వినియోగం చేస్తోందని మానవహక్కుల సంస్థ 'ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్' ఆందోళన వ్యక్తం చేసింది. ఈ చట్టాలను బలోచ్ ఉద్యమకారుల అణచివేతకు వాడుతోందని ఆరోపించింది. 1997 ఉగ్రవాద నిరోధక చట్టం కింద బలోచ్‌కు చెందిన 32 మందిని పాక్ తన వాచ్‌లిస్ట్‌లో చేర్చడాన్ని తప్పుబట్టింది. వారిలో ప్రత్యేక దేశం కోసం పోరాడే వారిని కూడా చేర్చిందని ఇది వారి హక్కులను పూర్తిగా కాలరాయడమే అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆమ్నెస్టీ దక్షిణాసియా రీజనల్ డైరెక్టర్ బాబూ రామ్ మాట్లాడుతూ ప్రత్యేక దేశం కోసం శాంతియుతంగా పోరాటం చేస్తున్న బలోచ్ ప్రజలను పాక్ ఉగ్రవాదులుగా చిత్రీకరిస్తోందన్నారు. దీనివల్ల వారి స్వేచ్ఛ, గోప్యత, ఉద్యమానికి సంబంధించిన ప్రాథమిక హక్కులు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు.

### భారత్‌పై స్విస్ వ్యాఖ్యలకు జైశంకర్ సీరియస్ కౌంటర్



**న్యూఢిల్లీ, అక్టోబరు 24:** మైనారిటీల రక్షణ, భావ ప్రకటన, మీడియా స్వేచ్ఛా హక్కులను కాపాడేందుకు భారత్ సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల కమిషన్ ఛైర్మన్‌గా ఉన్న స్విట్జర్లాండ్ వ్యాఖ్యానించింది. ఈ వ్యాఖ్యలపై భారత విదేశాంగ మంత్రి జైశంకర్ సీరియస్ కౌంటర్ ఇచ్చారు. ఐక్యరాజ్య సమితి నిర్ణయాలపై ఆయన తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. సమితి నిర్ణయాలు ప్రపంచ ప్రాధాన్యతలను ప్రతిబింబించలేవని స్పష్టం చేశారు. ఐక్యరాజ్యసమితి 80వ వార్షికోత్సవం సందర్భంగా పోస్టల్ స్టాంపు విడుదల చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, వివాదాల యుగంలో శాంతి అవశ్యమని జైశంకర్ అన్నారు. ప్రస్తుతం ప్రపంచం క్లిష్ట పరిస్థితుల్లోకి వెళుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి సమయంలో ఐక్యరాజ్య సమితిలో అంతా సరిగా లేదని అన్నారు.

### చెన్నైలో విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టిన ఏనుగు



**చెన్నై, అక్టోబర్ 24:** అటవీ ప్రాంతం నుంచి వచ్చిన ఏనుగు ఒకటి చెన్నైలోని కుప్పేయపాళయం సమీపంలోని రామన్ కుట్టైలో ఒక వ్యవసాయ భూమిలోకి ప్రవేశించింది. అక్కడ తోట వద్ద విద్యుత్ బోర్డు ఏర్పాటుచేసిన హై వోల్టేజ్ విద్యుత్ స్తంభాన్ని ఏనుగు ఢీకొట్టింది. అది కొందపడడంతో లైవ్ విద్యుత్ వైరు తెగి పడింది. వైరు తగలడంతో విద్యుదాఘాతంతో ఏనుగు మరణించింది. ఈ ఘటన తమిళనాడులోని కోయంబత్తూర్ జిల్లాలో జరిగింది. సమాచారం తెలుసుకున్న అటవీశాఖ సిబ్బంది, పశువైద్యులు అక్కడకు చేరుకుని చనిపోయిన ఏనుగుకు పోస్టుమార్టం నిర్వహించారు. విద్యుదాఘాతం వల్ల ఏనుగు చనిపోయినట్లు నిర్ధారించారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నారు.

# 'మూన్‌లైటింగ్'తో భారత సంతతి వ్యక్తి అరెస్టు!

**న్యూయార్కు, అక్టోబరు 24:** అమెరికాలో భారత సంతతికి చెందిన ఓ వ్యక్తి భారీ మోసానికి పాల్పడ్డాడన్న ఆరోపణలపై అరెస్టయ్యాడు. ఒకే సమయంలో రెండు పూర్తిస్థాయి ఉద్యోగాలు చేస్తూ (మూన్ లైటింగ్) ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేశాడన్న అభియోగాలపై పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ నేరం రుజువైతే అతనికి 15 ఏళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంది. న్యూయార్క్‌లోని సరటోగా కౌంటీలో నివసిస్తున్న 39 ఏళ్ల మేహుల్ గోస్వామిని స్థానిక షెరీఫ్ కార్యాలయం అరెస్ట్ చేసింది. అతను న్యూయార్క్ స్టేట్ ఆఫీస్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సర్వీసెస్‌లో రిమోట్ ఉద్యోగిగా పనిచేస్తూనే, మాల్టాలోని మరో సంస్థలో కూడా పూర్తిస్థాయి ఉద్యోగం చేస్తున్నట్లు దర్యాప్తులో తేలింది. ఈ విధంగా అతను ప్రభుత్వానికి 50,000 డాలర్లకు (సుమారు రూ. 44 లక్షలు) పైగా నష్టం కలిగించాడని అధికారులు ఆరోపిస్తున్నారు. అతనిపై సెకండ్ డిగ్రీ గ్రాండ్ లార్సెనీ కింద కేసు నమోదు చేశారు.

# టారిఫ్ యాడ్స్ ప్రభావం.. కెనడాతో వాణిజ్య చర్చలకు ట్రంప్ బ్రేక్


**వాషింగ్టన్, అక్టోబరు 24:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కెనడాతో నడుస్తోన్న వాణిజ్య చర్చలను నిలిపివేశారు. యుఎస్ టారిఫ్‌లను వ్యతిరేకిస్తూ ఆ దేశం ఇచ్చిన ప్రకటనలే అగ్రరాజ్య అధ్యక్షుడి ఆగ్రహానికి కారణమైంది. ఇది దారుణమైన ప్రవర్తన అని సోషల్ మీడియాలో ట్రంప్ పోస్టు పెట్టారు. 'అమెరికా జాతీయ భద్రత, ఆర్థిక వ్యవస్థకు సుంకాలు చాలా ముఖ్యం. వారి దారుణమైన ప్రవర్తన కారణంగా కెనడాతో అన్ని వాణిజ్య చర్చలు రద్దు చేసుకుంటున్నాం' అని తన పోస్ట్‌లో పేర్కొన్నారు. కెనడాలోని ఒంటారియో ప్రావిన్స్ ప్రీమియర్ డగ్‌ఫోర్డ్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ..'ఒంటారియో కొత్త ప్రకటన ప్రచారం ప్రారంభించింది. మాపై అమెరికా సుంకాలకు వ్యతిరేకంగా మా ప్రచారాన్ని కొనసాగిస్తాం. అందుబాటులో ఉన్న ప్రతీ సాధనాన్ని ఉపయోగిస్తాం. కలిసి పనిచేయడమే ఇరు వర్గాల శ్రేయస్సుకు మంచి మార్గం' అని రాసుకొచ్చారు. మరోవైపు, అమెరికాలో సుంకాలతో ముప్పు పొంచి ఉన్నందున ఆ దేశాన్ని దాటి మిగతా దేశాలతో ఎగుమతులు పెంచుకోవాలనుకుంటున్నట్లు కెనడా ప్రధాని మార్క్ కార్నీ వ్యాఖ్యానించారు. ఈ పరిణామాల నేపథ్యంలోనే ట్రంప్ మండిపడ్డారు. వాణిజ్య చర్చల నిలిపివేతపై ప్రకటన చేశారు. కెనడా నుంచి దిగుమతి చేసుకుంటున్న వస్తువులపై ట్రంప్ ప్రభుత్వం 35 శాతం టారిఫ్‌లు విధించిన సంగతి తెలిసిందే. అంతేగాకుండా రంగాలవారీగా సుంకాలను ప్రకటించారు. అమెరికా-మెక్సికో-కెనడా అగ్రిమెంట్ కింద కవర్ అయిన వస్తువులకు మాత్రం మినహాయింపు ఇచ్చారు. ఈ టారిఫ్‌ల ప్రకటన తర్వాత నుంచి అమెరికా-కెనడాల మధ్య మాటల యుద్ధం నడిచింది. రెండు దేశాల సంబంధాలు ఒత్తిడికి గురయ్యాయి. అయితే కొన్ని రోజుల క్రితం ట్రంప్‌తో కెనడా ప్రధాని మార్క్ కార్నీ భేటీ అయ్యారు.



## ఎపిలో వరల్డ్ క్లాస్ ఎడ్యుకేషన్ లక్ష్యంగా
# విప్లవాత్మక సంస్కరణలు

**విద్యార్థులను భవిష్యత్ నైపుణ్యాలకు సిద్ధం చేసేందుకు లీప్ విధానం: మంత్రి నారా లోకేష్**

విజయవాడ, అక్టోబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో 2029 నాటికి ప్రపంచస్థాయి విద్యా వ్యవస్థను తయారు చేయడమే లక్ష్యంగా పలు విప్లవాత్మక సంస్కరణలు చేపట్టామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఆస్ట్రేలియా ట్రేడ్ అండ్ ఇన్వెస్టిమెంట్ కమిషన్ ఆధ్వర్యాన మెల్‌బోర్న్‌లో నిర్వహించిన ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ రౌండ్ టేబుల్ సమావేశానికి మంత్రి లోకేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో స్టడీ మెల్‌బోర్న్, విక్టోరియన్ ఎడ్యుకేషన్, స్కిల్ ఇనిస్టిట్యూషన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... విద్యార్థుల్లో అభ్యసన ఫలితాలను మెరుగుపర్చడమే లక్ష్యంగా లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (లినితిశి) కార్యక్రమాన్ని ఈ ఏడాది నుంచే అమలు చేస్తున్నాం. మేం అమలు చేస్తున్న లీప్ కార్యక్రమం విద్యారంగంలో కొత్త తరానికి మార్గదర్శకత్వం వహిస్తోంది. అంతర్జాతీయస్థాయి ఉత్తమ బోధనా పద్ధతుల ద్వారా విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కృషిచేస్తున్నాం. 21వ శతాబ్దపు నైపుణ్యాలకు విద్యార్థులను సన్నద్ధం చేయడమే మా లక్ష్యం. సాంప్రదాయ విధానాలకు స్వస్తి చెబుతూ... ఆట ఆధారిత పాఠ్యాంశాలు, ఏఐ ఆధారిత పరిష్కారాలతో బోధనా శిక్షణ, ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ వంటి వినూత్న కార్యక్రమాలను లీప్ ప్రోగ్రామ్ లో అమలు చేస్తున్నాం. ఏఐ, ఇతర అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాల ద్వారా విద్యార్థులను టెక్నికల్, లీడర్ షిప్, రియల్ లైఫ్ నైపుణ్యాలతో సన్నద్ధం చేయడానికి ఫలితాల ఆధారిత విధానం అమలుకు శ్రీకారం చుట్టాం. వినిశ 2020 లక్ష్యాలకు అనుగుణంగా సవరించిన పాఠ్యాంశాలు, భవిష్యత్ నైపుణ్యాలు, డిజిటల్ ఎడ్యుకేషన్ ద్వారా సమగ్ర అభ్యాసం కొత్త విధానంలో అంతర్భాగంగా ఉన్నాయని చెప్పారు. అన్ని స్థాయిల్లో నైతిక విలువలకు పెద్దపీట వేస్తూ ప్రత్యేకంగా పాఠ్యాంశాలు ప్రవేశపెట్టామని మంత్రి లోకేష్ తెలిపారు. స్టడీ మెల్‌బోర్న్ ప్రతినిధులు మాట్లాడుతూ... ప్రతి ఏటా 170 దేశాల నుంచి 1.75 లక్షల మందికి పైగా అంతర్జాతీయ విద్యార్థులు విద్యాభ్యాసం కోసం విక్టోరియా వస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా చైనా, భారత్, వియత్నాం, నేపాల్ నుంచి పెద్దసంఖ్యలో విద్యార్థులు వస్తున్నట్లు చెప్పారు. వీరిద్వారా విక్టోరియా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు 12.6 బిలియన్ల ఆదాయం లభిస్తుందని అన్నారు. ఆస్ట్రేలియాలో పోస్ట్ స్టడీ పని అవకాశాలను కోరుకునే విద్యార్థులకు విక్టోరియా గమ్యస్థానంగా ఉందని తెలిపారు. ఆవిష్కరణ, పరిశోధన, సృజనాత్మకతలకు పెద్దపీట వేస్తూ... విక్టోరియాలో చదువుతో పాటు స్కాలర్ షిప్‌లు, పని అవకాశాలు వంటి ప్రోత్సాహకాలు అందిస్తున్నామని చెప్పారు. ఆస్ట్రేలియా అంతర్జాతీయ విద్యార్థులకు విక్టోరియా నెం.1 గమ్యస్థాంగా ఉంది. హైక్వాలిటీ ఎడ్యుకేషన్, కల్చరల్ డైవర్సిటీ, ఉత్సాహభరితమైన జీవనశైలి తమ ప్రత్యేకతలని తెలిపారు. వరల్డ్ మోస్ట్ లివబుల్ సిటీల్లో మెల్ బోర్న్ నెం.1 ర్యాంకు సాధించిందని స్టడీ మెల్‌బోర్న్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెల్‌బోర్న్ యూనివర్సిటీ, మోనాష్ యూనివర్సిటీ, స్విన్ బర్న్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ, ఆర్ఎంఐటీ యూనివర్సిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.


స్టడీ మెల్‌బోర్న్, విక్టోరియన్ ఎడ్యుకేషన్, స్కిల్ ఇనిస్టిట్యూషన్స్ ప్రతినిధులతో మంత్రి నారా లోకేష్

# జగన్‌వన్నీ ఫేక్ ప్రచారాలు

- శవ రాజకీయాలు చేయడంలో ఆయనే దిట్ట
- అదానీ డాటా సెంటర్ తెచ్చింది మేమే
- గూగుల్‌ను తన ఖాతాలోకి వేసుకోవాలని తాపత్రయం
- మంత్రి పయ్యావుల కేశవ్ ధ్వజం



అనంతపురం, అక్టోబరు 24 ప్రభాతవార్త బ్యూరో: రాష్ట్రంలో ఫేక్ ప్రచారాలు, శవాల మీద రాజకీయం చేయడంలో వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దిట్ట అని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ధ్వజమెత్తారు. గూగుల్ డేటా సెంటర్‌ను సీఎం చంద్రబాబునాయుడు ఏపికి తీసుకొస్తే ప్రపంచమే నివ్వెర పోతోందని, వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం అది కూడా తనఖాతాలోకి వేసుకునేందుకు యత్నించడం శోచనీయ మన్నారు. శుక్రవారం అనంతపురంలో తాగునీటి సలహా మండలి సమీక్ష సమావేశం ముగిసిన తర్వాత జిల్లా పరిషత్ ఆవరణంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. తెల్లవారు జామున జరిగిన కర్నూలు జిల్లాలో జరిగిన బస్సు ప్రమాదం బాధాకరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు విదేశీ పర్యటనలో ఉన్నప్పటికీ అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారని, దీనిని కూడా కొన్ని ఛానెళ్లు శవరాజకీయాలు చేయడం బాధాకరమని పయ్యావుల కేశవ్ అభిప్రాయ పడ్డారు. పక్కనున్న కర్ణాటక రాష్ట్రం బస్సుకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఉందని, బస్సు ప్రమాదం జరిగిన కూటమి ప్రభుత్వం అన్ని సహాయక చర్యలు చేపట్టామని ఆయన వివరించారు. పింక్ డైమండ్, నారా రక్త చరిత్ర, బాబాయ్ హత్య, మామిడి కాయల స్టోరీ ఇలా ఫేక్ రాజకీయాలు చేయడంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దిట్ట అని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో అదాని డేటా సెంటర్‌ను 2019 ఫిబ్రవరి 12వ తేదిన తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే రాష్ట్రంలో అంకురార్పణ జరిగిందని ఆయన వెల్లడించారు. అధాని డేటా సెంటర్ విస్తరణ చర్యలు టిడిపి ప్రభుత్వంలో మొదలైతే ఆ తర్వాత వైసిపి ప్రభుత్వం కూడా దాన్ని కొనసాగించిందని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం కూడా ఆ సెంటర్‌ను కొనసాగిస్తూ వస్తోందన్నారు. అదాని డేటా సెంటర్‌కు సంబంధించి తెలుగుదేశం ప్రభుత్వమే తీసుకొచ్చిందని ఇందుకు సంబంధించి మా వద్ద ఆధారాలు జీవోల రూపంలో ఉన్నాయని, ఆ జీవోలు కూడా అవసరమైతే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పంపిస్తామని ఆయన వెల్లడించారు. అదాని డేటా సెంటర్ వేరు, గూగుల్ డేటా సెంటర్ వేరని మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. అధాని డేటా సెంటర్ కొనసాగింపే గూగుల్ డేటా సెంటర్ అని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పడంలో అర్థం లేదన్నారు.

ఆంధ్రప్రదేశ్‌కు గూగుల్ డేటా సెంటర్‌ను 1000 మెగా వాట్లతో కూటమి ప్రభుత్వం తీసుకొస్తే ప్రపంచమే నివ్వెర పోయిందని ఆయన వెల్లడించారు. రూ.1.50 లక్షల కోట్లతో గూగుల్ డేటా సెంటర్‌ను విశాఖలో ఏర్పాటు చేస్తున్నారని అందులో మొదటి దశ కింద రూ.87వేల కోట్లను వెచ్చిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గూగుల్ డేటా సెంటర్‌ను తీసుకొచ్చినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలపై హర్షం వ్యక్తం అవుతోందన్నారు. అయితే గూగుల్ డేటా సెంటర్‌ను తానే తీసుకొచ్చానని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెబుతున్నారని, జగన్ తీసుకొచ్చింది బూంబూం బీర్లు, ప్రెసిడెన్సీ మోడల్ లాంటి కల్తీ మద్యాన్ని తీసుకొచ్చాడని కేశవ్ ఎద్దేవా చేశారు. దేశంలో ఎక్కడా లేని బ్రాండ్లను తీసుకొచ్చి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడారని మంత్రి పయ్యావుల కేశవ్ ఆరోపించారు. కోడిగుడ్డు, అల్లం పరిశ్రమలను తీసుకొచ్చే ఐటి మినిస్టర్‌ను వైసిపి ప్రభుత్వంలో పెట్టుకుంటే ఇలాగే ఉంటుందన్నారు.

అక్రమ మద్యంతో సంబంధం ఉన్న వారిని కూటమి ప్రభుత్వం ఉక్కుపాదంతో అణచివేస్తుందన్నారు. అక్రమ మద్యాన్ని వెలుగులోకి తీసుకొచ్చింది మీరు కాదు మేమే అని మాజీ సీఎం వైఎస్.జగన్‌ను ఉద్దేశించి మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. వైసిపి హయాంలో సరఫరా అయిన మద్యంలో ప్రాణానికి హానికరమైన రసాయనాలు ఉన్నాయని ల్యాబ్ రిపోర్టులు వచ్చాయన్నారు. కల్తీ మద్యం కుంభకోణంలో ఉన్నవారంతా ప్రస్తుతం ఏం అవుతున్నారో అందరికీ తెలుసన్నారు. కూటమి ప్రభుత్వం కల్తీ మద్యాన్ని నివారించడానికి క్యూఆర్ కోడ్‌ను తీసుకొచ్చామని ప్రజల ఆరోగ్యమే తమకు ముఖ్యమని అందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని ఆయన వెల్లడించారు. విలేకర్ల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు అమిలినేని సురేంద్రబాబు, దగ్గుపాటి వెంకటప్రసాద్, జెసి అస్మిత్‌రెడ్డి, బండారు శ్రావణి, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## బాలకృష్ణపై జగన్ విమర్శలు సరికాదు

విజయవాడ, అక్టోబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి: అసెంబ్లీకి రాకుండా బాలకృష్ణ గురించి మాజీ ముఖ్యమంత్రి జగన్ మాట్లాడటం మంచిది కాదని రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి వ్యాఖ్యానించారు. భూసంస్కరణలపై మంత్రివర్గ ఉప సంఘం సమావేశం సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ సహచర శాసనసభ్యుడు గురించి జగన్ ఇష్టానుసారంగా మాట్లాడటం మంచి పద్ధతి కాదన్నారు. బాలకృష్ణ బాడీ లాంగ్వేజ్ ఎలా ఉంటుందో రాష్ట్ర ప్రజలందరికి తెలుసునన్నారు. విశాఖపట్నంలో డేటా సెంటర్ ఎవరూ తెచ్చారో ప్రజలకు తెలుసునని అన్నారు. 2020లో అదానీ.. డేటా సెంటర్ ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. ఏపీకి రాకుండా అదానీ కంపెనీ పారిపోయిందని విమర్శించారు.



# అర్హులైన వారందరికీ ఇళ్లు, ఇల్ల స్థలాలు ఇస్తాం

అమరావతి, అక్టోబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో అర్హులైన నిరుపేదలు అందరికీ ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి తెలిపారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో జరిగిన మంత్రివర్గ ఉపసంఘం సమావేశం అనంతరం మంత్రి కొలుసు పార్థసారధి మాట్లాడుతూ గత ప్రభుత్వం సెంటు, సెంటున్నర స్థలాలని నివాస యోగ్యం కాని, నిర్మాణాలకు అనువుకాని ప్రాంతాల్లో స్థలాలను ఇచ్చి ప్రజలకు గుదిబండల్లా మార్చడం జరిగిందన్నారు. ఎక్కడైతే నిర్మాణాలు జరుగలేదో అటు వంటి లేఅవుట్ల లో లబ్దిదారులను ఒప్పించి చట్టపరంగా వాటిని రద్దు చేసి వారికి మళ్లీ రెండు, మూడు సెంట్లు ఇచ్చే అవ కాశాన్ని నేటి సమావేశంలో చర్చించడం జరిగింద న్నారు. చాలా చోట్ల ఈ లేఅవుట్ల నిర్మాణాలకై ప్రైవేటు భూములను సేకరించి, భూ యజమానులకు సొమ్మును చెల్లించకపోవడం వల్ల లబ్దిదారులకు పట్టాలను కూడా అందజేయడం జరుగలేదన్నారు. అదే విధంగా భూ యజమానులకు డబ్బులు కూడా అందక పలు ఇబ్బందులకు గురవ్వడమే కాకుండా తీవ్రంగా నష్టపోవడం జరిగింద న్నారు. ఈ సమస్యను పరిష్కరించి ఏ విధంగా లబ్దిదారులకు న్యాయం చేయాలనే కోణంలో మంత్రివర్గ ఉప సంఘం సమావేశంలో సుదీర్ఘంగా చర్చించడం జరిగింద న్నారు. ఈ అంశంపై అధికారుల స్థాయిలో కూడా మరొకసారి సమావేశాన్ని నిర్వహించిన తదుపరి మంత్రివర్గ ఉప సంఘం భవిష్యత్ కార్యాచరణ ప్రణాకపై తగు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్లు నిర్మించి ఇవ్వాలనేది తమ ప్రభుత్వ విధానమని తెలిపారు. అయితే సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో లీగల్‌గా ఉన్న అడ్డంకులను అధిగమించి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే అవకాశాన్ని పరిశీలించేందుకు అడ్వకేట్ జనరల్‌తో సంప్రదిస్తామని, వారి అభిప్రాయ తదుపరి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో చర్చించి తదుపరి సమావేశంలో తగు నిర్ణయాన్ని తీసుకుంటామన్నారు.

## జన్మభూమికి అనపర్తిలో హాల్టింగ్

గుంతకల్లు రైల్వే, అక్టోబరు 24 ప్రభాతవార్త: విశాఖ పట్నం-లింగంపల్లి మధ్య తిరిగే నెంబర్ 12805/06 జన్మభూమి రైలు సర్వీసులకు అనపర్తి స్టేషన్‌లో హాల్టింగ్ కల్పించేందుకు రైల్వే బోర్డు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రయాణీకుల సౌకర్యార్థం రాష్ట్రంలోని అనపర్తి స్టేషన్‌లో నిలపాలని దగ్గుబాటి పురంధేశ్వరి రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్‌ను కోరిన విషయం తెలిసిందే.



## విద్యార్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించాలి

గన్నవరం(కృష్ణా), అక్టోబరు 24 ప్రభాతవార్త: విద్యార్థుల్లో నైపుణ్య, కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కేంద్ర ప్రభారీ అధికారి నేలపట్ల అశోక్‌బాబు సూచించారు. వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు వీలుగా ఉమ్మడి కృష్ణా జిల్లాలోని ఇబ్రహీంపట్నం, పెనుగంచిప్రోలు మండలాలను ఆకాంక్షితబ్లాక్ కార్యక్రమానికి ఎంపికచేసి పథకాల అమలుతీరును మదింపు చేస్తున్నారు. ఇందులో భాగంగా అఖిల భారత సర్వీసు అధికారులు తరచు ఈ మండలాల్లో పర్యటించి ప్రభుత్వ పథకాల అమలు తీరును పరిశీలించి అభివృద్ధిని నమోదు చేస్తున్నారు. ఈ మేరకు అశోక్‌బాబు గురు, శుక్రవారాల్లో రెండురోజులపాటు ఈ రెండు మండలాల్లో పర్యటించి పలు అంశాలను పరిశీలించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ లక్ష్మీశాతో కలిసి ఇబ్రహీంపట్నం మండలంలో పర్యటించిన ఆయన కాచవరం గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంను సందర్శించి ప్రజలకు అందుతున్న వైద్యసేవలను పరిశీలించి రోగుల అభిప్రాయాలను సేకరించారు. కేతనకొండలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు అందుతున్న పూర్వప్రాథమిక విద్యా ప్రణాళికను, విద్యార్థుల గ్రోత్‌రికార్డులను పరిశీలించారు. అనంతరం మూలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించిన ఆయన వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషిచేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఏ సబ్జెక్టులో విద్యార్థులు వెనుకబడుతున్నారో గుర్తించి ఆ సబ్జెక్టులో ప్రగతి సాధించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పాఠశాల్లో మధ్యాహ్నభోజన పథకం అమలుతీరును పరిశీలించిన అశోక్‌బాబు అనంతరం కొండపల్లి బొమ్మల తయారీ విధానాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 2023నుండి ఆకాంక్షితబ్లాక్ కార్యక్రమం 500బ్లాక్‌ల్లో అమలు అవుతుండగా, కృష్ణా జిల్లాలో పెనుగంచిప్రోలు, ఇబ్రహీంపట్నంలోనూ అమలు చేస్తున్నట్లు చెప్పారు. విద్య, వైద్య ఆరోగ్యం, వ్యవసాయ, మౌలికవసతులు, సామాజిక అభివృద్ధి తదితర మొత్తం 40అంశాల్లో ప్రగతిని ఎప్పటికప్పుడు మదిస్తూ మెరుగైన ప్రణాళిక అమలు చేస్తూ ముందుకు సాగుతున్నట్లు వివరించారు. ఈ రెండు మండలాల్లో మొదటి దశ సంపూర్ణతా అభయాన్‌ను విజయవంతంగా అమలు చేసారని త్వరలో సంపూర్ణతా అభయాన్ 2.0 ప్రారంభమవుతుందని అశోక్‌బాబు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కోఆర్డినేటర్ పి.శ్రీనివాస్, విజయవాడ ఆర్డీఓ కావూరి చైతన్య, డిఈఓ యూవీ.సుబ్బారావు, డిఎంహెచ్ఓ డాక్టర్ యం.సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వాయర్లకు జలకళ

- భారీగా వరదనీరు... నిండుకుండల్లా కనువిందు
- తిరుమల భక్తులకు తీరిన తాగునీటి సమస్య






తిరుమల, అక్టోబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమలలో గత నెలరోజుల నుండి అడపాదడపా కురుస్తున్న వర్షాలకు తోడు అల్పపీడనంతో గత మూడురోజులు కురిసిన కుండపోత వానలకు ఐదు ప్రధాన జలాశయాలకు భారీగా వరదనీరు వచ్చిచేరింది. జలాశయాలన్నీ దాదాపు పూర్తిస్థాయి నీటిసామర్థ్యం వరకు వరదనీటితో నిండిపోయి నిండుకుండను తలపింపజేస్తున్నాయి. తిరుమలలో ప్రధాన తాగునీటి జలాశయమైన గోగర్భండ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 2,894 అడుగులు అయితే నిల్వ సామర్థ్యం 2,833లక్షల గ్యాలన్ల నీరు. ప్రస్తుతం 2,804.89 లక్షల గ్యాలన్ల నీరు ఉంది. గోగర్భమ్ డ్యామ్‌లో వున్న నీటితో తిరుమల అవసరాలకు ఐదునెలల వరకు సరిపడే నీరు చేరింది. పాపవినాశనం 697.14అడుగులు అయితే నిల్వ సామర్థ్యం 5,240లక్షలు గ్యాలన్లు. ప్రస్తుతం నిల్వ 4,890.65 లక్షల గ్యాలన్ల నీరు ఉంది. ఇక ఒకరోజు భారీగా వర్షం కురిస్తే పాపవినాశనం గేట్లు తెరిచి నీటిని బయటకు విడుదల చేయాల్సిన అవసరం వుందని నీటివిభాగం అధికారుల సమాచారం. ఆకాశగంగ జలాశయం 865లక్షల గ్యాలన్ల నీటి సామర్థ్యం. నిల్వ సామర్థ్యం 685లక్షల గ్యాలన్లు. ప్రస్తుత నిల్వ 537లక్షల గ్యాలన్లు. తిరుమలలో మరో రెండు ప్రధాన పెద్దజలాశయాలు కుమారధార, పసుపుధార తీర్థాలు. పసుపుధార 2,833లక్షల గ్యాలన్ల నీటి సామర్థ్యం (898.24 మీటర్లు). నిల్వ సామర్థ్యం 1,287.51 లక్షల గ్యాలన్లు. ప్రస్తుత నిల్వ 548.16 లక్షల గ్యాలన్లు. కుమారధారతీర్థం 4,258లక్షల గ్యాలన్లు నీటి సామర్థ్యం (898.24 మీటర్లు). నిల్వ సామర్థ్యం 4,258.98 లక్షల గ్యాలన్లు. ప్రస్తుత నిల్వ 3,739.05 లక్షల గ్యాలన్లు. కొండపై ఉన్న ఐదు జలాశయాలు కలిపి 14,304.49 లక్షల గ్యాలన్ల నీటి సామర్థ్యం ఉంటుంది. అయితే ఈ ఐదు జలాశయాలు పూర్తిస్థాయిలో 12, 886,49లక్షల గ్యాలన్ల నీటితో కళకళ లాడుతున్నాయి. రానున్న ఏడునెలల వరకు నీటిసమస్య తలెత్తే అవకాశం లేదు. ఇక తెలుగుగంగ నుంచి కూడా తిరుమలకు 20లక్షల గ్యాలన్ల నీటిని సరఫరా చేసుకుంటున్న టిటిడి అవసరాల మేరకు వినియోగించుకోంటోంది. జలాశయాలన్నీ నీటితో నిండటంతో టిటిడి అధికారులు కొంత సంతోషం వెలిబుస్తున్నారు. ఇంకా ఐదారు రోజులు బలమైన వానలు కురిస్తే అన్ని జలాశయాలు పూర్తిస్థాయిలో నిండితే ఏడాదివరకు నీటిసమస్య తలెత్తదనేది టిటిడి అధికారుల అభిప్రాయం.


కళాశాల వద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

**అన్ని పరిశీలించారు... ప్రారంభానికి అనుమతిచ్చారు**

## లాబ్స్ లేవని కలికిరి వెళ్ళమంటే ఎలా?

**స్కిట్ కళాశాలలో చేరిన విద్యార్థుల తల్లిదండ్రుల ఆవేదన**

శ్రీకాళహస్తి, అక్టోబరు 24 ప్రభాతవార్త: శ్రీకాళహస్తిలోని జెయన్‌టియు అనంత శ్రీకాళహస్తీశ్వరాలయ ఇంజనీరింగ్ కళాశాలలో చేరిన విద్యార్థుల పరిస్థితి త్రిశంకు స్వర్గంగా మారింది. ఇక్కడ సుమారు ఏడేళ్ల పాటు మూతపడ్డ ఇంజనీరింగ్ కళాశాలను పునః ప్రారంభానికి అనంతపురంలోని జెయన్‌టియుకి అప్పగించుటకు సుమారు మూడు నెలల పాటు పరిశీలనలు జరిపారు. అంతా ఒకే అని నిర్ధారించారు. రెండవ కౌన్సెలింగ్‌లో విద్యార్థులకు ఆప్షన్ ఇచ్చారు. విద్యార్థులు 68 మంది ఇక్కడ చేరటానికి ముందుకు వచ్చారు. వీరిలో 40 మంది చేరారు. వారిలో 20 మంది బాలికలు, 20 మంది బాలురు ఉన్నారు. శుక్రవారం నుంచి ఇక్కడ చేరిన మొదటి సంవత్సరం తరగతులను ప్రారంభం కావాల్సి ఉంది. అయితే ఇక్కడ ప్రిన్సిపల్‌గా వచ్చిన అధికారి శుక్రవారం చల్లగా ఇక్కడ సరైన లాబ్స్ లేదు. కాబట్టి మీరందరూ కలికిరిలోని జెయన్‌టియు కళాశాలకు వెళ్ళాలని ప్రకటించటంతో తల్లిదండ్రులు ఖంగు తిన్నారు. ఇదేమి మా పిల్లలకు స్కిట్ అందుబాటులో ఉంటుందని భావించి చేర్పితే ఇలా జరిగిందేమిటని లబోదిబో అంటున్నారు. సుమారు పాతికేళ్ళ పాటు శ్రీకాళహస్తీశ్వరాలయ దేవస్థానం పర్యవేక్షణలో సాగిన స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలను జెయన్‌టియుకు అప్పగిస్తూ ప్రభుత్వం జిఓ జారి చేసింది. ఉన్నత విద్యాశాఖ మండలి, జెయన్‌టియు నివేదికల ఆధారంగా జెఎన్‌టియు -అనంతపురంకు అప్పగించారు. ఇక మీదట జెఎన్‌టియుఏ-శ్రీకాళహస్తీశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పేరుతో పిలువబడుతుందని పేర్కొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి
# మూడు ముక్కలాట!

- ఎవరికి వారు ప్రమాణ స్వీకారాలు
- నవ్వుకుంటున్న జనం
- 26న జనసేన సమావేశం

శ్రీకాళహస్తి, అక్టోబరు 24 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వంలో నామినేట్ చేసిన శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారాలు మూడు ముక్కలాటగా మారింది. సాధారణంగా పాలకమండలి నియమించినపుడు ఒకేసారి ప్రమాణ స్వీకారాలు చేయటం జరుగుతుంది. ఎవరైనా అనివార్య కారణాలతో రాలేకపోతే తరువాత ప్రమాణం చేయటం జరుగుతుంది. అయితే శ్రీకాళహస్తీశ్వరాలయానికి నియమించిన ధర్మకర్తల మండలిలో తెలుగుదేశం, బిజెపి, జనసేనలకు అవకాశం కల్పించారు. అయితే శుక్రవారం చోటు చేసుకున్న ప్రమాణ స్వీకారాలకు సంబంధించి పరిశీలిస్తే ఇదేమీ చోద్యం అని పరిశీలకులు ముక్కున వేలేసుకుంటున్నారు.

శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన సభ్యుల ప్రమాణ స్వీకారాల మహోత్సవాలు ఎవరి తిధి ప్రకారం వారు ప్రమాణ స్వీకారాలు చేయటానికి నిర్ణయించుకున్నారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం 7గంటలకు బిజెపి సభ్యురాలు కోలా విశాలాక్షి ప్రమాణ స్వీకారం చేసారు. కాగా తెలుగుదేశం పార్టీకి చెందిన వారు వారి పేర్ల ప్రకారం తిథి మేరకు శుక్రవారం సాయంత్రం 5గంటలకు శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సారధ్యంలో ప్రమాణ స్వీకారం నిర్వహించారు. కాగా జనసేన పార్టీ తరఫున చైర్మన్‌గా ప్రకటించిన కొట్టేసాయి తన పేరు బలం ప్రకారం ఈ నెల 26న ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు తెలిపారు. నవంబర్ 3న ఇతర ప్రాంతాలవారు, తెలంగాణాకు చెందిన వారు వచ్చేనెల 10వ తేది ప్రమాణ స్వీకారం చేయటానికి నిర్ణయించినట్లు సమాచారం.

### కూటమిలో విభేదాల్లేవు: ఎమ్మెల్యే



శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారాల్లో తేడాలు విభేదాల్లేవని శాసన సభ్యుడు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి స్పష్టం చేసారు. శుక్రవారం సాయంత్రం విలేకరుల సమావేశంలో ఆయన స్పష్టం చేసారు. ఎవరి జన్మదిన తేదీలు, తిధుల ప్రకారం ప్రమాణాలు చేస్తున్నారని, అయితే ఈ నెల 26న అందరం కలసి చైర్మన్‌ను ఎన్నుకుంటారని వివరణ ఇచ్చారు. పేరు బలాల ప్రకారం ప్రమాణం చేసుకున్నంత మాత్రాన విభేదాలున్నట్లా? అని ప్రశ్నించారు.

## భోశాశంకరుని అభిషేకం టిక్కెట్లపై ఆంక్షలెందుకు?

**ధర్మకర్తల మండలి మాజీ చైర్మన్**



శ్రీకాళహస్తి, అక్టోబరు 24 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే అభిషేక సేవలకు సంబంధించిన టిక్కెట్లుపై ఆంక్షలెందుకని మాజీ ధర్మకర్తల మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రశ్నించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఒక వేళ అభిషేకం టిక్కెట్లును ఆన్‌లైన్‌లోనే బుక్ చేసుకోవాలన్నపుడు కోట్లు వెచ్చించి ఎందుకు టిక్కెట్ కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఆన్‌లైన్‌లో ఏర్పాటుకు తాము వ్యతిరేకించటం లేదని అలాగే ఆఫ్‌లైన్‌లో కూడా అవకాశం కల్పించాలని కోరారు. ఈ సమస్యపై శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి స్పందించాలన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు, పాలకులు స్పందించి నిర్ణయాలు తీసుకుంటే బాగుంటుందన్నారు. మూడో కాల అబిషేకాన్ని కూడా భక్తులకు అవకాశం కల్పించాలని శ్రీనివాసులు కోరారు.

## గుల్బర్గా- బెంగళూరు మధ్య ప్రత్యేక రైళ్లు

గుంతకల్లు రైల్వే, అక్టోబరు 24 ప్రభాతవార్త: ప్రస్తుత పండుగల సీజన్‌లో ప్రయాణీకుల రద్దీని దృష్టిలో ఉంచుకొని రైల్వేశాఖ రాయలసీమ జిల్లాల మీదుగా ప్రస్తుతం నడుపుతున్న గుల్బర్గా నుంచి బెంగళూరు కంటోన్మెంట్‌కు ప్రత్యేక రైలు సర్వీసులను నేటి నుంచి మరికొన్ని రోజుల పాటు నడుపుతున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. బెంగళూరు కంటోన్మెంట్ నుంచి గుల్బర్గా వెళ్ళే నెంబర్ వెళ్ళే నెంబర్ 06203 ప్రత్యేక రైలు ఈనెల 25న శనివారం బెంగళూరు కంటోన్మెంట్ నుంచి బయలుదేరి గుల్బర్గా వెళుతుంది. గుల్బర్గా నుంచి యశ్వంతపూర్ వెళ్ళే నెంబర్ 06204 ఎక్స్‌ప్రెస్ ఈనెల 26 ఆదివారం గుల్బర్గా నుంచి బయలుదేరి యశ్వంతపూర్ వెళుతుంది. బెంగళూరు కంటోన్మెంట్ నుంచి గుల్బర్గా వెళ్ళే నెంబర్ 06207 ఎక్స్‌ప్రెస్ ఈనెల 27 సోమవారం బెంగళూరు నుంచి గుల్బర్గా వెళుతుంది. తిరుగు ప్రయాణంలో గుల్బర్గా నుంచి బెంగళూరు కంటోన్మెంట్ వెళ్ళే నెంబర్ 06208 ఎక్స్‌ప్రెస్ ఈనెల 28న మంగళవారం గుల్బర్గా నుంచి బయలుదేరుతుంది. బెంగళూరు కంటోన్మెంట్ నుంచి గుల్బర్గా వెళ్ళే నెంబర్ 06209 ఎక్స్‌ప్రెస్ ఈనెల 28న మంగళవారం బెంగళూరు కంటోన్మెంట్ నుంచి బయలుదేరుతుంది. తిరుగు ప్రయాణంలో గుల్బర్గా నుంచి బెంగళూరు కంటోన్మెంట్ వెళ్ళే నెంబర్ 06210 ఎక్స్‌ప్రెస్ ఈనెల 29న బుధవారం గుల్బర్గా నుంచి బెంగళూరు కంటోన్మెంట్‌కు బయలుదేరుతుంది. ఈ రైళ్లు మార్గమధ్యంలో యలహంక, హిందూపురం, ధర్మవరం, అనంతపురం, గుంతకల్లు, ఆదోని, మంత్రాలయం, రాయచూరు, క్రిష్ణా, యాద్గీర్, వాడి, షాహ్బాద్ స్టేషన్లలో నిలుస్తాయి.

# ఎన్‌టిఆర్ జీవితం స్ఫూర్తిదాయకం

**• అభివృద్ధి, సంక్షేమానికి కొత్తబాటలు • మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడి**



ఏలూరు/ నూజివీడు, అక్టోబరు 24 ప్రభాతవార్త: నూజివీడు మండలం మర్రిబంధం ఎన్టీఆర్ నగర్‌లో శుక్రవారం స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహాన్ని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్, ఏపి ఆప్కాబ్, ఉమ్మడి జిల్లాల డిసిసిబి చైర్మన్ గన్ని వీరాంజనేయులు ఆవిష్కరించి, పూలమాలలు వేసి నివాళి అర్పించారు, అనంతరం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ యన్టీఆర్ అసాధారణ జీవితం, దూరదృష్టితో కూడిన ఆయన నాయకత్వంతో ఆంధ్రప్రదేశ్‌పై తిరుగులేని ముద్రవేశారని అన్నారు. అన్ని వర్గాలు ప్రజలకు ఆరాధ్య దైవం నందమూరి తారకరామారావు అని, అందరూ ప్రతి రోజు స్మరించుకుంటున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం 16 నెలల్లో రూ.1 లక్ష కోట్ల రూపాయలు సంక్షేమాన్ని అందజేశామని అన్నారు. 1000 మెగావాట్ల డేటా సెంటరును తీసుకొచ్చామని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఐటి శాఖ నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని, రాష్ట్రానికి రూ.7 లక్షలు 48 వేల కోట్లు పెట్టుబడిగా తీసుకొచ్చారని, యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గత ప్రభుత్వం రూ. 14 లక్షల కోట్ల అప్పుపెట్టారని, రాష్ట్రాన్ని 20 ఏళ్ల వెనక్కి తీసుకువెళ్ళారని అన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాకే అన్ని వర్గాల ప్రజలకు స్వేచ్ఛ, సంతోషం వచ్చిందన్నారు. పెన్షన్ సొమ్ము పెంపు, మహిళలకు ఉచిత ప్రయాణం, తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి రూ.15 వేలు చొప్పున, కుటుంబంలో ఎంత మంది ఉంటే అంతమందికి అందించామన్నారు. ఆడపడుచులు కష్టాలు తీర్చేలా ఏడాదికి మూడు వంట గ్యాసు సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నామని అన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ.20 వేలు రైతులకు అందిస్తున్నానట్లు చెప్పారు. డీఎస్సీ ద్వారా 16,357 మందికి ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నియామక పత్రాలు అందజేశామని అన్నారు. అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ, గుంతలు లేని రోడ్లు, మత్స్యకారులకు వేట నిషేధ సాయంగా రూ.20 వేలు వంటివి అమలు చేశామని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలు అమలుతో మంచి ప్రభుత్వంగా పేరు తెచ్చుకున్నామని వివరించారు.

ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ ఎన్టీఆర్ రాజకీయంగా ప్రవేశం తరవాత పేద ప్రజలు ఆత్మవిశ్వాసం కోల్పోకుండా ప్రజలలో ధైర్యం నింపారన్నారు. ఏ ముహూర్తంలో పార్టీ పెట్టారోగాని ఎంతోమందికి రాజకీయ బిక్ష ద్వారా ఎన్నో పదవులు అందాయని అన్నారు. కేంద్రం, రాష్ట్రం ఒకే పార్టీలో అధికారంలో ఉంటే ఆ రాష్ట్రాలకు అభివృద్ధి సంక్షేమలో తిరుగులేదని అన్నారు. ఉదాహరణకు గుజరాత్ 15 సంవత్సరాల్లో ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు.

ఏపి ఆప్కాబ్, ఉమ్మడి జిల్లాల డిసిసిబి చైర్మన్ గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ అనాడు ఎన్టీఆర్ పార్టీని స్థాపించి రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి, ప్రపంచ స్థాయిలో ఆంధ్రరాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చారన్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీలో బడుగు బలహీన, వెనుక బడిన, మహిళలకు రాజకీయంలో అవకాశం కల్పించి, చట్టసభల్లో అనేక పదవులు ఇచ్చిన ఘనత సర్గీయ నందమూరు తారక రామారావుకే సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు ఘంటా మురళీ రామకృష్ణ, విజయా డైరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు, ప్రజా ప్రతినిధులు, యన్టీఆర్ వీరాభిమానులు, కూటమి నాయకులు, గ్రామ నాయకులు, ప్రజలు, తెలుగుదేశం కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో టెన్త్ విద్యార్థి హఠాన్మరణం



జగ్గయ్యపేట, అక్టోబరు 24 ప్రభాతవార్త: ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో పదవ తరగతి విద్యార్థి గోలి వెంకటగణేష్ (15) గుండెపోటుతో హఠాన్మరణం చెందాడు. శుక్రవారం ఉదయం గం.7ల సమయంలో ట్యూషన్‌కు సైకిల్‌పై వెళ్తుండగా ఈసంఘటన జరిగింది. సైకిల్‌పై నుండి కింద పడిపోయిన వెంకటగణేష్‌ను వెంటనే వైద్య సహాయం కోసం తీసుకువెళ్ళేసరికే తుదిశ్వాస విడిచాడు. స్థానిక కాగితాల బజార్‌లో నివాసం ఉంటున్న మృతుని కుటుంబం ఈ ఘటనతో శోకసం ద్రంలో మునిగిపోయింది. గతంలోనే తండ్రి గోలి రామారావు కన్నుమూయగా తల్లి శిరీష, చెల్లెలు లక్ష్మీనవ్య (7) ఉన్నారు. తల్లి శిరీష గత ప్రభుత్వంలో వాలంటీర్‌గా పనిచేశారు. వాలంటీర్ వ్యవస్థను కూటమి ప్రభుత్వం రద్దుచేయటంతో శిరీష ఒక దుకాణంలో గుమస్తాగా పనిచేస్తూ కుమారుడు, కుమార్తెలను చదివిస్తోంది. బాలుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఈసందర్భంగా పలువురు విజ్ఞప్తిచేశారు. సంఘటన సమాచారం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) బాలుడి కుటుంబాన్ని పరామర్శించి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రతో ఎమ్మెల్యే రాజగోపాల్ పదివేల రూపాయలను వితరణగా పద్మశాలీ సంఘ ప్రతినిధులు అల్లి లక్ష్మీకిషోర్, మెటికల శ్రీనివాసులు ద్వారా బాలుడి కుటుంబానికి అందజేశారు.





# ఆ కాలువ వెడల్పు చేయాలి

**• హంద్రీ-నీవా నుంచి 50 టీఎంసీలు తరలింపు లక్ష్యం • తుంగభద్ర నీటి కేటాయింపులు దృష్టిలో పెట్టుకోవాలి**

**• ఆ దిశగా స్టడీ చేయండి • ఆయకట్టు రైతులకు ఇబ్బంది రాకుండా హంద్రీ నీవా, హెచ్‌ఎల్సీ నీరు వాడకంపై యాక్షన్ ప్లాన్ రూపొందించండి • నీటిపారుదల సలహా మండలి సమావేశంలో ఆర్థిక మంత్రి పయ్యావుల ఆదేశం**

అనంతపురం, అక్టోబర్ 24 ప్రభాతవార్త బ్యూరో: శ్రీశైలం జలాశయం లోతట్టు ప్రాంతం మల్యాల వద్ద నుంచి అనంతపురం జిల్లాలోని జీడిపల్లి రిజర్వాయర్ వరకు హంద్రీ-నీవా ప్రధాన కాలువను ఎడమవైపు ఏ మేరకు వెడల్పు చేయొచ్చు అన్నది స్టడీ చేయాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అధికారులను ఆదేశించారు. ప్రధాన కాలువ వెడల్పు కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే కుడివైపు చేశారని, ఎడమవైపు ఏ మేరకు చేయవచ్చు అన్నది పరిశీలించాలని హంద్రీ-నీవా చీఫ్ ఇంజనీర్ నాగరాజు, ఎస్ ఈ స్వరూప్ కుమార్ ప్రత్యేక బాధ్యతలు తీసుకొని స్టడీ చేయాలని, హంద్రీ-నీవా నుంచి 50 టీఎంసీల నీరు ప్రతి ఏటా తెచ్చేందుకు ప్రణాళికలు రూపొందించాలని మంత్రి అధికారులకు ఆదేశించారు. అనంతపురం నగరం లోని జడ్పీ కాంపౌండ్‌లో ఉన్న డి.పి.ఆర్.సి మీటింగ్ హాల్లో శుక్రవారం నిర్వహించిన జిల్లా నీటిపారుదల సలహా బోర్డు సమావేశంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ హెచ్ఎన్ఎస్ఎస్ నీటిని నిర్దేశిత సమయంలో విడుదల చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే హెచ్ఎన్ఎస్ఎస్ కాలువని వెడల్పు చేశామని, ఇప్పటికే కుడివైపున కాలువ వెడల్పు చేయడం జరిగిందని, ఎడమవైపు కూడా వెడల్పు ఎంత చేయగలరు అనేది పరిశీలన చేయాలని హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈని ఆదేశించారు. ఇప్పుడున్న ప్రవాహం కంటే 4,500 నుంచి 5,000 క్యూసెక్కులకు నీరు చేరుకోగలిగేలా, దీర్ఘకాలికంగా ఉపయోగపడేలా ఎడమవైపు కూడా ఎంత వెడల్పు చేయగలమో చూడాలన్నారు. తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రాధాన్యతగా హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులను చేపట్టామని, ఎంత మేరకు కాలువను పెంచగలం అనేది స్టడీ చేయాలని సూచించారు. కాలువ వెడల్పు పనులను బాగా చేసిన హెచ్ఎన్ఎస్ఎస్ సిఈ, ఎస్ఈ నుంచి జెఈ వరకు ప్రతి ఒక్క అధికారులను అభినందించారు. హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులను చేపట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. వంద రోజుల్లోనే వెడల్పు పనులను పూర్తి చేసామన్నారు. ఈ ఏడాది హెచ్ఎన్ఎస్ఎస్ చరిత్రలోనే ఎక్కువ నీటిని డ్రా చేసుకునేందుకు కృషి చేస్తామన్నారు. 17.07.2025న మాల్యాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హెచ్ఎన్ఎస్ఎస్ కాలువకు నీటిని విడుదల చేయడం జరిగిందని, ఈ సంవత్సరం ఇప్పటి వరకు 19.7 టీఎంసిలను తీసుకురావడం జరిగిందని, ఇప్పటికి రెండింతలుపైగా నీరు తెచ్చామన్నారు. ఈ సంవత్సరం 51 టీఎంసీలకు పైన నీటిని వచ్చే ఏడాది ఫిబ్రవరి నాటికి తీసుకొచ్చేందుకు కావాల్సిన చర్యలు తీసుకోవడం జరిగిందని, ఇది తమ ప్రభుత్వ ఘనత అని అన్నారు. పీఏబీఆర్‌లో పూర్తిస్థాయి నీటి నిల్వ చేసుకునేందు కోసం సిడబ్ల్యూసిని డ్యాం సేఫ్టీ మీద అడుగుతున్నామని, దానిపైన రిపోర్టు ఇస్తే నీటి నిల్వపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పుడున్న వ్యవస్థను మరింత బలోపేతం చేసి ఎక్కువ నీటిని ఇవ్వాలని ప్రయత్నం చేస్తున్నామన్నారు. హెచ్.ఎల్.సి కింద నీటి విడుదలకు సంబంధించి జనవరి నెలాఖరు వరకు నీరు ఇచ్చేలా టీబీ డ్యాం అధికారులతో చర్చించి నీటి ఉపయోగానికి సంబంధించి అవసరమైన కార్యచరణ ప్రణాళిక తయారు చేయాలన్నారు. హెచ్.ఎల్.సి కింద ప్రతిపాదించిన తేదీలలో కాలువలకు నీటి విడుదల చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా సమావేశంలో తుంగభద్ర జలాశయం కింద 17.07.2025న నీటి విడుదల చేయడం జరిగిందని, పెన్నా అహోబిలం సమతుల జలాశయం (పిఎబిఆర్)కు 05.08.2025న, మధ్య పెన్నార్ జలాశయం (ఎంపిఆర్)కు 23.07.2025న, హైలెవెల్ మెయిన్ కెనాల్ (హెచ్.ఎల్.ఎం.సి)కు 09.08.2025న, గుంతకల్లు ఉపకాలువ (జిబిసి)కి 03.08.2025న, మధ్య పెన్నార్ ఉత్తర కాలవ (ఎంపియస్సి)కి 19.09.2025న, మధ్య పెన్నార్ దక్షిణ కాలవ (ఎంపియస్సి)కి 08.09.2025న నీటి విడుదల చేయడం జరిగిందని హెచ్.ఎల్.సి అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా తాడిపత్రి ఉపకాలువ (టిబిసి)కి 01.11.2025న (తాత్కాలికంగా), చిత్రావతి సమతుల జలాశయం (సిబిఆర్)కు నీటి లభ్యతను బట్టి మరియు పీఏబీఆర్ కుడి కాలువకు 15.11.2025 (తాత్కాలికంగా)న నీటి విడుదలకు ప్రతిపాదించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్, తాడిపత్రి ఎమ్మెల్యే జెసి.అస్మిత్ రెడ్డి, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అలిమినేని సురేంద్రబాబు, సాగునీటి సలహా మండలి సభ్యులు, సంబంధిత శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్వీసు ఇనాం భూములపై 45రోజుల్లో నివేదిక

**- మంత్రులు అనగాని, నారాయణ, పార్థసారథి వెల్లడి**



సచివాలయం, అక్టోబరు 24 ప్రభాతవార్త: సర్వీసు ఇనామ్ భూముల సమస్యల పరిష్కారానికి సమగ్ర విధానం తేవాలని నిర్ణయించినట్లు రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. సర్వీసు ఇనాం భూములపై పూర్తిస్థాయి అధ్యయనం కోసం దేవాదాయ శాఖ అధకారులు, తహసీల్దార్లతో కమిటీలు వేస్తున్నామని, ఈ కమిటీలు సమగ్ర అధ్యయనం చేసి 45రోజుల్లోగా నివేదిక ఇస్తాయని చెప్పారు. ఆ నివేదికపై చర్చించి ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయాలు తీసుకొని సర్వీసు ఇనామ్ భూముల సమస్యకు పరిష్కారం చూపిస్తామని చెప్పారు. శుక్రవారం వెలగపూడి సచివాలయంలో రెవెన్యూ వ్యవస్థలో సంస్కరణలపై గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ సమావేశం జరగగా మంత్రులు అనగాని సత్యప్రసాద్, నారాయణ, పయ్యావుల కేశవ్, ఎన్ఎండి ఫరూక్ పాల్గొన్నారు. పరిశ్రమలకు ఇతర అవసరాలకు భూముల కేటాయింపుపై ఒక సమగ్ర విధానాన్ని ప్రకటిస్తామని చెప్పారు. ఫ్రీహోల్డ్ భూముల సమస్యపై కూడా చర్చించినట్లు చెప్పారు.

# బంగాళా ఖాతంలో మరో అల్పపీడనం

**4 రోజులు వర్షాలు కురిసే అవకాశం... ఎడతెరపిలేని వర్షాలతో భారీగా పంట నష్టం**



దెబ్బతిన్న పత్తిచేలు, వరిచేను

విజయవాడ, అక్టోబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి: ఏపీని వరుస అల్పపీడనాలు ఏపీని వణికిస్తున్నాయి. ఇప్పటికే వాన దెబ్బకు రాష్ట్ర మంతటా దాదాపుగా అన్ని జిల్లాల్లో భారీ పంట నష్టం జరిగింది. రాష్ట్రంలో వరి 15.58 లక్షల హెక్టార్లలో వరి పంట వివిధ దశలో దెబ్బతిన్నట్లు వ్యవసాయశాఖ అధికారులే చెబుతున్నారు. వరితో పాటు మొక్క జొన్న, సజ్జ, మిర్చి, పత్తి ఇతర వాణిజ్య, మెట్ట పంటలు దెబ్బతిన్నాయి. వాన దెబ్బకు రైతులు అల్లాడుతున్నారు. ఇక బంగాళా కొన సాగుతున్న ద్రోణి ప్రభావం కారణంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. తాజాగా ఏపీకి తుపాను ముప్పు పొంచి ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. ప్రస్తుతం దక్షిణ కర్ణాటకలో కొనసాగుతున్న మరో అల్పపీడనం పశ్చిమవాయవ్య దిశగా కదులుతూ, తూర్పు మధ్య మరియు ఆగ్నేయ అరేబియా సముద్రం మీదుగా ప్రయాణించే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఈ రెండు అల్పపీడనాల ప్రభావంతో దక్షిణ భారతదేశం అంతటా వాతావరణం అస్థిరంగా ఉండే అవకాశం ఉందని భావిస్తున్నారు. తాజాగా ఏర్పడిన అల్పపీడనంతో పాటుగా 27న మరో అల్ప పీడనం ఏర్పడే అవకాశం ఉందంటున్నారు. దీని కారణంగా రానున్న నాలుగు రోజులు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. కోస్తా, రాయలసీమ జిల్లాల్లో ఈ ప్రభావం ఉంటుందని పేర్కొంది. దీంతో, అధికార యంత్రాంగం అప్రమత్తం అయింది. ఏపీకి తుఫాను ముప్పు పొంచి ఉంది. తూర్పు మధ్య బంగాళాఖాతంలో నేడు మరో అల్పపీడనం ఏర్పడనుందని వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ ప్రభావంతో మరో 4 రోజుల పాటు రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది. కోస్తాలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల నుంచి 50 కిలోమీటర్ల గరిష్ఠ వేగంతో గాలులు, ఉరుములు, మెరుపులతో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. రాయలసీమలో ఒకటి రెండు చోట్ల భారీ నుంచి అతి భారీ వానలతో పాటు, మరో ఒకటి, రెండు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురవచ్చని చెప్పింది. దక్షిణ కోస్తాలో ఒకటి, రెండు చోట్ల భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

# డిసిఎం పవన్ కల్యాణ్‌తో హైడ్రా కమిషనర్ భేటీ



విజయవాడ, అక్టోబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి: ఎపి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను తెలంగాణ రాష్ట్ర హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్ మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం సాయంత్రం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో ఈ భేటీ జరిగింది. దాదాపు 2 గంటల పాటు ఈ సమావేశం జరిగిందంటున్నారు. పలు అంశాల పై పవన్ హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్‌తో చర్చించినట్లు సమాచారం. వీరి మధ్య అనేక విషయాలు ప్రస్తావనకు వచ్చాయని వినికిడి. కొన్ని సాంకేతిక అంశాలపై పవన్ హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్‌ను అడిగి తెలుసుకున్నారంటున్నారు. హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్ పవన్ కలవడం చర్చనీయాంశంగా మారింది.

# ఎస్టీ బోగస్ సర్టిఫికెట్లు రద్దు చేయాలి

**• సిబిసిఐడి దర్యాప్తు చేయించాలి • ప్రభుత్వానికి ఎరుకుల సంఘాలు విజ్ఞప్తి**

విజయవాడ, అక్టోబరు 24 ప్రభాతవార్త: ఎస్టీల పేరుతో అక్రమంగా పొందిన సర్టిఫికెట్లు రద్దు చేయాలని ఎరుకుల సంఘాలు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. యస్.టి. సర్టిఫికెట్లను సునాయాసంగా మంజూరు చేసిన రెవిన్యూ సిబ్బందిపై సిబిసిఐడి చేత విచారణ చేయించి అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టి కులానికి చెందిన సర్టిఫికెట్లు దుర్వినియోగంపై స్థానిక ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో రాష్ట్రంలో ట్రైబల్ డెవలప్మెంట్ అనేక ఎరుకుల సంఘాలు ఫెడరేషన్లు పాల్గొన్నాయి.

రాష్ట్రస్థాయి ఉద్యమానికి ప్రణాళికలో భాగంగా జాతీయ ట్రైబల్ ఫెడరేషన్ అధ్యక్షుడు ఉప్పు శ్రీనివాసరావు, ట్రైబల్ డెవలప్మెంట్ అసోసియేషన్ నేత తిమ్మసత్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ యస్‌టి. సర్టిఫికెట్లను బి.సి.కులాలైన పరికిముగ్గల, పాముల, సాయిలు, పెద్దింటి గొల్లలు, వడ్డెర, కత్తెర కులాలు మేము ఎదుకుల కులానికి చెందిన వారమని తప్పుడు పత్రాలను చూపిస్తూ రెవిన్యూశాఖను తప్పుడు దారిపట్టిస్తున్నారు. అలాగే కొన్ని ఎరుకుల సంఘాలు వారి వద్ద అధికమొత్తంలో డబ్బులు తీసుకుని యస్‌టి సర్టిఫికెట్లు చాలా సులువుగా ఇప్పిస్తున్నారు. వీరు దర్జాగా రాజ్యాంగపరంగా కల్పించే అన్ని హోదాలను పొందుతున్నారు. తమకు అందవలసిన విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కించుకుంటూ తమ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు వారు యథేచ్ఛగా అనుభవిస్తున్నారు. ముఖ్యంగా ఈ సమస్యను తీవ్రంగా ఎదుర్కొంటున్న జిల్లాలు ఉభయగోదావరి జిల్లాలు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లా, నెల్లూరు, కర్నూలు, ప్రకాశం, గుంటూరు జిల్లాలలో తీవ్రంగా ఉంది. ట్రైకార్, స్టేట్ డైరెక్టర్‌గా పరికిముగ్గల, బిసి కులస్తులు ఫేక్ ఎస్టీ అతను గతంలో డైరెక్టర్‌గా కొనసాగారు. అలాగే వీరు తాము గిరిజనులం అని రాజకీయ పార్టీల నేతలకు చెప్పి గిరిజన విభాగంలో సభ్యులుగా కొనసాగుతున్నారు. అలాగే ఎంతో మంది వివిధ ప్రభుత్వ శాఖలలో ఉన్నతాధికారులుగా పనిచేస్తున్నారు.

నిజమైన యస్‌టిలకు అండవలసిన హక్కులు బోగస్ పత్రములు పొందినవారు అనుభవిస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే ఈ బోగస్ సర్టిఫికెట్లు రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రస్థాయిలో యస్.టి. బోగస్ సర్టిఫికెట్ల రద్దుకు సెమినార్‌తో పాటు త్వరలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో యస్.టి. బోగస్ సర్టిఫికెట్ల రద్దుకు సెమినార్లు జరుపబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎరుకుల సంఘాల నేత పివి రమణ, మానుకోట నవీన్, శంకర్, కర్రెద్దుల సురేష్, ధర్మ తదితర రాష్ట్ర నాయకులుతో జాతీయ ట్రైబల్ ఫెడరేషన్, ఎరుకుల సంఘ పోరాట సమితి, ఎరుకుల సేవా సంఘం, ఎరుకుల హక్కుల పరిరక్షణ సమితి, ఎరుకుల సంక్షేమ సంఘం, రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి ఎరుకుల సేవా సంఘాలు ఏకతాటిపై ఈ సమావేశాన్ని నిర్వహించారని అనేక ట్రైబల్ సంఘాలకు చెందిన ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అడవులను ఆక్రమిస్తే కఠిన చర్యలు

**• ఎంతటి వారైనా ఉపేక్షించం • శేషాచలం అడవుల్లో ఎర్రచందనం విత్తనాలు చల్లించేందుకు ప్రణాళిక**

**• అటవీ శాఖ సిబ్బంది భద్రతకు అధిక ప్రాధాన్యం • అటవీ అధికారుల వర్క్ షాప్‌లో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్**

విజయవాడ, అక్టోబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి: అడవులు జాతీయ ఆస్తి. వాటిని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని ఎపి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. 2047 నాటికి రాష్ట్ర భూ భాగంలో 50 శాతం పచ్చదనంతో నిండేలా పని చేయాలి. దీనికి ప్రజల భాగస్వామ్యం అవసరం. భావితరాలకు పచ్చదనాన్ని పెంపొందించేలా చైతన్యవంతులను చేస్తేనే లక్ష్యాన్ని చేరుకోగలమన్నారు. కృష్ణా జిల్లా కొండపావులూరులోని జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ ఆవరణలో శుక్రవారం జరిగిన రాష్ట్ర స్థాయి అటవీ అధికారుల రెండు రోజుల వర్క్ షాప్‌లో ముఖ్య అతిథిగా పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. అడవుల సంరక్షణ, భవిష్యత్తు లక్ష్యాలపై దిశానిర్దేశం చేశారు. విధి నిర్వహణలో ఉన్న అధికారులను ఇబ్బందిపెట్టినా, దాడులకు పాల్పడినా అది ఏ స్థాయి వ్యక్తులైనా వారిని ఉపేక్షించం. చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. శ్రీశైలం ఘటన నా దృష్టికి వచ్చిన వెంటనే నిజానిజాలు తెలుసుకున్నాను. సిబ్బందికి తగిన న్యాయం జరిగేలా చూశాం. విధి నిర్వహణ విషయంలో ఎలాంటి భయాలకు తావివ్వవద్దు అని పేర్కొన్నారు. అటవీ భూములను స్వాధీనం చేసుకునేలా ప్రణాళికలు రూపొందించాలి. ఆక్రమణలు ఎక్కడ ఉన్నా, చేసింది ఎవరైనా ఉపేక్షించవద్దు అని తెలిపారు.





### ఎర్రచందనం విత్తనాలు చల్లేందుకు ప్రణాళిక

శేషాచలం అడవుల్లో 1987 ప్రాంతంలో హెలీకాప్టర్ల ద్వారా విస్తారంగా ఎర్రచందనం విత్తనాలు చల్లారు. అది రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి బీజాలు వేసింది. ఆ తర్వాత అలాంటి ప్రయత్నాలు జరగలేదు. ఇప్పుడు మరోసారి శేషాచలం అడవుల్లో ఎర్రచందనం విత్తనాలు విస్తారంగా చల్లే కార్యక్రమానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నాం. దీంతోపాటు ఎర్ర చందనం స్మగ్లింగ్ నిరోధంతోపాటు ఇతర రాష్ట్రాల్లో పట్టుబడుతున్న ఎర్రచందనాన్ని తిరిగి రాష్ట్రానికి రప్పించే చర్యలు తీసకుంటున్నాం. మన రాష్ట్రం నుంచి అక్రమంగా తరలిస్తూ పట్టుకున్న రూ.110 కోట్ల ఎర్ర చందనాన్ని పట్టుకుని వేలం వేసుకున్నట్టు తెలిపారు. ఎర్రచందనం అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాల్సిన అవసరం ఉంది. అందుకోసం అధునాతన సాంకేతికతను ఉపయోగించుకుని ప్రభావవంతంగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు.

### హస్త కళలకు అవసరమయ్యే వృక్షాలు పెంచాలి

ఉడ్ బ్యాంక్స్ ఏర్పాటు, ఎకో టూరిజం మీద దృష్టి సారించాలి. పర్యావరణాన్ని రక్షించుకుంటూ ఎకో టూరిజాన్ని ప్రోత్సహించాలి. తద్వారా గిరిజన యువతకు ఉపాధి మార్గాలు కల్పించాలి. అడవులను కాపాడుకుంటూ, గిరిజనుల జీవనాధారానికి ఇబ్బంది కలగకుండా చూడాలి. అడవుల అందాలను ప్రజలు ఆస్వాదించే ఏర్పాటు చేయాలి. కమ్యూనిటీ బేస్డ్ ఎకో టూరిజంపై దృష్టి సారించాలి. అది భవిష్యత్ పర్యాటక అభివృద్ధిలో కీలక పాత్ర పోషించనుంది. ఏటికొప్పాక, కొండపల్లి బొమ్మల తయారీకి ముడి కలప కొరత ఉంది. అంకుడు, తెల్ల పొనికి చెట్లను విస్తృతంగా పెంచి ఏటికొప్పాక, కొండపల్లి బొమ్మల తయారీకి ఇబ్బందులు లేకుండా చూడాలి. కళాకారుల అవసరానికి తగినంతగా సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలి. కొండపల్లి బొమ్మల తయారీకి వినియోగించే తెల్లపొనికి చెట్ల పెంపకం సవాలుతో కూడుకున్న వ్యవహారం. అవి చాలా నెమ్మదిగా పెరుగుతాయి. వీటి వృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి సారించాలి. ఒక పైలెట్ ప్రాజెక్టుగా దీన్ని ముందుకు తీసుకువెళ్లాలి అని డిప్యూటీ సీఎం పవన్ పిలుపునిచ్చారు. అడవుల సంరక్షణ, ప్రకృతి పరిరక్షణ, గిరిజనుల కోసం ఏదైనా చేయాలన్న తపన, నిబద్ధతతో పని చేయాలని ముందుకు వచ్చే అధికారులకు కూటమి ప్రభుత్వం తరఫున మావంతు సహకారం అందిస్తాం. అడవులను కాపాడుకుంటూ, జీవ వైవిధ్యాన్ని పెంపొందించుకుంటూ పచ్చని హరితాంధ్రప్రదేశ్ నిర్మిద్దాం" అన్నారు.

### గ్రేట్ గ్రీన్ వాల్ పోస్టర్ల విడుదల

ఈ సందర్భంగా గ్రేట్ గ్రీన్ వాల్ ప్రచార పోస్టర్లు అధికారులతో కలిసి పవన్ కళ్యాణ్ ఆవిష్కరించారు. అంతకు ముందు ఎన్ఐఆర్డీలోని నక్షత్ర వనాన్ని పరిశీలించి ప్రతి మొక్క వివరాలను ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. జమ్మి చెట్టును నాటారు. ఈ వర్క్ షాప్‌లో అటవీ, పర్యావరణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కాంతిలాల్ దండే, పీసీసీఎఫ్ చలపతిరావు, అటవీ శాఖ సలహాదారు మల్లికార్జున రావు, శాఖ ఉన్నతాధికారులు రాహుల్ పాండే, శాంతిప్రియా పాండే, ఎన్ఐఆర్డీ డైరెక్టర్ పి.ఎస్. రెడ్డి, కృష్ణా జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ, ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పాల్గొన్నారు.

# 'మోగ్లీ' మంచి విజయాన్ని అందుకోవాలని కోరుకుంటున్నా సాంగ్ ఈవెంట్‌లో కీరవాణి




రోషన్ కనకాల, సాక్షి మడోల్కర్, సందీప్ రాజ్, టిజి విశ్వ ప్రసాద్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, మోగ్లీ 2025 ఫస్ట్ సింగిల్ సయ్యారే రిలీజ్‌బబుల్గమ్ తో సక్సెస్ ఫుల్ డెబ్యు చేసిన యంగ్ హీరో రోషన్ కనకాల తన సెకండ్ మూవీ 'మోగ్లీ 2025' తో వస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత, కలర్ ఫోటో ఫేమ్ సందీప్ రాజ్ దర్శకత్వంలో, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించిన మోగ్లీ 2025 అడవి నేపథ్యంలో యూనిక్ రొమాంటిక్ యాక్షన్ డ్రామా. ఈ సినిమా గ్లింప్స్ కు అద్భుతమైన స్పందన వచ్చింది. మేకర్స్ ఫస్ట్ సింగిల్ సయ్యారేను విడుదల చేసి మ్యూజిక్ జర్నీ ప్రారంభించారు. కాల భైరవ అందమైన ఆర్కెస్ట్రేషన్‌తో అద్భుతమైన ట్యూన్ ను కంపోజ్ చేశారు. ఆస్కార్ విన్నర్ చంద్ర బోస్ హార్ట్ టచ్చింగ్ లిరిక్స్ అందించారు. ఈ పాట చెవిటి, మూగ అమ్మాయి, సౌండ్ నిరోధించే డివైజ్ ని ధరించి తన వినికిడి సామర్థ్యాన్ని త్యాగం చేయడానికి నిర్ణయించుకున్న అబ్బాయి చుట్టూ తిరుగుతుంది. ఎమోషనల్ అతను ఆమెకు ఒక లేఖ రాస్తాడు, ఆమెను ప్రేమిస్తానని ప్రామిస్ చేస్తాడు. ఐశ్వర్య దారురితో కలసి కాల భైరవ స్వయంగా ఈ పాటకు సోల్ ఫుల్ వోకల్స్ అందించాడు. రోషన్ కనకాల మెచ్యూర్ పెర్ఫార్మెన్స్‌తో ఆకట్టుకున్నాడు. సాక్షి మడోల్కర్‌తో అతని ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీ ఎట్రాక్టివ్‌గా వుంది. అద్భుతమైన కంపోజిషన్, అర్థవంతమైన సాహిత్యం, సోల్‌ఫుల్ వోకల్స్ తో సయ్యారే సాంగ్ సినిమా మ్యూజిక్ జర్నీకి పర్ఫెక్ట్ బిగినింగ్. ఈ సినిమాలో బండి సరోజ్ కుమార్ విలన్ పాత్రలో నటించగా, హర్ష చెముడు కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ చిత్రానికి రామ మారుతి ఎం సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. స్క్రీన్ ప్లేను రామమారుతి ఎం, రాధాకృష్ణ రెడ్డి రాశారు. కోదాటి పవన్ కళ్యాణ్ ఎడిటర్‌గా, కిరణ్ మామిడి ఆర్ట్ డైరెక్టర్‌గా, నటరాజ్ మాదిగొండ యాక్షన్ సన్నివేశాలకు కొరియోగ్రఫీ అందిస్తున్నారు. మోగ్లీ 2025 డిసెంబర్ 12న థియేటర్లలో విడుదల కానుంది. సాంగ్‌లాంచ్ ఈవెంట్‌లో ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి మాట్లాడుతూ, కలర్ ఫోటో తర్వాత వచ్చిన అతి పెద్ద నిశ్శబ్దాన్ని శబ్దంగా మార్చబోతున్న సందీప్‌కి శుభాకాంక్షలు. విశ్వప్రసాద్ నాకు చిరకాల మిత్రులు. కాలభైరవ మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని నాకు ఎప్పుడూ ఉంటుంది. కానీ ఈ వేడుకకి సుమతో ఉన్న ఆత్మీయ అనుబంధంతో రోషన్‌ని ఆశీర్వదించ డానికి వచ్చాను. సయ్యారే పాట చాలా బాగుంది. టీమ్ అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్. నిర్మాత టీజీ విశ్వప్రసాద్ మాట్లాడుతూ, . రోషన్ తొలి సినిమా బబుల్ గమ్ మేం ప్రజెంట్ చేశాము. ఆ సమయంలోనే రోషన్ తో కలిసి మరో ప్రాజెక్ట్ చేయాలని అనుకున్నాము. ఈ సినిమా చాలా పెద్ద స్పాన్‌వుంటుంది. కంట్రోల్ బడ్జెట్లో క్వాలిటీ ఏమాత్రం మిస్ అవకుండా పెద్ద స్పాన్‌లో తీసిన సినిమా ఇది. ఫారెస్ట్ బ్యాక్ డ్రాప్ లో ఉండే లవ్ స్టోరీ ఇది. తప్పకుండా మీ అందరికీ నచ్చుతుంది. హీరో రోషన్ కనకాల మాట్లాడుతూ, మీడియా మిత్రులకు నమస్కారం. మా ఈవెంట్‌కి ముఖ్య అతిథిగా విచ్చేసిన కీరవాణికి ధన్యవాదాలు. ఆయన మా సాంగ్‌ని లంచ్ చేయడం చాలా ఆనందంగా ఉంది. విశ్వ ప్రసాద్‌ఈ సినిమాని ఎక్కడ తగ్గకుండా చాలా ఘనంగా నిర్మించారు. మాకు సపోర్ట్ చేసిన ఆయనకి కృతజ్ఞతలు. కాలభైరవ ఈ పాటని చాలా ప్రేమతో కసితో చేశాడు. సందీప్ కాలభైరవ కాంబినేషన్ ఐదేళ్ల తర్వాత వస్తుంది. .చంద్రబోస్ తన లిరిక్స్ తో సినిమాకి పాటకి ప్రాణం పోశారు. సందీప్ అద్భుతంగా తీశారు. సాక్షి చాలా నేచురల్‌గా పెర్ఫామ్ చేసింది. హర్ష నేను మా ఇద్దరి కెమిస్ట్రీ అద్భుతంగా ఉండబోతుంది. ఈ సినిమాలో చాలా ఇంపార్టెంట్ రోల్ ప్లే చేసిన బండి సరోజ్‌కి ధన్యవాదాలు. డిసెంబర్ 12న సినిమా రిలీజ్ అవుతుంది. మీరు అంతా సినిమాని ప్రేమిస్తారని కోరుకుంటున్నాను. హీరోయిన్ సాక్షి మాట్లాడుతూ, మీ అందరిని కలుసుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఇది నా ఫస్ట్ సినిమా. నా లైఫ్ లో మెమొరబుల్ డే. ఇది నా డ్రీమ్ ప్రాజెక్ట్. సయ్యారే పాట నా మనసుకు చాలా దగ్గర అయింది. మా డైరెక్టర్‌కి, నిర్మాత విశ్వప్రసాద్‌కి హీరో రోషన్‌కి థాంక్యూ సో మచ్.




# 'అఖండ2' బ్లాస్టింగ్ రోర్.. మరో గ్లింప్స్ రిలీజ్

గాడ్ ఆఫ్ ది మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను పవర్ ఫుల్ కొలాబరేషన్ లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ డివైన్ యాక్షన్ ఎక్స్‌ట్రావగాంజా 'అఖండ 2: తాండవం'. ఇది వారి సెన్సేషనల్ బ్లాక్‌బస్టర్ అఖండకు సీక్వెల్. రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఎం తేజస్విని నందమూరి సగర్వంగా చిత్రాన్ని సమర్పిస్తున్నారు.



ఇంటెన్స్ యాక్షన్ సీక్వెన్స్ ద్వారా లెజెండ్ అఖండ పాత్రను పరిచయం చేసిన ఫస్ట్ టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. ఇప్పుడు బాలకృష్ణ మరో పాత్రను పరిచయం చేయడానికి మేకర్స్ అఖండ 2: బ్లాస్టింగ్ రోర్ టైటిల్ తో మరో ఎలక్ట్రిఫైయింగ్ గ్లింప్స్ రిలీజ్ చేశారు. ఈ వీడియోలో బాలకృష్ణ పూర్తి స్థాయి మాస్ అవతార్‌లో హైవోల్టేజ్ యాక్షన్‌తో అదరగొట్టారు .బోయపాటి శ్రీను తన సిగ్నేచర్ స్టైల్‌లో బాలయ్యని లార్జర్ దెన్ లైఫ్ మూమెంట్స్‌తో అద్భుతంగా ప్రజెంట్ చేశారు. బాలయ్య గర్జన సింహంలా వినిపించగా, ఆయన డైలాగ్ డెలివరీ, యాక్షన్ బ్లాక్స్ అదిరి పోయాయి. చివర్లో ఆయనకాలు మోపగానే గుర్రాలు భయంతో దూకడం పక్కా మాస్ ఎలివేషన్. "సౌండ్ కంట్రోల్‌లో పెట్టుకో. ఏ సౌండ్‌కి నవ్వుతానో, ఏ సౌండ్‌కి నరుకుతానో నాకే తెలియదు. ఊహకి కూడా అందదు అని బాలకృష్ణ చెప్పిన డైలాగు గూజ్ బంప్స్ తెప్పించింది. రామ్‌లక్ష్మణ్ మాస్టర్‌ల యాక్షన్ కొరియోగ్రఫీ అద్భుతంగా ఉండగా, ఎస్. థమన్ అందించిన బిజిఎమ్ పవర్‌ఫుల్‌గా ఉంది. విజువల్స్, ప్రొడక్షన్ వాల్యూస్ అత్యున్నత స్థాయిలో వున్నాయి. ఈ కొత్త టీజర్‌తో, అఖండ 2: తాండవం కోసం అంచనాలు మరింత పెరిగాయి. ఈ చిత్రంలో సంయుక్త ముఖ్యపాత్రలో నటిస్తున్నారు. ఆది పినిశెట్టి ఒ పవర్ ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. హర్షాలి మల్హోత్రా కీలక పాత్రలో కనిపించ నున్నారు. ఈ చిత్రానికి సి. రాంప్రసాద్, సంతోష్‌సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, తమ్మిరాజు ఎడిటర్. ఎఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్. పవర్ ఫుల్ టీం, భారీ అంచనాలతో రూపొందుతున్న 'అఖండ 2:తాండవం' డివైన్ యాక్షన్ ఎక్స్‌ట్రావగాంజాగా అలరించబోతోంది. అఖండ 2: తాండవం డిసెంబర్ 5, 2025న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. నటీనటులు: గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, సంయుక్త, ఆది పినిశెట్టి, హర్షాలి మల్హోత్రాసాంకేతిక సిబ్బంది:రచన, దర్శకత్వం: బోయపాటి శ్రీను, నిర్మాతలు: రామ్ ఆచంట, గోపి ఆచంటబ్యానర్: 14 రీల్స్ ప్లస్, సమర్పణ: ఎం తేజస్విని నందమూరి, సంగీతం: థమన్ ఎస్, డిఓపి: ది రాంప్రసాద్, సంతోష్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: కోటి పరుచూరి, ఆర్ట్: ఏఎస్ ప్రకాష్, ఎడిటర్: తమ్మిరాజు, ఫైట్స్: రామ్‌లక్షణ్, పిఆర్‌ఓ వంశీశేఖర్, మార్కెటింగ్: ఫస్ట్ షో .

# 'సంతాన ప్రాప్తిరస్తు'
## చాందినీ చౌదరి బర్త్‌డే పోస్టర్ రిలీజ్



యూత్ ఫుల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ "సంతాన ప్రాప్తిరస్తు" మూవీ నుంచి యంగ్ టాలెంటెడ్ హీరోయిన్ చాందినీ చౌదరి బర్త్ డే పోస్టర్ రిలీజ్, నవంబర్ 14న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతున్న సినిమాకలర్ ఫోటో, గామి వంటి పలు హిట్ చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంది యంగ్ టాలెంటెడ్ హీరోయిన్ చాందినీ చౌదరి. ఆమె హీరోయిన్‌గా నటిస్తున్న కొత్త మూవీ "సంతాన ప్రాప్తిరస్తు" యూత్ ఫుల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో కల్యాణి ఒరుగంటి అనే క్యారెక్టర్ లో చాందినీ ఆకట్టుకోనుంది. ఈరోజు చాందినీ చౌదరి పుట్టినరోజు సందర్భంగా బర్త్ డే విశెస్ చెబుతూ ఓ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు మేకర్స్. పెళ్లి కూతురిగా ముస్తాబైన చాందినీ స్టిల్ తో డిజైన్ చేసిన ఈ పోస్టర్ ఆకట్టుకుంటోంది. విక్రాంత్ హీరోగా నటిస్తున్న "సంతాన ప్రాప్తిరస్తు" సినిమాను మధుర ఎంటర్ టైన్ మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. దర్శకుడు సంజీవ్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. రచయిత షేక్ దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే అందించారు. "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా నవంబర్ 14న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. నటీనటులు: విక్రాంత్, చాందినీ చౌదరి, వెన్నెలకిషోర్, తరుణ్ భాస్కర్, అభినవ్‌గోమటం, మురళీధర్‌గౌడ్, హర్షవర్ధన్, బిందు చంద్రమౌళి, జీవన్‌కుమార్, సత్యకృష్ణ, తాగుబోతు రమేష్, అభయ్ బేతిగంటి, కిరీటి, అనీల్‌గేల, సద్దాం తదితరులు. టెక్నికల్ టీమ్ డైరెక్టర్: సంజీవ్‌రెడ్డి ప్రొడ్యూసర్స్ మధుర శ్రీధర్ రెడ్డి, నిర్విహరిప్రసాద్ రెడ్డిస్టోరీ, స్క్రీన్ ప్లే సంజీవ్ రెడ్డి, షేక్ దావూద్, మ్యూజిక్ డైరెక్టర్ సునీల్ కశ్యప్, బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ అజయ్ అరసాడ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఎ మధుసూదన్ రెడ్డి, సినిమాటోగ్రఫీ, మహిరెడ్డి పండుగుల డైలాగ్స్ కల్యాణ్ రాఘవ్‌కొరియోగ్రాఫర్ లక్ష్మీ కాళహస్తి కాస్ట్యూమ్ డిజైనర్స్ అశ్వత్ భైరి, కె ప్రతిభ రెడ్డి, ప్రొడక్షన్ డిజైనర్ శివకుమార్ మచ్చడిజిటల్ హౌస్‌ఫుల్ డిజిటల్ మార్కెటింగ్, ప్రమోషన్స్ కన్సల్టెంట్, విష్ణు కోమల్ల, లిరికల్ కంపోజిషన్ రైట్ క్లిక్ స్టూడియో.

# శ్రీలంకలో 'పెద్ది' సాంగ్ షూటింగ్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, జాన్వీకపూర్ 'పెద్ది' శ్రీలంకలో సాంగ్ షూటింగ్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హైలీ యాంటిసిపేటెడ్ రూరల్ యాక్షన్ డ్రామా 'పెద్ది' చిత్రీకరణ శరవేగంగా కొనసాగుతోంది. బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ ప్రతిష్టాత్మకంగా సమర్పిస్తున్నాయి. తాజాగా రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు సానా, యూనిట్ సభ్యులు నెక్స్ షెడ్యూల్ కోసం శ్రీలంకకు బయలుదేరారు. రేపటి నుంచి ప్రారంభమయ్యే ఈ షెడ్యూల్‌లో అందమైన ప్రదేశాల్లో రామ్ చరణ్ - జాన్వీ కపూర్‌లపై ఒక అద్భుతమైన పాటను చిత్రీకరించనున్నారు. ఆస్కార్ అవార్డు విజేత ఏ.ఆర్. రహమాన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. బుచ్చిబాబు సానా అత్యంత ప్రెస్టీజియస్ తెరకెకిస్తున్న ఈ చిత్రంలో రామ్ చరణ్‌ను పూర్తిగా కొత్త లుక్‌లో, ఇప్పటివరకూ ఎన్నడూ చూడని గెటప్‌లతో ప్రజెంట్ చేస్తున్నారు. రామ్‌చరణ్ ఈ పాత్ర కోసం కంప్లీట్ మేకోవర్స్ అవుతూ హై ఆక్టేన్ స్టంట్స్ చేయబోతున్నారు. కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ కీలక పాత్రలో నటిస్తుండగా, జగపతిబాబు, దివ్యేందు శర్మా ముఖ్యపాత్రల్లో కనిపించనున్నారు. టాప్ టెక్నీషియన్లు ఈ ప్రాజెక్ట్ కోసం పనిచేస్తున్నారు. సినిమాటోగ్రఫీ ఆర్. రత్నవేలు, నేషనల్ అవార్డు విన్నర్ నవీన్ నూలి ఎడిటర్, పెద్ది చిత్రం 2026 మార్చి 27న పాన్ ఇండియా స్థాయిలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కి సిద్ధమవుతోంది.

తారాగణం: గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్, జాన్వీకపూర్, శివరాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందుశర్మ

సాంకేతిక సిబ్బంది:రచన, దర్శకత్వం: బుచ్చిబాబు సాన

సమర్పణ: మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్‌బ్యానర్: వృద్ధి సినిమాస్

నిర్మాత: వెంకట సతీష్ కిలారు, సహ నిర్మాత ఇషాన్ సక్సేనా, సంగీతం: ఏఆర్ రెహమాన్ డిఓపి: ఆర్ రత్నవేలు, ప్రొడక్షన్ డిజైన్: అవినాష్ కొల్లా, ఎడిటర్: నవీన్ నూలి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: వి.వై.ప్రవీణ్ కుమార్‌మార్కెటింగ్: ఫస్ట్ షో, పిఆర్‌ఓ: వంశీశేఖర్ .



# 'స్కై' సినిమా నుండి లిరికల్ సాంగ్ రిలీజ్



ఫీల్ గుడ్ రొమాంటిక్ ఎంటర్ టైనర్ 'స్కై'సినిమా నుంచి 'పోయేకాలం నీకు' లిరికల్ సాంగ్ రిలీజ్, త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతున్న మూవీ మురళీ కృష్ణంరాజు, శృతి శెట్టి, ఆనంద్ ప్రధాన పాత్రల్లో వేలార్ ఎంటర్ టైన్ మెంట్ స్టూడియోస్ బ్యానర్ పై నాగిరెడ్డి గుంటక, శ్రీలక్ష్మీ గుంటక, మురళీ కృష్ణంరాజు, పృథ్వీ పెరిచర్ల నిర్మిస్తున్న సినిమా "స్కై". పృథ్వీ పెరిచర్ల దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంతో శివ ప్రసాద్ అనే కొత్త మ్యూజిక్ డైరెక్టర్ ఇండస్ట్రీకి పరిచయమవుతున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటున్న "స్కై" సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. తాజాగా ఈ చిత్రం నుంచి 'పోయేకాలం నీకు..' అనే లిరికల్ సాంగ్ ను రిలీజ్ చేశారు. ఈ పాటకు పృథ్వీ పెరిచెర్ల లిరిక్స్ రాయగా, యదు కృష్ణన్, వల్లవన్ పాడారు. శివప్రసాద్ క్యాచీ ట్యూన్ తో కంపోజ్ చేశారు. 'పోయేకాలం నీకు..' పాట ఎలా ఉందో చూస్తే 'పోయేకాలం నీకు ముందుందని చెబుతుంటే, నచ్చిపోతున్నారు వినవే వినను అంటుంటే, రాంగే రైటై పోదని చెబుతూ నేను ఉంటున్నా, రైటే రైటంటు వేగంగా నువ్వు పోతున్నావ్, నీకోసం పోరి వస్తుంటే పో పో పొమ్మని తరిమేశావ్, చాల్లే నీకు నా గొడవే, ఎందుకు లే నన్ను వదిలేసెయ్. అంటూ సాగుతుందీ పాట. "స్కై" చిత్రం నుంచి ఇప్పటికే రిలీజ్ చేసిన 'తపనే తెలుపగ.' సాంగ్ ప్రేక్షకాదరణ పొంది మిలియన్ వ్యూస్ రీచ్ అయింది, ఇప్పుడు ఈ పోయేకాలం నీకు.. సాంగ్‌కు కూడా మంచి రెస్పాన్స్ వస్తుందని మేకర్స్ బావిస్తున్నారు. నటీనటులు మురళీ కృష్ణంరాజు, శృతి శెట్టి, ఆనంద్ భారతి, రాకేశ్ మాస్టర్, ఎంఎస్, కేవల్ కే మణి బమ్మ, తదితరులు. టెక్నికల్ టీమ్: బ్యానర్ వేలార్ ఎంటర్‌టైన్‌మెంట్ స్టూడియోస్ స్క్రీన్ ప్లే, డైరెక్షన్ పృథ్వీ పెరిచెర్ల డీవోపీ రసూల్ ఎల్లోర్ తదితరులు.



రామ్ చరణ్, ఉపాసన కామినేని కొణిదెల వారి జీవితంలో మరో అందమైన అధ్యాయాన్ని ఆరంభించారు. ఈ జంట రెండోసారి తల్లిదండ్రులు కానున్నారు. త్వరలో ట్విన్స్‌కు (కవలలు) జన్మనివ్వనున్నారు. ఒక క్యూట్ వీడియోను పోస్ట్ చేసిన ఉపాసన.. ఈ దీపావళి మా జీవితంలో డబుల్ సెలబ్రేషన్, డబుల్ లవ్, డబుల్ బ్లెసింగ్స్‌తో ఆనందాన్ని రెట్టింపు చేసిందని ఈ గుడ్‌న్యూస్‌ను షేర్ చేశారు. ఉపాసన బేబీషవర్ వేడుక అద్భుతంగా జరిగింది. ప్రేమ, ఆనందం, కుటుంబ స్నేహం నిండిన ఆ క్షణాలు మెమరబుల్‌గా నిలిచాయి. బేబీ షవర్ వేడుక కుటుంబం, స్నేహితులు, సన్నిహిత వాతావరణంలో కన్నుల పండగలా జరిగింది. మెగాస్టార్ చిరంజీవి, నాగార్జున, వరుణ్ తేజ్ వంటి ప్రముఖులు ఈ వేడుకకు హాజరై తమ ఆశీర్వాదాలను అందించారు. ఉపాసన, రామ్‌చరణ్ కూమార్తె క్లిన్ కారా కొణిదెల జూన్ 20, 2023న జన్మించింది. ఇది వారి జీవితాల్లో ఒక కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టింది. ఆమె పుట్టినప్పటి నుండి ఈ జంట తల్లిదండ్రుల గురించి, అది వారి బంధాన్ని ఎలా మరింతగా పెంచిందో, వారి జీవితాలకు కొత్త అర్థాన్ని జోడించిందో చెప్పారు. ఇప్పుడు కవలలు రాబోతున్నందున ఈ జంట తమ కుటుంబంలోకి ఇద్దరు కొత్త సభ్యులను స్వాగతించడానికి ఉత్సాహంగా ఉన్నారు. అభిమానులు కూడా ఈ కొత్త సంతోషాన్ని ఎంతో ఉత్సాహంగా స్వాగతిస్తున్నారు.

# త్వరలో ట్విన్స్‌కు జన్మనివ్వనున్న రామ్‌చరణ్ దంపతులు..

# ప్రొడక్షన్ నం.3లో హీరోయిన్‌గా నయన సారిక

కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ శ్రీ విష్ణు, యదునాథ్ మారుతీ రావు, సుమంత్ నాయుడు .

ప్రొడక్షన్ నంబర్ 3 లో హీరోయిన్‌గా నయన్ సారిక




కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ శ్రీ విష్ణు యూనిక్ అండ్ ఎక్సయిటింగ్ సబ్జెక్ట్స్ చేస్తూ ప్రతి సినిమాతో ప్రేక్షలకు అద్భుతమైన ఎంటర్‌టైన్‌మెంట్ అందిస్తున్నారు. ప్రస్తుతం కొత్త దర్శకుడు యదునాథ్ మారుతీ రావు దర్శకత్వంలో క్రేజీ ఎంటర్టైనర్ చేస్తున్నారు.

ఈ చిత్రాన్ని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నంబర్3గా సుమంత్ నాయుడు జి నిర్మిస్తుండగా హేమ షాలిని ఈ చిత్రాన్ని సమర్పిస్తారు, సుబ్రహ్మణ్యం నాయుడు జి, రామాచారి ఎంసహ నిర్మాతలు.

ఈ చిత్రం సక్సెస్ ఫుల్ హీరో శ్రీవిష్ణు సరసన నయన్‌సారిక హీరోయిన్‌గా నటించనున్నారని మేకర్స్ అనౌన్స్ చేశారు. ఆమెకు బర్త్ డే విషెష్ అందిస్తూ ఒక స్పెషల్ వీడియోని రివిల్ చేశారు. ఈ వీడియో చాలా ఎంటర్టైనింగ్‌గా వుంది.

ఈ చిత్రం ఒంగోలు పట్టణం నేపథ్యంలో సాగనుంది. ఈ క్రేజీ ఎంటర్‌టైనర్‌లో శ్రీవిష్ణు హిలేరియస్ క్యారెక్టర్‌లో కనిపిస్తారు. తన సిగ్నేచర్ చార్మ్‌తో అలరించనున్నారు.

ఈ చిత్రంలో సత్య, బ్రహ్మాజీ, ప్రవీణ్, శ్రీకాంత్ అయ్యంగార్, గోపరాజు రమణ, ప్రమోదిని కీలక పాత్రల్లో నటించారు. స్టార్ టెక్నీషియన్స్ ఈసినిమాని పని చేస్తున్నారు. సాయి శ్రీరామ్, డీవోపీ కాగా రథన్ సంగీతం సమకూరుస్తారు. ఎ రామాంజనేయులు ఆర్ట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తారు.

తారాగణం: శ్రీవిష్ణు, నయన్ సారిక, సత్య, బ్రహ్మాజీ, ప్రవీణ్, శ్రీకాంత్ అయ్యంగార్, గోపరాజు రమణ, ప్రమోదిని, సాంకేతిక సిబ్బంది:

రచన, దర్శకత్వం: యదునాథ్, మారుతీరావు,

ప్రొడక్షన్ హౌస్: శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్, నిర్మాత: సుమంత్ నాయుడు

జి. సహనిర్మాతలు: సుబ్రమణ్యం నాయుడు. జి. రామాచారి ఎం

డీవోపీ: సాయి శ్రీరామ్,

సంగీతం: రథన్, ఆర్ట్ డైరెక్టర్: ఎ. రామాంజనేయులు, లిరిక్స్: రామజోగయ్య శాస్త్రి, కొరియోగ్రఫీ: భాను మాస్టర్

పీఆర్వో: వంశీశేఖర్.

# నాగుల చవితి

నాగుల చవితి ఆచా రించడానికి ఒక శుభదినం. కార్తీక మాసంలో దీపావళి అమావాస్య తర్వాత నాల్గవ రోజు (చతుర్థి) నాగుల చవితి జరుపుకుంటారు. నాగ చతుర్థి తర్వాత నాగ పంచమి మరియు నాగషష్ఠి జరుపుకుంటారు. కొన్ని ప్రాంతాలలో శ్రావణ మాసంలో కూడా జరుపు కుంటారు. నాగుల చవితి, నాగదేవతలను (సర్పదేవతలు) ఆరాధించే పండుగ, ప్రాధానంగా మహిళల పండుగ,నాగుల చవితిని వివాహితద స్త్రీలు తమ పిల్లల క్షేమం కోసం జరుపుకుంటారు. చవితి పండుగ సందర్భంగా మహిళలు ఉపవాసం ఉండి నాగపూజను ఆచారిస్తారు. భక్తులు వల్మీకం లేదా పట్టు (పాముల గుంటలు) వద్ద సర్ప దేవతకు పాలు మరియు డ్రై ఫ్రూట్స్ సమర్పిసారు. నాగ చతుర్థి రోజున అష్టనాగ్ (ఎనిమిది హుడ్డ్ కోబ్రా) పూజిస్తారు. కొంతమంది ఇంట్లో నాగదేవత విగ్రహం పెట్టి పూజలు చేస్తారు. కానీ కొన్ని ప్రదేశాలలో భక్తులు పుట్ట వద్దకు వెళ్లి నైవేద్యమం సమర్పించి ఇతర పూజలు చేస్తారు. పాలు, కుంకుమ, పసుపు, విభూతి, బెల్లం మరియు నల్లనువ్వుల మిశ్రమంతో చేసిన తీపి పదార్థాలతో మరియు బెల్లం మరియు తెల్ల నువ్వులు, ఉడకబెట్టిని మిశ్రమంతో తయారు చేసిన పుట్టలను లేదా చీమల కొండలకు ప్రజలు పూజ చేస్తారు. బియ్యం మరియు నల్ల నువ్వులు మరియు చివరకు గుడ్లు ప్రజలు ఈ వస్తువులను చీమల కొండలో వేస్తారు. నైవేద్యాలు ముగించిన తరవాత, ప్రజలు పుట్ట నుంచి కొంచెం మట్టిన తీసుకొని చెవుల వెనుక పెట్టుకుంటారు. నాగులు చవితి జరుపుకోవడం వల్ల వారి ఇంటి మరియు కుటుంబ జీవితంలో అన్ని ఒత్తిడులు తొలగిపోతాయని ప్రజలు నమ్ము తారు. ప్రజలు సాధారణంగా దేవాలయాలలో ఉన్న పుట్టకు లేదా వారి ప్రాంతంలో ఉననన పుట్టుకు మరే ఇతర ప్రదేశంలోనైనా ఈ ఆచారాలను చేస్తారు. □



# ఆత్మవిశ్వాసం నిండుగా..

**ఆకాశం అందరిదీ.. ప్రతి ఒక్కరూ దాన్ని అందుకోవచ్చు. ఇప్పుడంటే భారత రక్షణ రంగంలో చేరే అమ్మాయిల సంఖ్య పెరుగుతోంది.. కానీ రెండు దశాబ్దాలకు పూర్వం పరిస్థితులు లేవు ఉండేవి. ఈ రంగం అమ్మాయిలకు ఏమాత్రం సరిపడదన్న భావన చాలామందిలో ఉండేది. ఇలాంటి మూసధోరణులను బద్దలుకొట్టి సైన్యంలోకి అడుగుపెట్టింది సునీత పహల్. ఎవరి మాటలు పట్టించుకోకుండా తన మనసు మాటే విన్న ఆమె.. భారత వాయుసేనలో సాధారణ ఉద్యోగి మొదలు వింగ్ కమాండర్ స్థాయికి ఎదిగింది. ఈ ప్రయాణంలో ఆమెకు ఎన్నో కష్టాలు, సవాళ్లు స్వాగతం పలికాయి. అయినా వెరవక, నిండైన ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగిన సునీత.. దాదాపు 14 ఏళ్ల పాటు రక్షణ రంగంలో సేవలందించింది. ఆకాశం అందరిదీ. దాన్ని అందుకొనే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందంటోన్న ఈ డేరింగ్ లేడీ గురించి తెలుసుకుందాం..!**

సునీతది హారియాణాలోని దతౌలీ అనే చిన్న గ్రామం. ఆమెకు నలుగురు అక్కచెల్లెళ్లు, ఒక సోదరుడు. ఆడపిల్లలపై ఆశలు ఎక్కువగా ఉండే ప్రాంతం కావడంతో అమ్మాయిల చదువు, ఉద్యోగాల దిశగా ప్రోత్సహించే వారు కాదు. అయినా సునీత తల్లిదండ్రులు తమ ఐదుగురు కూతుళ్లు, కొడుకుని సమానంగా పెంచారు. నచ్చిన రంగాల్లో వారిని ప్రోత్సహించారు. ఈ విషయంలో తానెంతో అదృష్టవంతురాలినంటోంది సునీత.

**రక్షణ రంగమా?** వద్దన్నారు! చదువుకోవాలి, అందరిలా ఏదో ఒక ఉద్యోగం చేయాలి. అన్న మనస్తత్వం కాదు సునీతది. తాను ఎంచుకొనే కెరీర్‌తో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించు కోవాలనుకునేది. అయితే తనకు 13 ఏళ్లున్నప్పుడు కార్గిల్ యుద్ధం జరిగింది. ఈ దృశ్యాలను టీవీలో చూసిన ఆమె.. తానూ అలాంటి ఓ సైనికురాలు కావాలనుకున్నట్లు చెబుతోంది. నేను 1999లో కార్గిల్ యుద్ధం జరిగిన ఆ క్షణాలు, టీవీలో నేను చూసిన ఆ యుద్ధం తాలూకు కొన్ని ఘటనలు నాకు ఇప్పటికీ గుర్తు. వాటి స్ఫూర్తితోనే రక్షణ రంగంలో చేరాలనుకున్నా. ఇందుకు మా అమ్మానాన్నలూ సరేనన్నారు. కానీ ఇరుగుపొరుగు వారు, బంధువులు మాత్రం.. 'మిలిటరీ అమ్మాయిల కోసం= కాదు.. అబ్బాయిలకు మాత్రమే సొంతమైన రంగం. అమ్మాయిలు ఇందులో రాణించలేరు. ఈ రంగంలో చేరితే నిన్ను ఎవరూ పెళ్లి చేసుకోరు..' అంటూ తమ మాటలతో నిరుత్సాహపరిచేవారు. ఇక మా నాన్నతో కూడా అమ్మాయిల చదువు కోసం ఎందుకు డబ్బు వృథా చేస్తారు..? అనేవారు. అయినా ఇవేవీ పట్టించుకోకుండా నేను రక్షణ రంగంలోకి రావడానికే నిర్ణయించుకున్నా అమ్మా నాన్నలూ నన్ను ఈ దిశగా ప్రోత్సహించారు.. అంటోంది సునీత.

**రాత్రుళ్లు ఏడ్చేదాన్ని!** .. కంప్యూటర్ ఇంజినీరింగ్ పూర్తిచేశాక ఎయిర్‌ఫోర్స్ కామన్ అడ్మిషన్ టెస్ట్ (ఎఎఫ్‌సిఎటి) పరీక్ష రాసిన సునీత.. 'సెలక్షన్ బోర్డ్ (ఎస్ఎస్‌బి)' ఇంటర్వ్యూలోనూ ప్రతిభ కనబరచింది. ఇలా కోచింగ్ లేకుండానే తొలి ప్రయత్నంలోనే పరీక్షలో ఉత్తీర్ణత సాధించి.. శిక్షణ కోసం హైదరాబాద్‌లోని ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో చేరింది. అంతకుముందు నేను అథ్లెట్ను కాదు. జిమ్‌లో చెమటోడ్చిన అనుభవమూ నాకు లేదు. ఎయిర్‌ఫోర్స్ శిక్షణ నాకు కత్తి మీద సాములా అనిపించేది. ట్రైనింగ్‌లో భాగంగా.. రోజూ 10 కిలోమీటర్లు పరిగెత్తడం, గంటల తరబడి డ్రిల్లింగ్ చేయడం, ఎర్రటి ఎండలో కసరత్తులు చేయడం.. ఇవన్నీ ఎంతో కష్టంగా అనిపించేవి. ఒక్కోసారి ఇక నా వల్ల కాదు.. అంటూ రాత్రులు ఏడ్చేదాన్ని. కానీ ఉదయం కల్లా నా మనసు మారిపోయేది. ఎంత కష్టమైనా శిక్షణ పూర్తిచేసే తీరతా అన్న సంకల్పంతో ముందుకు సాగేదాన్ని.



ఈ పట్టుదలే విజయ వంతంగా శిక్షణ పూర్తి చేసుకొని విధుల్లో చేరేలా చేసిందం టోంది సునీత.

**300 మందిలో నేనే ఫస్ట్!....** శిక్షణ పూర్తిచేసుకొని 2008లో అసోం తేజ్ పూర్‌లోని ఫైటర్ బేస్‌లో తొలి పోస్టింగ్ అందుకున్న సునీత.. తన ప్రతిభతో తక్కువ సమయంలోనే పురుషుల బృందానికి నాయకత్వం వహించే స్థాయికి ఎదిగింది. చూడండి అటు విధులు నిర్వర్తిస్తూనే ఇటు నాయకత్వ లక్షణాలూ ఒంట బట్టించుకున్నా.. మరోవైపు యుద్ధ నిర్వహణ, విపత్తు సమయంలో చాకచక్యంగా వ్యవహరించడం.. వంటి నైపుణ్యాలు నేర్చుకున్నా. ఈ కావాలినే 'కమెండేషన్' అందుకుంది. బ్యాచ్ మొత్తం 300 మంది ఆఫీసర్లుంటే. వాళ్లలో ఈ పురస్కారం అందుకున్న తొలి వ్యక్తిని నేనే! ఇక్కడ స్త్రీపురుష భేదాలుండవు.. అడవులు, ఎడారులు అన్న తేడా లేకుండా పురుషులతో సమానంగా మేమూ విధులు నిర్వర్తించేవాళ్లం.. అంటారు సునీత.

**టెకీగామా..!** 2021లో వైమానిక దళ వింగ్ కమాండర్‌గా పదోన్నతి పొందిన సునీత.. 2022 డిసెంబర్ వరకు ఈ పదవిలో కొనసాగి ఆపై పదవీ విరమణ చేశారు. ఇలా సుమారు 14 ఏళ్ల పాటు దేశానికి సేవలందించారామె. ఆ తర్వాత మరో కెరీర్‌ను ఎంచుకొని ముందుకు సాగుతున్నారు. సునీత. "రక్షణ రంగంలో పనిచేసి రిటైరయ్యాను కదా.. ఇక విశ్రాంతి తీసుకోవాలి అన్న ఆలోచన నాకు ఎప్పుడూ రాలేదు. కొత్త విషయాలు తెలుసుకోవాలన్న ఆసక్తి నాకు ఎక్కువ. మక్కువే నేను 2022లో ఓ ఐటీ సంస్థలో చేరేలా చేసింది. ఇక్కడా నాయకత్వ బాధ్యతలు నిర్వర్తిస్తూ నా సహోద్యోగులను ప్రోత్సహిస్తున్నాను. ఒకప్పుడు నీ కూతుళ్లకు చదువెందుకు అని మా నాన్నను ప్రశ్నించిన వారే ఇప్పుడు 'నీ కూతుళ్ల భేష్' అని ప్రశంసిస్తుంటే మా నాన్న ఎంతో హ్యాపీగా ఫీలవుతారు. అది చూసి నా మనసులోనూ ఆనందం ఉప్పొంగుతుంది. కాబట్టి అబ్బాయిలకే పరిమితమైన రంగమంటూ ఏది లేదు. మనసులో సంకల్పం ఉంటే చాలు.. ఏ రంగంలోనైనా రాణించచ్చు. ఆకాశం అందరిదీ. దాన్ని అందుకోవడానికి ప్రయత్నించే కూతుళ్లను నిరాశపరచకుండా.. ప్రోత్సహించే బాధ్యత తల్లిదండ్రులందరికీ ఉంది.. అంటూ తన మాటలతో నేటి యువతలో స్ఫూర్తి నింపుతున్నారు సునీత. □

# తళుకుల టిష్యూ చీరెలు

ఫ్యాషన్ ఫ్యాషన్

చీర కట్టమంటే ఓల్డ్ ఫ్యాషన్ అన్న నిన్నటి అమ్మాయిల తరం కాదు... దానితోనే ఫ్యాషన్ కల మీద కూడా తమ స్టైల్ స్టేట్మెంట్ని చూపించే జెంజల కాలమిది. అందుకే, ఆధునికంగా ఉండే ఆడపిల్లలు సైతం తమ అందాన్ని రెట్టింపు చేసేది చీరేనని అమ్ముతున్నారు. కట్టుకునేందుకు ప్రాధాన్యమిస్తున్నారు. వారిని మెరిపించేందుకు, మెప్పించేందుకూ బిందువులు ఎన్నెన్నో ప్రయోగాలు చేస్తున్నారు. వాటిలో ఇప్పుడు టిష్యూ చీర ట్రెండింగ్‌లోకి వచ్చాయి. బనారస్, ఆర్గాంజ, క్రేప్, సిల్క్.. ఇలా అన్నిరకాల వస్త్రాల్లోనూ ఇమిడిపోయిన టిష్యూ తళుకులు... కట్టుకున్న వారికి కొత్తదనాన్ని తెచ్చి పెడుతున్నారు. అందుకే, సినీతారల నుంచి సాధారణ యువతల వరకూ అందరూ వీటికి జైకొడుతున్నారు. అలాగని బంగారు, వెండి రంగులకే ఈ స్టైల్ పరిమితమవ్వలేదు. ఇవి వర్ణాల్లోనూ చేశారు. సందర్భం ఏదైనా అందరిలోనూ మిమ్మల్ని ప్రత్యేకంగా నిలబెడుతుంది.









# మీల్ మేకర్ వడలు



**కావలసిన పదార్థాలు:** సోయా గ్రాన్యూల్స్ (మీల్ మేకర్స్): ఒక కప్పు, ఉల్లిగడ్డ: ఒకటి, పచ్చిమిర్చి: నాలుగు, అల్లం: అంగుళం ముక్క, వెల్లుల్లి రెబ్బలు: ఐదు, కరివేపాకు: రెండు రెబ్బలు, నూనె: వేయించడానికి సరిపడా, ఉప్పు: తగినంత, కొత్తిమీర తురుము: కొద్దిగా, శనగపప్పు: పావు కప్పు, శనగపిండి: రెండు టేబుల్ స్పూన్లు, కార్న్‌ఫ్లోర్: ఒక టేబుల్ స్పూన్, ధనియాలు: ఒక టీ స్పూన్, జీలకర్ర: ఒక టీస్పూన్, దాల్చిన చెక్క: అంగుళం, లవంగాలు: ఆరు.

**తయారీ విధానం:** సోయా గ్రాన్యూల్స్ లో కొద్దిగా ఉప్పువేసి, వేడినీళ్లు పోసి గంటపాటు నానబెట్టి గట్టిగా పిండుకోవాలి. ధనియాలు, దాల్చిన చెక్క, లవంగాలు బరకగా పొడి చేసుకోవాలి. ఒక గిన్నెలో సోయా గ్రాన్యూల్స్, తరిగిన ఉల్లి, పచ్చిమిర్చి, కరివేపాకు, నానబెట్టిన శనగపప్పు, తరిగిన అల్లం, వెల్లుల్లి, కొత్తిమీర, ఉప్పు, జీలకర్ర, మసాలా పొడి వేసి బాగా కలిపి ..శనగ పిండి, కార్న్‌ఫ్లోర్ వేసి కొద్దిగా నీళ్లు చల్లి గట్టి ముద్దలా కలుపుకోవాలి. స్టవ్‌మీద కడాయి పెట్టి వేయించడానికి సరిపడా నూనె పోసుకుని, బాగా వేడయ్యాక మిశ్రమాన్ని కొద్దికొద్దిగా తీసుకుని అరచేతిలో ఒత్తుకుని వడలు వేసుకుంటే కరకరలాడే మీల్‌మేకర్ మసాలా వడలు సిద్ధం. □

# అవిసె ఆకు ప్రయోజనం

ఆరోగ్య భాగ్యం



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

**అవిసెఆకు ఒక ఆకుకూర. ఇది** గ్రామాల్లో ఎక్కువగా పెరిగే పెరటి మొక్క. దీన్ని తమలపాకులు, మిరియాల తీగల్ని పైకి ప్రాకించడం కొరకు వాడుతారు. ఈ చిన్న వృక్షం ఏపుగా పెరుగుతుంది. దీనికి కొమ్మలుండవు. ఇది మునగచెట్టుని పోలి ఉంటుంది. ఆకులు చింతాకు కంటే పెదవిగా ఉంటాయి. ఆకులు చేదు, వగరుగా ఉండి వండిన తర్వాత మధురంగా ఉంటుంది. అగస్త్య నక్షత్రం ఎంత కాలం కనిపిస్తుంటుందో అంతకాలం పూతపూస్తూనే ఉంటుంది. పూత తెల్లగా ఉండి చిక్కుడు పూతని పోలి ఉంటుంది. దీని పువ్వులు అర్థచంద్రాకారంలో ఉండి ముద్దవలె ఉంటాయి. పువ్వులు తెలుపు, ఎరుపు, నలుపు పసుపు రంగులో ఉంటాయి. పువ్వుల రకాల్ని బట్టి నాల్గు రకాల చెట్టుంటాయి. వీటిలో ఎర్ర రంగు పువ్వులున్న చెట్టు శ్రేష్టమైనది. దీని కాయలు అలసందకాయల వలె పొడవుగ ఉంటాయి. అవిసె చెట్టు గింజలు చిక్కుడు గింజల ఆకారంలో ఉంటాయి.

అగస్త్య మహర్షి వివరించడం వల్ల దీన్ని అగస్తా, అగతి, అగసె, అగత్తి, అత్తి, అగిసెచెట్టు, ఉమా, అగధీకీర్తె, మసినా, అగస్తియా, అతసీ, అగస్త్య, హతియా, ఆగథియా, అగస్తా మునిపుష్ప, మునిద్రుమ అని వివిధపేర్లతో పిలుస్తారు. ఇది ఆస్ట్రేలియా, ఆగ్నేషియాకు చెందిన చిన్న పప్పుధాన్యం చెట్టు అదుకే దీన్ని ఆస్ట్రేలియన్ కార్క్‌ఉడ్ ట్రీ, వెస్ట్ ఇండియన్ బఠానీ వెజిటబుల్ హమ్మింగ్ బర్డ్‌గా సూచిస్తారు. ఇది వేడి తేమతో కూడిన వాతావరనం ఉన్నచోట పెరగడం వల్ల ఆగష్టు ఫవర్, సెస్‌బాన్ వైట్ డ్రాగన్ ట్రీ, స్కార్‌లెట్ లిస్టేరియా నట్రీ, కతురై, అగటి అని అంటారు. అవిసె గింజల్ని మదనగింజలు ఉలుసులు, అతశి అని అంటారు. అవిసె చెట్టు, శాస్త్రీయ నామం సెస్బానియా గ్రాండిఫ్లోరా ఇది లెగూమినేసియే (చిక్కుడు) కుటుంబానికి చెందినది.



**పోషకవిలువలు:** 100 గ్రాముల అవిసె ఆకులో ఉన్న పోషకాలు: **కేలరీలు:** 321 కిలో కేలరీలు ప్రోటీన్స్:8.4గ్రా, కార్బొహైడ్రేట్స్:11.8గ్రా. క్రొవ్వు: 3.1 గ్రా, ఫైబర్: 2.2గ్రా. కాల్షియం: 1.130 ఎం.జి. ఫాస్పరస్: 80మిగ్రా. ఐరన్: 3.9 మిగ్రా. కెరొటిన్:5,400 గ్రా. మిటమిన్ సి: 169 మి.గ్రా నియాసిన్: 1.2 మి.నరగా. మినరల్స్: 3.1 గ్రా. **అవిసెపూలులోని పోషకాలు :** ప్రోటీన్స్: 1%, కొర్బోహైడ్రేట్స్: 7% నీరు: 92%, కేలరీలు : 27 కిలోకేలరీలు, విటమిన్ సి: 88% ఫోలేట్స్: 26% **ఆరోగ్య ప్రయోజనాలు :** ఒక కప్పు అవిసాకులోని కాల్షియం 10 కప్పుల పాలు, అరకిలో మాంసంతో సమానం. దీనివల్ల నడుంనొప్పి, కీళ్లనొప్పులు, వాపులు, ఆస్టియోఫోరోసిస్, అర్థ్రయిటిస్, గౌట్ వ్యాధులు తగ్గుతాయి. ఎముకల పుష్టికి ఎముకలోని మినరల్స్ సాంద్రతకి మంచిది. పిల్లల్లో దంతక్షయం, పళ్ళుకొరికే అలవాటుని తగ్గిస్తుంది. **ఇమ్యూనిటీ :** రోగనిరోధక శక్తిని పెంపొందించి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ని తగ్గించి కీమోప్రొటెక్టివ్‌గా పనిచేస్తుంది ఇది. గవద బిళ్లలవాపుకి, మలేరియా వంటి ఇంటర్‌మిటెంట్ జ్వరాలకి స్మాల్‌పాక్స్, క్షయ, అంటువ్యాధులు రాకుండా బలమైన ఆంటిబాక్టీరియల్, ఆంటి మైనక్రోబియల్ లక్షణాల్ని కల్గి ఉంటుంది. తరుచుగా జలుబు, అసట, నీరసంతో బాధ పడేవారికిది మంచిది ఇది క్రానిక్ టాక్సిసిటీ, లివర్, స్ప్లీన్‌డిస్ ఆర్డర్స్‌కి మంచిది. **కన్ను** అవిసాకులోని అధిక విటమిన్ 'ఎ' ఉండడం వల్ల రేచీకటి, కార్నియల్ అల్సర్స్, శుక్లాలు దృష్టిలోపాలు కళ్ళ మసకలు, కళ్ళు ఎర్రబడిన, కళ్ళు నీరుకారినా, వేడి చేసిన, ఐ స్ట్రెయిన్ ఉన్నప్పుడు అవిసాకు మంచిది. ఒక కప్పు అవిశాకులో 20 కప్పుల పాలు, 6 కిలోల మాంసంకు సరిపడే విటమిన్ 'ఎ' పుష్కలంగా ఉంది. **జీర్ణశక్తి:** దీనివల్ల ఆహారం త్వరగా జీర్ణం అవుతుంది. కడుపునొప్పి, అల్సరేటివ్ కొలైటిస్ మలబద్ధకం, ఎసిడిటీ, జిగట విరేచనాలు, గ్యాస్ ట్రబుల్, కడుపులో గడ్డలు (ట్యూమర్స్), అతిసారం ఇన్‌ఫ్లమేటరీ డిసీజెస్, నులిపురుగులు వంటి జీర్ణకోశ సమస్యలు తగ్గిపోతాయి. ఇది విరేచనకారి ఇది విరేచనంలో స్రవించే రక్తరిజీరాల్ని తగ్గిస్తుంది. **డయాబెటీస్:** ఇది డయాబెటిక్ రోగుల్లో షుగర్‌స్థాయిల్ని నియంనరతిస్తుంది. ఇది పాంక్రియాజ్‌లోని డ్యామేజ్ అయిన కణాల్ని, హెచ్‌బి ఎ1సి లెవల్స్‌ని కంట్రోల్ చేస్తుంది. ఇది నీరసం, అలసటని తగ్గిస్తుంది. **కిడ్నీ :** దీనికి కిడ్నీ సమస్యల్ని తగ్గించే గుణం ఉంది. కిడ్నీలు పాడైనవారు తీసుకుంటే తిరిగి సాధారణ స్థితికి చేరుకుంటాయి. కిడ్నీస్టోన్స్ తగ్గుతాయి ఇది మూత్రం సాఫీగా జారీ అయ్యేలా

# చర్మం ప్రకాశవంతంగా..

మెరవాలన్నా, నిర్జీవమైపోయిన చర్మాన్ని తిరిగి పునరుత్తేజితం చేయాలన్నా అది శరీరంలో రక్తప్రసరణ సరిగ్గా జరగడం వల్లనే సాధ్యమవుతుంది. అందుకు చాక్లెట్ మసాజ్ చక్కగా తోడ్పడుతుంది. స్పా ట్రీట్‌మెంట్లలో భాగంగా చేస్తే ఈ మసాజ్‌లో డార్క్ చాక్లెట్‌తో పాటు ఏదో ఒక అత్యవసర నూనె కూడా కలుపుతారు. ఈ మిశ్రమంతో శరీరమంతా మర్దన చేయడం ద్వారా శరీరంలోని అవయవాలన్నిటికీ రక్తప్రసరణ సరిగ్గా జరుగుతుంది. చర్మం ప్రకాశవంతంగా మారుతుంది. అంతేకాదు.. చాక్లెట్‌లోని కోకో శరీరంలో ఎండార్ఫిన్‌లను విడుదల చేస్తుంది. అవి చర్మం కింద దాగున్న కొవ్వుల్ని కరిగించడంలో సహకరిస్తాయి. ప్రత్యేకించి పొడిబారిపోయి నిర్జీవమైన శరీరాన్ని తిరిగి పునరుత్తేజితం చేయడానికి, కండరాల నొప్పులను తగ్గించడానికి కూడా ఈ మసాజ్ చక్కగా ఉపయోగపడుతుంది. అలాగే ఇలా మసాజ్ చేస్తే మానసిక ప్రశాంతత చేకూరడంతో పాటు శరీరానికి వెచ్చదనం కూడా లభిస్తుంది. మలినాల్ని తొలగించడానికి.. వాతావరణంలోని దుమ్ము, దూళి చర్మపు రంధ్రాలలో చేరిపోయి మొటిమలు, మచ్చలు ఏర్పడుతుంటాయి. మనం ఎంతగా రుద్ది ముఖం కడుక్కున్నా వాటి అవశేషాలు ఇంకా ఆ రంధ్రాల్లోనే ఉండి పోతాయి. అత్య వసర నూనెలతో మసాజ్ చేయించుకోవడం వల్ల అవి తొలిగే అవ కాశం ఉంటుంది. ఇలా చేయడం వల్ల చర్మపు రంధ్రాల్లో ఇరుక్కుపోయిన దుమ్ము, ధూళి అవశేషాలు మెత్తబడి త్వరగా పోయే అవకాశం ఉంటుంది. అంతే కాదు.. ఇలా చేయడం వల్ల కీళ్ల నొప్పులు, కండరాల నొప్పుల నుంచి కూడా ఉపశమనం లభించే అవకాశం ఉంటుంది. మర్దన చేసే శరీరానికి వెచ్చ దనం కూడా లభిస్తుంది. మనసుకూ హాయిగా ఉంటుంది. □



# జాబ్ మారిపోతున్నారు !



ఒకప్పుడు ఒక సంస్థలో ఉద్యోగం వచ్చిందంటే చాలావరకూ జీవితాంతం కొనసాగేవారు. మరీ తప్పనిసరి అయితే తప్ప మారేవారు కాదు. కానీ ఇప్పుడలా కాదు. ముఖ్యంగా జెన్‌జీలు అయితే మంచి అవకాశం అనిపిస్తే నెలల వ్యవధిలోనే సంస్థను వీడుతున్నారు. వీళ్లలోనూ అమ్మాయిలే ఎక్కువ జీతం ఇస్తున్నా... ప్రస్తుతం ఉన్న సంస్థలో మెరుగైన అవకాశాలు దొరుకుతున్నా... వర్క్ లైఫ్ బ్యాలెన్స్ దొరుకుతుందన్నా మొహమాటం లేకుండా కొత్త సంస్థకు వెళ్లిపోతున్నారు. పైగా ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు అని సమాధానమిస్తున్నారు. కోరుకున్న సౌకర్యాలకు తగ్గట్టుగా సంపాదించు కోవాలి అనుకోవడం, ముందు నుంచే ఆరోగ్యానికి ప్రాధాన్యమివ్వడం, బాధ్యతలు పెరిగే సమయానికి సిద్ధంగా ఉండటం... ఇలా ఎన్నో ఆలోచనలతో ఇలా మారుతున్నారట. అంతేకాదు. వివక్ష, శృంగార వేధింపులు వంటివాటినీ పంటి బిగువన భరిస్తూ కొనసాగడం ఇష్టం లేక కూడా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం. ఇదీమధ్య ట్రెండ్ కూడా అవుతోంది. అన్నట్టు దీనికో పేరూ ఉంది. అదే ఆఫీస్ ప్రాగింగ్. అయితే ఎంతసేపూ జీతం ఎంత ఎక్కువ అనేదే చూడొద్దు అంటున్నారు నిపుణులు, కెరియర్లో ఎదిగే అవకాశముందా అంటే చూసు కోమంటు న్నారు. అలాగే వీడిన సంస్థ గురించి నెగెటివ్‌గా ఆలోచించడం, చెడుగా చెప్పడం వంటివీ చేయొద్దు అంటున్నారు. మరి... గమనించుకుంటారుగా! □

# నూనె మరకలు మాయం..



సెర్క్ **తాలింపు** వేసేటప్పుడు ఎంత జాగ్రత్తగా ఉన్నా చుట్టూ నూనె చిందుతుంది. గారెలు, బూరెల్లాంటి ఎండి వంటల సంగతి ప్రత్యేకంగా చెప్పాల్సిందే. ఇలా తరచూ చిందే నూనె మీద దుమ్ము చేరితే ఒకపట్టాన వదలదు. శుభ్రం చేయాలంటే మహా కష్టం. ఈ సమస్యకి పరిష్కారంగా వచ్చింది గ్రీజ్ సాటర్ గార్డ్ లేదా స్టవ్ షీల్డ్. ఇది నాణ్యమైన స్టెయిన్లెస్ స్టీల్తో తయారైనందున తుప్పుపట్టదు. మన్నిక ఎక్కువ. శుభ్రపరచడమూ తేలికే. ఇది అరలుగా ఉండి.. అవసరమైనట్లుఅమర్చడానికి వీలుగా ఉంటుంది. నాన్స్టిక్ కోటింగ్ వల్ల నూనె అతుక్కోదు కనుక తేలిగ్గా కడిగేయొచ్చు. గాలికి మంట ఆరిపోకుండానూ ఆపుతుందీ సాధనం. □

# ఓటమిపై అంతర్మథనం





## ఫీల్డింగ్‌తో భారత్ ఔట్

### రాహుల్, సిరాజ్, అక్షర్ భారీ తప్పిదాలు

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియాతో ఆడిలైడ్ ఓవల్‌లో జరిగిన రెండో వన్డేలో భారత బ్యాటర్లు పేలవ ప్రదర్శన చేసి నిరాశపరిచినా, ఫీల్డింగ్ వైఫల్యాలు టీమిండియా పరాజయానికి ప్రధాన కారణంగా నిలిచాయి. ఓటమిపై బిసిసిఐ అంతర్మథనం చేస్తోంది. ఈ మ్యాచ్‌లో కీలక ఆటగాళ్లైన కెఎల్ రాహుల్, మహ్మద్ సిరాజ్, అక్షర్ పటేల్ వంటి సీనియర్లు చేసిన ఘోర తప్పిదాలు ఆసిస్‌కు అనుకూలంగా మారాయి. ఈ ముగ్గురు ఆటగాళ్లు చేజార్చిన కీలకమైన క్యాచ్‌లు, రన్‌అవుట్ వల్ల ఆస్ట్రేలియా విజయం సులభమై భారత్ సిరీస్ కోల్పోవడానికి కారణమైంది. ఆసిస్ లక్ష్య ఛేదనలో ఆ జట్టు టాప్ ఆర్డర్ బ్యాటర్ మ్యాథ్యూ షార్ట్ ఇన్నింగ్స్‌ను నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించాడు. అయితే, అతనికి భారత ఫీల్డర్ల నుండి పదే పదే లైఫ్ లభించింది. ఆసిస్ ఇన్నింగ్స్ 16వ ఓవర్‌లో నితీశ్ వేసిన బంతికి, పాయింట్ ఏరియాలో ఉన్న అక్షర్ పటేల్ మ్యాథ్యూ షార్ట్ క్యాచ్‌ను నేలపాలు చేశాడు. ఆ సమయంలో షార్ట్ కేవలం 24 రన్స్‌కే ఆడుతున్నాడు. ఒకవేళ ఆ క్యాచ్ పట్టుకుని ఉంటే, మ్యాచ్ భారత్ వైపు మొగ్గు చూపడానికి వీలుండేది. అలాగే సీనియర్లు కెఎల్ రాహుల్, మహ్మద్ సిరాజ్ కూడా ఫీల్డింగ్‌లో నిరాశపరిచారు. 29వ ఓవర్‌లో వాషింగ్టన్ సుందర్ బౌలింగ్‌లో మరోసారి మ్యాథ్యూ షార్ట్ అవుట్ అయ్యే అవకాశం వచ్చింది. పాయింట్ వద్ద నిలబడి ఉన్న సిరాజ్ ఇది చాలా సులభమైన క్యాచ్ అయినప్పటికీ దానిని చేజార్చాడు. ఈతప్పిదమే టీమిండియాకు భారీ నష్టాన్ని కలిగించింది. ఒకానొకసమయంలో మ్యాథ్యూ షార్ట్‌ను రన్‌అవుట్ చేసే అవకాశం కూడా భారత్‌కు వచ్చింది. మ్యాట్ రెన్‌షా మొదటి పరుగు తీస్తున్నప్పుడు అతనికి, షార్ట్‌కుమధ్య పరుగుల విషయంలో గందరగోళం ఏర్పడింది. కానీ రాహుల్ స్ట్రైకర్‌ఎండ్‌లో బంతిని సేకరించడానికి కూడా రాలేదు. దీంతో షార్ట్‌కు మరోలైఫ్ వచ్చింది. మ్యాథ్యూ, షార్ట్ (74) చివర్లో బ్యాటింగ్ చేసిన కొనోలీ, ఓవెన్ ఈ అవకాశాలను పూర్తిగా సద్వినియోగం చేసుకున్నారు. ఫీల్డింగ్ మెరుగ్గా ఉండి ఉంటే, ఈ మ్యాచ్ ఫలితం భారత జట్టుకు అనుకూలంగా వచ్చే అవకాశం ఉండేది. ఇలా ఈ మ్యాచ్‌లో టీమ్ ఇండియా మొత్తం 3 క్యాచ్‌లు, ఒక రన్‌అవుట్‌ను చేజార్చింది.



## ఆసియా గేమ్స్‌లో.. కబడ్డీ డబుల్ గోల్డ్

### టైక్వాండో, అథ్లెటిక్స్‌లో డబుల్ కాంస్యం

**న్యూఢిల్లీ:** ఆసియా యూత్ గేమ్స్‌లో భారత కబడ్డీ జట్లు స్వర్ణం, ట్రాక్ అండ్ ఫీల్డ్ మెరుపులు మెరిపించాయి. భారత కబడ్డీ జట్లు డబుల్ స్వర్ణాలు సాధించగా, టైక్వాండో మరియు అథ్లెటిక్స్ చారిత్రాత్మక పతకాలను జోడించాయి. ఈ రోజుతో 10 పతకాలతో (2 స్వర్ణాలు, 3 రజతాలు, మరియు 5 కాంస్యాలు)లతో భారత్ ముగించింది. మొత్తం పతకాల పట్టికలో ఐదవ స్థానానికి చేరుకుంది. కబడ్డీలో మహిళల, పురుషుల జట్లు స్వర్ణాలు సాధించాయి. బాలుర జట్టు ఉత్కంఠభరితమైన ఫైనల్‌లో ఇరాన్‌ను 35-32 తేడాతో ఓడించి గేమ్స్‌లో రెండు మ్యాచ్‌ల్లో రెండు విజయాలు సాధించింది. అలాగే బాలికల జట్టు ఆధిపత్య ప్రదర్శన చేసి, ఫైనల్‌లో ఇరాన్‌ను 75-21 తేడాతో ఓడించి టాప్ పోడియం ఫినిషింగ్‌ను కైవసం చేసుకుంది. మరోపక్క టైక్వాండో, అథ్లెటిక్స్ చారిత్రాత్మక పతకాలు లభించాయి. దేబాసిష్ దాస్ టైక్వాండోలో దేశం తరపున తొలి పతకాన్ని గెలుచుకుంది. బాలుర వ్యక్తిగత గుర్తింపు పొందిన పూమ్సే విభాగంలో కాంస్యం. ఆ తర్వాత వెంటనే, యశ్విని సింగ్, శివాంషు పటేల్ మిక్స్‌డ్ జోడీ మరో కాంస్య పతకాన్ని సాధించింది. ఇది భారతదేశం రెండవ టైక్వాండో పతకాన్ని నమోదు చేసింది. ట్రాక్‌లో బాలికల 100 మీటర్ల హర్డిల్స్‌లో శౌర్య అంబురే రజతం గెలుచుకుంది, 13.73 సెకన్లలో కొత్త వ్యక్తిగత ఉత్తమ సమయాన్ని నమోదు చేసింది, ఈ ఈవెంట్‌లో భారతదేశం తరపున రెండవ ట్రాక్ పతక విజేతగా నిలిచింది. ఫీల్డ్ ఈవెంట్లలో, జాస్మిన్ కౌర్ షాట్ పుట్‌లో 14.86 మీటర్ల వ్యక్తిగత ఉత్తమ త్రోతో కాంస్యం గెలుచుకుంది, ఈ పోటీలో భారత్ యొక్క మొట్టమొదటి ఫీల్డ్ పతకాన్ని సాధించింది.

## ఫ్రెంచ్ ఓపెన్‌లో రోహాన్-శివాని ఓటమి



**న్యూఢిల్లీ:** ఫ్రెంచ్ ఓపెన్‌లో భారత జట్టు నిరాశతో ప్రచారాన్ని ముగించింది. సెస్సన్ సెవిగ్నేలో జరిగిన మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో, రోహాన్ కపూర్-గద్దె రుత్విక శివాని కూడా స్థానిక ఫేవరెట్‌లు థామ్ గిక్వెల్ మరియుడెల్ఫిన్ డెల్రూతో మూడు గేమ్‌ల పోరాటం తర్వాత నిష్క్రమించారు. భారత జంట మొదటి గేమ్‌ను 23-21 తేడాతో గెలిచినా కానీ ఆ జోరును కొనసాగించలేకపోయింది. చివరికి 23-21, 8-21, 17-21 తేడాతో ఓడిపోయింది. టోర్నమెంట్‌లో ముందుగా ఓడిపోయిన భారత అగ్రశ్రేణి పురుషుల డబుల్స్ జోడీ చిరాగ్ శెట్టి-రాంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్ నిష్క్రమించింది. అలాగే మహిళల సింగిల్స్ ప్రీక్వార్టర్ ఫైనల్స్‌లో ప్రపంచ 2వ ర్యాంక్ క్రీడాకారిణి చైనాకు చెందిన వాంగ్ జియా చేతిలో ఓడిపోయి భారత షట్లర్ ఉన్నతి హుడా ఫ్రెంచ్ ఓపెన్ సూపర్ 750 నుండి నిష్క్రమించింది. 39 నిమిషాల పాటు జరిగిన పోటీలో 14-21, 11-21 తేడాతో ఓడిపోయిన 18 ఏళ్ల భారత క్రీడాకారిణి రెండవ సీడ్ క్రీడాకారిణి వేగం మరియు ఖచ్చితత్వాన్ని సమం చేయడం కష్టమైంది. మునుపటి రౌండ్లలో ఆశావహుల మెరుపులను ప్రదర్శించిన హుడా, వాంగ్‌యొక్క స్థిరమైన షాట్‌మేకింగ్, కోర్టు నియంత్రణకు వ్యతిరేకంగా పోరాడటంలో వైఫల్యం చెందింది. ఈ సంవత్సరం ప్రారంభంలో సింగపూర్ ఓపెన్‌లో జరిగిన మ్యాచ్ తర్వాత, వాంగ్ చేతిలో హుడా వరుసగా ఇది రెండో ఓటమి. ఈ మ్యాచ్‌లో ఒక గేమ్ గెలిచి, తదుపరి ఆ మ్యాచ్‌లో పరాజయం చెందింది.

## భారత్‌లో జరిగే హాకీ వరల్డ్‌కప్ నుంచి పాక్ ఔట్



**న్యూఢిల్లీ:** భారత్‌లో జరగనున్న జూనియర్ హాకీ వరల్డ్ కప్ నుంచి పాకిస్థాన్ వైదొలగినట్లు అంతర్జాతీయ హాకీ ఫెడరేషన్ ధృవీకరించింది. నవంబరు 28 నుంచి డిసెంబర్ 28వ తేదీ వరకు జూనియర్ హాకీ వరల్డ్‌కప్ జరగాల్సి ఉన్నది. /0258దేశంలోని చెన్నై, మధురై వేదికల్లో ఈ మ్యాచ్‌లు జరగనున్నాయి. అయితే పాకిస్థాన్ తప్పుకున్న నేపథ్యంలో ఆ స్థానంలో మరో జట్టును ప్రకటించనున్నట్లు హాకీ ఫెడరేషన్ పేర్కొన్నది. వాస్తవానికి టోర్నీలోని గ్రూప్ బీలో పాకిస్థాన్ ఉన్నది. ఆ గ్రూపులోనే భారత్, చిలీ, స్విట్జర్లాండ్ దేశాలు ఉన్నాయి. కాగా భారత్‌లో జరుగుతున్న టోర్నీల నుంచి పాకిస్థాన్ వైదొలగడం ఇదే రెండో సారి. గతంలో బీహార్‌లోని రాజ్‌గిర్‌లో జరిగిన పురుషుల ఆసియా కప్ తర్వాత పాకిస్తాన్ భారతదేశంలో ఇప్పుడు మరోసారి టోర్నీ నుండి తప్పుకుంది. ఇటీవల మెన్స్ ఆసియాకప్ నుంచి కూడా పాక్ టీమ్ తప్పుకున్నది. బీహార్‌లోని రాజ్‌గిర్‌లో ఆ టోర్నమెంట్ ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ ఏడవ తేదీ వరకు జరిగింది. పెహల్గామ్ ఉగ్రదాడి తర్వాత రెండు దేశాల మధ్య క్రీడా సంబంధాలు బలహీనపడిన విషయం తెలిసిందే. జూనియర్ హాకీ వరల్డ్‌కప్ నుంచి పాకిస్థాన్ తప్పుకున్న విషయంపై తమకు సమాచారం లేదని హాకీ ఇండియా పేర్కొన్నది. కాగా పాకిస్తాన్ హాకీ సమాఖ్య కార్యదర్శి రాణా ముజాహిద్ ఈ నిర్ణయాన్ని ధృవీకరించారు. ఇటీవల జరిగిన ఆసియా కప్ క్రికెట్ ఈవెంట్ భారతదేశం పాకిస్తాన్ పట్ల తీవ్ర భావోద్వేగాలను కలిగి ఉందని నిరూపించిందన్నారు. అలాగే ఇటీవల జరిగిన క్రికెట్ మ్యాచ్‌ల్లో భారత్ ఆటగాళ్ళు మా ఆటగాళ్లతో కరచాలనం చేయలేదని పేరొకన్నారు. అంతేకాకుండా మొహ్సిన్ నఖ్వీ నుండి ట్రోఫీని స్వీకరించడానికి భారత్ నిరాకరించిందని చెప్పారు.

## వరల్డ్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్.. ప్రియా మాలిక్‌కు కాంస్యం



**న్యూఢిల్లీ:** ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ అండర్-23 విభాగంలో ప్రియా మాలిక్ పతకాన్ని దక్కించుకుంది. సెర్బియాలో జరిగిన 76 కిలోల కాంస్యంతో మహిళల ఫ్రీస్టైల్‌లో భారత పతకాల జాబితాను ప్రారంభించింది. అమెరికాకు చెందిన ఛాంపియన్ కైలీ వెల్కర్ చేతిలో తన తొలి రౌండ్ బౌట్‌ను కోల్పోయిన తర్వాత, ఆమె అద్భుతంగా పుంజుకుని కెనడాకు చెందిన నైలా బర్గెస్‌పై 10-0 తేడాతో తన రిపీచేజ్ బౌట్‌ను గెలుచుకుంది. ఆ తర్వాత, ఆమె కాంస్య పతక పోరులో మెక్సికోకు చెందిన ఎడ్నా జిమెనెజ్ విల్లాల్బాను 8-1 తేడాతో ఓడించి, అండర్ 20 వరల్డ్స్‌లో రజతం తర్వాత ఈ సంవత్సరంలో తన రెండవవయస్సు గ్రూప్ పతకాన్ని గెలుచుకుంది. మొత్తం మీద, ఈ ప్రియాకు ఇది ఆరవ ప్రపంచ పతకం. ఇప్పటికే ఆమె రెండు అండర్ 17 ప్రపంచ టైటిళ్లు, మూడు అండర్ 20 పతకాలు సాధించకగా, తాజాగా ఇప్పుడు ఒక అండర్ 23 పతకాన్ని కూడా కైవసం చేసుకుంది. ప్రియా ఈ సంవత్సరం సీనియర్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లలో కూడా పోటీ పడింది. కానీ పతకానికి ఒక్కటి మాత్రమే దూరంలో ఉంది.

# ఇవి కార్ల మార్కెట్‌లో లీడర్ 'బివైడి'

### టెస్లాను వెనక్కినెట్టేసిన చైనా సంస్థ



**న్యూఢిల్లీ, అక్టోబరు 24:** ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) గ్లోబల్ మార్కెట్‌లో పెను మార్పు చోటు చేసుకుంది. ఏళ్లుగా అగ్రగామిగా కొనసాగుతున్న అమెరికా దిగ్గజం టెస్లా ఆధిపత్యానికి తెరదించుతూ, చైనాకు చెందిన ఆటోమొబైల్ తయారీ సంస్థ బీవైడీ అమ్మకాల్లో నంబర్ 1 స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ ఏడాది తొలి తొమ్మిది నెలల గణాంకాలే ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. తాజాగా విడుదలైన వివరాల ప్రకారం, 2025 జనవరి నుంచి సెప్టెంబర్ వరకు బీవైడీ సుమారు 16.1 లక్షల ప్యూర్ ఎలక్ట్రిక్ వాహనాలను విక్రయించింది. ఇదే సమయంలో టెస్లా అమ్మకాలు 12.2 లక్షల యూనిట్లుగా నమోదయ్యాయి. దీంతో తన ప్రత్యర్థి కంటే బీవైడీ దాదాపు 3. 88లక్షల వాహనాల భారీ ఆధిక్యాన్ని ప్రదర్శించింది. ఈ గణాంకాలతో ఈవీ మార్కెట్‌లో బీవైడీ తిరుగులేని శక్తిగా అవతరించింది. గతేడాది వాహనాల ఉత్పత్తిలో బీవైడీ స్వల్పంగా టెస్లాను అధిగమించింది. ఆ ఏడాది బీవైడీ 17.77 లక్షల వాహనాలను ఉత్పత్తి చేయగా, టెస్లా కంటే ఇది 4,500 యూనిట్లు మాత్రమే ఎక్కువ. అయితే, అమ్మకాల విషయంలో మాత్రం టెస్లానే ఆధిక్యంలో నిలిచింది. 2024లో టెస్లా 17.9 లక్షల కార్లను అమ్మగా, బీవైడీ 17.6 లక్షల యూనిట్లతో రెండో స్థానంతో సరిపెట్టుకుంది. కానీ 2025లో మాత్రం పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ప్రస్తుత అమ్మకాల సరళిని బట్టి చూస్తే, ఈ ఏడాది బీవైడీ 20 లక్షల యూనిట్ల విక్రయాల మైలురాయిని సులువుగా దాటుతుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మరోవైపు, టెస్లా ఈ మార్కును చేరాలంటే గత ఏడాది నాలుగో త్రైమాసికంతో పోలిస్తే ఈసారి తన అమ్మకాలను 50 శాతానికి పైగా పెంచుకోవాల్సి ఉంటుంది. ఇది టెస్లాకు పెద్ద సవాలుగా మారే అవకాశం ఉంది.

# ఆరురోజుల లాభాలకు బ్రేక్

### స్వల్ప నష్టాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ




**ముంబయి, అక్టోబరు 24:** ఆరురోజుల లాభాలకు ఈక్విటీమార్కెట్లలోబ్రేక్‌పడింది. సానుకూల దిశగానే మార్కెట్లుప్రారంభం అయినా చివరి వరకూ ఊగిసలాటనే కొనసాగింది. మెటల్, టెలికాం షేర్లు మినహా మిగిలిన అన్ని షేర్లు కూడా ఒత్తిడిలోనే ముగిసాయి. అంతర్జాతీయ పరిణామాలు, త్రైమాసిక ఫలితాలు, ఫెడ్‌రిజర్వు నిర్ణయాలు వంటివి భారీ ప్రభావంచూపించాయి. నిఫ్టీ 50సూచీ 96.25 పాయింట్లు నష్టంతో 25,795.15 పాయింట్లవద్దముగిసింది. బిఎస్‌ఇ సెన్సెక్స్ 344.52 పాయింట్లు క్షీణించి 84,211.88 వద్ద ముగిసింది. గడచిన ఆరు సెషన్లలోసెన్సెక్స్ 3.07శాతం, నిఫ్టీ 2.96శాతం లాభపడిన సంగతి తెలిసిందే. హిందూస్థాన్ యూనిలీవర్ 3.2, ఆదాని 1.65, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 1.41శాతం దిగజారాయి. మిడ్‌క్యాప్‌సూచీ 0.26శాతం, స్మాల్‌క్యాప్ సూచీలు 0.19శాతం క్షీణించాయి. మార్కెట్ల పరంగా బిఎస్‌ఇలో 1853 కంపెనీలు పెరిగితే 2323 కంపెనీల షేర్లుక్షీణించాయి. 169 కంపెనీలషేర్లు స్థిరంగా నిలిచాయి. ఇక మార్కెట్‌లో కాల్గేట్ పామోలివ్ 2.23శాతం, ఎల్ అండ్‌టి 0.28శాతం, సాగర్ సిమెంట్స్ 5.85 శాతం క్షీణించాయి. రెఫెక్స్ ఇండస్ట్రీస్ 2.59 శాతం పెరిగింది. పిటిసి ఇండియా ఫైనాన్షియల్ సర్వీసెస్ 13.48శాతంపెరిగింది. సౌత్ ఇండియా పేపర్‌మిల్స్ 16.14శాతం, క్రాంప్టన్ అండ్‌గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ 0.95శాతం పెరిగాయి. ఆదిత్యబిర్లా సన్‌లైన్ ఎఎంసి 2.14శాతం పెరిగింది. టిటాన్ ఇన్‌టెక్ ఐదు శాతం ఎగువ సర్క్యూట్‌లో ముగిసింది. ఇక గ్లోబల్‌మార్కెట్లపరంగాయూరోపియన్ మార్కెట్లు దిగువన ముగిసాయి. ఆసియా మార్కెట్లు కొంతమేర గరిష్టంగా కొనసాగాయి. ఈవారంలోనే ట్రంప్, జిన్‌పింగ్‌ల భేటీ ఉంటుందన్న ప్రకటనలతో ఆసియా మార్కెట్లు ఊపందుకున్నాయి. ఎస్‌అండ్‌పి 500 0.58శాతంపెరిగితే డౌజోన్స్ పారిశ్రామిక సగటు 144.20 పాయింట్లు పెరిగింది. నాస్‌డాక్ కాంపోజిట్ 0.89శాతం పెరిగినట్లు గణాంకాలు చెపుతున్నాయి. ఎన్వీడియా, బ్రాడ్‌కామ్, అమెజాన్‌ల నుంచి వీటికి మద్దతు లభించింది.

## డాక్టర్ రెడ్డీస్ నికరలాభం 1437.2 కోట్లు

Dr.Reddy's

**ముంబయి, అక్టోబరు 24:** హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న మేజర్ ఫార్మాసంస్థ డాక్టర్ రెడ్డిల్యాబ్స్ రెండోత్రైమాసికంలో నికరలాభం రూ.1437.2కోట్లుగా ఉందని ప్రకటించింది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో ఆర్జించిన 1255.3 కోట్లకంటే 14శాతం నికరలాభాలుపెరిగినట్లు కంపెనీ ప్రకటించింది. కంపెనీ కార్యకలాపాల ద్వారా రాబడులు 8805.1కోట్లుగా ఉంది. గత ఏడాది 8016.2 కోట్లనుంచి చూస్తే 9.8శాతం పెరిగింది. క్రమానుగతంగాచూస్తే మూడుశాతం పెరిగింది. రెండోత్రైమాసికంలో ఎక్కువగా బ్రాండెడ్ మార్కెట్లనుంచే రాబ డులుపెరిగాయి. నికోటిన్ రీప్లేస్‌మెంట్ థెరపీ పోర్టుఫోలియో రాణించింది. అమెరికాలో లెనాలి డోమైడ్ సేల్స్ విక్రయాలను ఈ ఎన్నార్టీ కవర్ చేసిందని కంపెనీ చెపుతోంది. కంపెనీకి యూరోప్ దేశాలనుంచి 1376కోట్లు రాబడి వస్తే 138శాతంపెరిగింది. భారత్‌లో బిజినెస్ 1578 కోట్లుగా ఉంది. అంటే 13శాతంపెరిగింది. వర్ధమాన మార్కెట్లనుంచి 1655 కోట్లుగా అంటే 14శాతం పెరిగింది. ఎబిటిడా ప్రకారంచూస్తే ఈ త్రైమాసికంలో 2351.1 కోట్లుగా ఉది. గత ఏడాది కంటే 3శాతం పెరిగింది. ఎబిటిడా మార్జిన్ కూడా 26.7జవాతంగా ఉంది. ఆపరేషన్స్ ద్వారా రాబడులు 8805.1 కోట్లురాగా నికర లాభం 1437.2 కోట్లు, ప్రతి వాటాకు రాబడులు 17.26 రూపాయలుగా ఉంది.


# సెబీ నిబంధనల అతిక్రమణ

### 13 సంస్థలు, వ్యక్తులపై బహిష్కరణ వేటు

**న్యూఢిల్లీ, అక్టోబరు 24:** స్టాక్ ఎక్స్ఛేంజిల నియంత్రణ సంస్థ సెబీ తాజాగా 13 సంస్థలు, వ్యక్తులను సెక్యూరిటీస్ ట్రేడింగ్‌ఋంచి మూడేళ్లపాటు పాల్గొనకుండా ఆంక్షలు విధించింది. బహిరంగం చేయని సమాచారంతో ఫ్రంట్‌రన్నింగ్‌ట్రేడింగ్ నిర్వహించారన్న ఫిర్యాదుల ఆధారంగా ఉత్తర్వులు అమలు చేసారు. 2021 జనవరి నుంచి 2022 అక్టోబరువరకూ మూడు కుటుంబ ట్రస్టులు భారత్ కన్హైయలాల్ సేఠ్ కుటుంబట్రస్టు, రవి కనయ్యలాల్‌సేథ్ కుటుంబట్రస్టు, అర్జున్ విచక్షణాత్మక ట్రస్టులు ఈ లావాదేవీలు నిర్వహించాయని బిగ్‌క్లైయింట్‌గా ఈమూడు సంస్థలు సమిష్టిట్రేడింగ్ నిర్వహించాయి. విచారణలో సెబీ ఈ సంస్థలు ట్రేడింగ్ బిగ్‌క్లయింట్‌ట్యాగ్‌ను బహిరంగంగా లేని సమాచారంతోనిర్వహించి ట్రేడింగ్ యాక్సెస్‌చేసినట్లు విచారణలో తేలింది. ఈ ట్రేడింగ్ విధానంవల్ల సెబీ మౌలికసూత్రాలను ఉల్లంఘించినట్లయిందని సెబీ పేర్కొంది. శంకర్ తుకారామ్ వడాత్కర్, సాక్షి శంకర్ వడాత్కర్, దీపేష్ మెహతా, పియూష్ మెహతా మరికొందరు వారు సొంతపేర్లతో కాని లేదా హిందూ అవిభాజ్య కుటుంబాలు, వారి భార్యల పేరిట కానీ ట్రేడింగ్ నిర్వహించారని తేలింది. సెబీ చట్టంలోని సెక్షన్ 12ఎ(ఎ)(బి),(సి), (ఇ)తోపాటు పిఎఫ్‌యుటిపి చట్టంపరిధిలోని 3,4 అధికారణాల ప్రకారం వారు శిక్షార్హులేనని తేల్చింది. ఒక మధ్యవర్తి ఉద్యోగిద్వారా నాన్ పబ్లిక్ సమాచారం సాధించి ఈ సంస్థలతో అనుసంధానించారని సెబీకి ఫిర్యాదులు వెళ్లాయి. సెబీ విచారణలో 424 సార్లు ఇలా అవకత వకలకు పాల్పడి రెండుకోట్లమేర అనుచిత లబ్ధిని పొందినట్లు గుర్తించింది. అంతకుముందు ఆరుగురు నిందితులు తమ కేసును 2024లో సెటిల్ చేసుకున్నాయి. అలాగే ఆరునెలలపాటు మార్కెట్ బ్యాన్‌కూడా వీరిపై విధించారు. ఏంజెల్‌వన్ లిమిటెడ్ స్టాక్‌బ్రోకర్ ఎక్కువ ట్రేడింగ్ నిర్వహించింది. 21,64,500 రూపాయలు చెల్లించడం ద్వారా కొంతమేర బయటపడింది. అయితే మరో 13 మంది నిందితులను కూడా కొనుగోళ్లు, అమ్మకాల లావాదేవీలనుంచి బహిష్క రించింది. ఏడాది నుంచి మూడేళ్లపాటు ఈ ఉత్తర్వులు అమలులో ఉంటాయి.

## వాణిజ్యప్రకటనల సృష్టికర్త కన్నుమూత

### పీయూష్ పాండే అంటేనే అడ్వర్టయిజ్‌మెంట్ దిగ్గజం అని పేరు



**న్యూఢిల్లీ, అక్టోబరు 24:** అడ్వర్టైజింగ్ దిగ్గజం పీయూష్ పాండే మృతిచెందారు. ఆయన వయసు 70 ఏళ్లు. ఫెవికాల్, క్యాడ్‌బరీ, ఏషియన్ పేయింట్స్ లాంటి ప్రఖ్యాత బ్రాండ్‌లకు ఆయన యాడ్స్ రూపొందించారు. గత కొన్నాళ్ల నుంచి ఆయన ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతున్నారు. శనివారం ఆయన భౌతిక కాయానికి అంత్యక్రియలు నిర్వహించనున్నారు. సుమారు నాలుగు దశాబ్దాల నుంచి ఆయన అడ్వర్టైజింగ్ పరిశ్రమలో ఉన్నారు. ఓగ్లివీ యాడ్ కంపెనీలో చీఫ్ క్రియేటివ్ ఆఫీసర్, ఎగ్జిక్యూటివ్ చైర్మెన్‌గా చేశారు. 1982లో ఓగ్లివీ కంపెనీలో పాండే చేరారు. సన్‌లైట్ డిటర్జెంట్ కోసం ఆయన తొలిసారి యాడ్ రాశారు. ఆరేళ్ల తర్వాత కంపెనీ క్రియేటివ్ శాఖలో చేరాడు. ఆ తర్వాత ఎన్నో పాపులర్ యాడ్స్‌ను ఆయన రూపొందించారు. ఫెవికాల్, క్యాడ్‌బరీ, ఏషియన్ పేయింట్స్, లూనా మోపెడ్, ఫార్చ్యూన్ ఆయిల్‌తో పాటు అనేక బ్రాండ్లకు యాడ్స్‌ను తయారు చేశారు. ఓగ్లివీ ఇండియా యాడ్ ఏజెన్సీ ఆయన నాయకత్వంలో వరుసగా 12 ఏళ్ల పాటు నెంబర్ వన్ స్థానంలో కొనసాగింది. పాండే ఎన్నో అవార్డులను గెలుచుకున్నారు. 2016లో ఆయన్ను పద్మశ్రీ వరించింది. సినిమాల్లో కూడా ఆయన నటించారు. 2013లో రిలీజైన మద్రాస్ కేఫ్‌లో నటించారు. జాతీయ సమగ్రత కోసం రూపొందించిన మిలీ సుర్ మేరా తుమారా పాటకు సాహిత్యాన్ని ఆయనే అందించారు. భోపాల్ ఎక్స్‌ప్రెస్ అనే చిత్రానికి ఆయన స్క్రీన్‌ప్లే సహకారం అందించారు. పీయూష్ పాండే మృతిపట్ల అనేక మంది సెలబ్రిటీలు, నేతలు సంతాపం తెలిపారు. భారతీయ అడ్వర్టైజింగ్ రంగంలో ఆయన లెజెండ్ అని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. పీయూష్ పాండే సృజనాత్మకత అద్భుతమని ప్రధాని మోడీ అన్నారు. ఆయన మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు.

## ఎస్‌బిఐకి రెండు గ్లోబల్ అవార్డులు



**న్యూఢిల్లీ,అక్టోబరు 24:** ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి వార్షిక సమావేశాల్లో నిర్వహించిన ప్రత్యేక ఈవెంట్లలో న్యూయార్క్ గ్లోబల్ ఫైనాన్స్‌నుంచి భారతీయ స్టేట్‌బ్యాంకు రెండు ప్రతిష్టాత్మక అవార్డులు సాధించింది. ప్రపంచఉత్తమ వినియోగదారుని బ్యాంకు-2025, భారత్‌లో అత్యుత్తమ బ్యాంకు-2025 పురస్కారాలు సాధించింది. అంతర్జాతీయ బ్యాంకింగ్ దిగ్గజంగా స్టేట్‌బ్యాంకు స్థానాన్ని ఈ అవార్డులు మరింత బలపరిచాయని ఎస్‌బిఐ ఛైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి అన్నారు. తమ బ్యాంకు పరిధిలో రోజుకు 65వేల కొత్త ఖాతాలు ప్రారంభిస్తున్నామని, డిజిటల్‌ఫస్ట్, కన్స్యూమర్‌ఫస్ట్ బ్యాంకుగా తమ మొబైల్ అప్లికేషన్ 10 కోట్లమందికిపైగా కస్టమర్లకు సేవలందిస్తోందన్నారు. అలాగే రోజువారి యూజర్లు కూడా కోటిమందికిపైగా ఉన్నారన్నారు. 30లక్షల మందికి హోం లోన్ అందించామని, ఈ విభాగంలోనే ఇప్పటి వరకూరూ.8.50లక్షలకోట్లురుణాలిచ్చినట్లు ప్రకటించారు.జూన్ 2025నాటికి బ్యాంకుడిపాజిట్లు రూ.54.73లక్షలకోట్లు మార్క్‌ను అధిగమించింది.అడ్వాన్సులుకూడారూ.42.54లక్షల కోట్లుగాఉన్నాయి.ప్రపంచంలోనే అత్యంత నమ్మకమైన బ్యాంకుల్లో ఎస్‌బిఐ 4వ స్థానంలో నిలిచింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.